

H.K INTERNATIONAL

దెబ్బతిన్న రాజీవ్ ప్రతిష్ఠ

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

రాబోయే రోజుల్లో రాజీవ్ గాంధీ టెలివిజన్ కెమెరాల ముందు నిలబడి, పది సంవత్సరాల క్రితం నిక్సన్ అన్నట్టుగానే "నేను మోసగాణ్ణి కాను" అంటారు.

ఐతే, అమాటలు నిక్సన్ కేమీ ఉపయోగ పడనట్టు గానే రాజీవ్ గాంధీకి కూడా ఏమీ మేలు చెయ్యవు. ఎందుకంటే అప్పటికే చాలా ఆలస్యం అయిపోయి ఉంటుంది. ఆకర్షణీయమైన మన పత్రికల పోషణలో ఉన్న మార్కెట్ అధ్యయన సంస్థల్లో ఏదైనా ఒకటి ప్రజలలో రాజీవ్ గాంధీ మోసగాడని ఎందరు అనుకుంటున్నారో పరిశోధిస్తే బాగుండును. వాళ్ళు పొందే సమాధానాలు చూసి ఆశ్చర్య పోవలసి వస్తుంది. విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ రాజీనామా పై (అది రాజీనామానే అయితే) రాసినటువంటి సంపాదకీయంలో కనీసం ఒకే ఒక పత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మాత్రమే బహిరంగంగా ఈ మాట ప్రకటించింది. ఒకప్పుడు డూన్ స్కూల్ బృందంతో నిండి ఉన్న ఆ పత్రిక రాజీవ్ గాంధీ గానీ, లేదా ఆయనకు అత్యంత సన్నిహితు లెవరైనా గాని, వాళ్ళు సజీవులైనా, నిర్జీవులైనా, జలాంతర్గాముల వ్యవహారంలో లంచాలు తీసుకున్నారని వ్రాసింది. వాటర్‌గేట్ కుంభకోణం గురించి, అందులో నిక్సన్ పాత్ర గురించి వాషింగ్టన్ పత్రికలు రాసినదిటు వంటిదే. కొన్ని సంవత్సరాలుగా మాలో కొందరం చెపుతూ వస్తున్నది ఇదే. కాని మేం అధికార వర్గానికి చెందిన వాళ్ళం కాకపోవడం వల్ల మా మాటలు తేలిపోయాయి.

రాజీవ్ గాంధీ, విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్‌ను పిలిపించి, ఆయనకు పూర్తిగా మద్దతు ఇస్తారని నేను ఆశించాను. వాళ్ళిద్దరూ కలిసి సంయుక్తంగా ఒక పత్రికా సమావేశం ఏర్పాటు చేసి పాత్రికేయులతో ఈ విషయం పైననే రాజాసాబ్ రాజీనామా ఇవ్వవలసిన అవసరం ఎంత మాత్రమూ లేదని చెప్పవలసింది, దినేష్ సింగ్, గిరిలాల్ జైన్ ఏమి చెపుతున్నప్పటికీ. మరో వైపు మొత్తం వ్యవహారాన్ని ప్రభుత్వం కూలంకషంగా పరిశీలిస్తుందని, ఎవరెవరు ఎంతెంత సొమ్ము చేసుకున్నారో ఆ వ్యవహారంలో ప్రభుత్వం లోనూ, బైటా ఎవరెవరికి సంబంధం ఉందో తేలుస్తామని చెప్పవలసింది.


బహిరంగ ప్రభుత్వంలో నమ్మకం ఉన్న ప్రభుత్వానికి, లేదా కనీసం నమ్మకం ఉన్నదని చెప్పుకుంటున్నటువంటి ప్రభుత్వానికి ఇటువంటి పద్ధతిలో వ్యవహరించడం ముక్కుసూటిగా ఉండేది. అందువల్ల ప్రభుత్వ విమర్శకులందరి నోళ్ళూ మూయించే వీలుండేది. ఎందుకంటే దాచుకోవడానికి ఏమీ లేనటువంటి ప్రభుత్వం భయపడ డానికి కూడా ఏమీ ఉండదు. విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ రాజీనామా వల్ల ఒక ఇబ్బందికరమైన మనిషి అడ్డు తొలగి ఉండవచ్చు. కాని ఆ చర్య ఈ ప్రభుత్వానికి నిజాయితీ, స్వచ్ఛత ఉన్నాయనే టటువంటి ఏ కొంచెం ప్రతిష్ఠ–అది స్వల్పమైనదే అయినా పరిరక్షించుకోవలసినంత విలువైనది–దానిని కూడ ధ్వంసం చేసేసింది.

వార్తాపత్రికలలో వెలువడిన కొన్ని అభిప్రాయాలు ఆశ్చర్య కరంగా ఉన్నాయి. ఒక సంపాదకుడు ఎంత దూరం వెళ్ళారంటే, ప్రధాన మంత్రికి వ్యక్తిగానే గాక, అసలు దేశ సమగ్రతకే భంగం వాటిల్లిందని ఆయనన్నారు. ఒకే ఒక్క దారుణమైన మాటలో ఆయన భారత దేశపు ఉనికిని, ఒక పార్టీ ఉనికితో, తద్వారా నెహ్రూ కుటుంబం ఉనికితో సమానం చేశారు. ఇంతకంటే మూర్ఖ మైనటువంటిది మరొకటుండదు. మొట్ట మొదట, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ రాజీవ్ గాంధీని సవాలు చేయలేదు. మధ్యవర్తులకు డబ్బు చెల్లించిన ఉదంతం ఒకటి – ఇటువంటి వ్యవహారాలలో మామూలుగా చెల్లించే కన్న చాలా ఎక్కువ చెల్లించిన ఉదంతం- ఉంది. అంత ఎక్కువ కమిషన్ ఎందుకు చెల్లించారు? అది ప్రజాధనం. రక్షణ శాఖ కంట్రాక్టులకి బాధ్యుడైన మంత్రిగా విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ఇటువంటి చెల్లింపుల గురించి ప్రజలకు జవాబు దారీగా ఉండాలి. ఇది ఒక సవాలు అనే సమస్య – రాజకీయమైన సవాలు గానీ, ఇతరమైన సవాలు గానీ– అసలు తలెత్తనే తలెత్తదు. రెండవది – ఇటువంటి పరిస్థితులలో ఒక మంత్రి ఏం చేస్తారు? ఆయన మౌనంగా ఉండి ఏమీ చేయకుండా ఉండాలా? ప్రభుత్వం మనుగడ కోసం వ్యవస్థీకృతమైనటు వంటి లంచగొండి తనాన్ని మూల్యంగా చెల్లించాలని అంగీక రించాలా? అటువంటప్పుడు మనకి ఉన్న ప్రభుత్వం ఎటువంటిది? ఇటువంటి ప్రభుత్వం కోసం పోరాడడం సమంజసమేనా?

దినేష్‌సింగ్, కనీసం ఒకే ఒక సంపాదకుడు వంటి వాళ్ళు ముందుకు తెచ్చిన ఈ వాదనను, నాయకుణ్ని సవాల్ చేయడమంటే భద్రతను సవాల్ చేయడమే ననేటటువంటి వాదనను, దానికి సముచితమైన చిన్న చూపుతో కొట్టి పారెయ్యాలి. ఒక లంచగొండి నాయకుడు గానీ, లంచగొండి తనంతో రాజీపడే నాయకుడు గానీ అసలు నాయకుడే కాదు. కనుక లంచగొండితనంతో భాగం పంచుకున్న వ్యక్తిపై గాని, వ్యక్తులపై గాని పరిపాలనా సంబంధమైనటు వంటి చర్య తీసుకోవడం ఆ నాయకుడికి గానీ, రాజకీయ సుస్థిరతకు గానీ సవాలు కానే కాదు. అటువంటి చర్యను దేశ సమగ్రతకు ప్రమాదం అనే స్థాయికి పెంచి చూపడం లంచగొండి స్వార్థపర శక్తులతో రాజీ పడటంతో సమానం. ఈ కారణం వల్లనేనా, ఆ సంపాదకునితో సహా ఇటువంటి వాళ్ళందరూ శ్రీమతి ఇందిరాగాంధీకి అంత బలమైన మద్దతుదారులుగా ఉండేవారు? ఇటువంటి లావాదేవీల నుంచి వారు కూడా లబ్ధిపొందారా?

ఇవన్నీ ఇబ్బందికరమైనటువంటి ప్రశ్నలే, కాని వాళ్ళను అడిగే హక్కు మనకుంది.

రాజీవ్ వర్గం అధికార పీఠం ఎక్కిన నాటి నుంచి పై పైకి ఎదిగి పోతున్న బడా పారిశ్రామిక లాబీ ప్రధానంగా విశ్వనాథ్ ప్రతాప్ సింగ్‌పై కక్షగట్టింది. మాజీ ఆర్థిక మంత్రి చేపట్టిన సాంప్రదాయేతర పద్ధతులతో ఈ లాబీ ఇతోధికంగా ఇబ్బంది పడింది. జాతీయ వార్తా పత్రికలు అని చెప్పుకుంటున్న వాటిలో చాలా పత్రికలు ఈ లాబీలో భాగమే. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్‌ను తొలగించాలని ఈ పత్రికలలోని కిరాయి మనుషులు ఇల్లెక్కి అరవడానికి గల కారణాలలో ఇది ఒకటి. ఈ లాబీ విదేశీ బడా పరిశ్రమలతో సన్నిహిత సంబంధం కలిగి ఉంది. ఈ మధ్యకాలం లోని సడలింపులతో – సాదాగా చెప్పాలంటే ఎక్కువ లైసెన్సులు, ఎక్కువ డబ్బుతో – వీళ్ళు విపరీతంగా లాభ పడ్డారు. రాజీవ్ ప్రభుత్వ విధానాలలో వీళ్ళకు అమితమైన శ్రద్ధాసక్తులు ఏర్పడ్డాయి. ఒక వైపు రాజీవ్, ఆయన అనుచరులు ఈ పారిశ్రామిక వేత్తలను ప్రభుత్వ రంగ సంస్థల బోర్డులలో సభ్యులుగా నియమిస్తూ ఉండగా, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ దేశ వ్యాప్తంగా ఏదో ఒక నేరారోపణపై వాళ్ళను వెంటాడారు. నెహ్రూ కుటుంబానికి అతి సన్నిహితులైన రాజకీయ వాదులతో సహా, ఎందరో కాంగ్రెస్ (ఐ) రాజకీయవాదుల సహాయంతో ఈ పారిశ్రామిక వేత్తలు విదేశాలలో కోట్లాది డాలర్ల



నిధులు పోగు జేసుకున్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ స్వయంగా రాజీవ్ గాంధీవైపే వేలెత్తి చూపుతున్నదంటే నేనేమీ ఆశ్చర్య పోవడం లేదు. కాని ఈ ఆరోపణను రుజువు చేసే పత్రాలు ఆ పత్రిక దగ్గర ఉంటే వాటిని బహిరంగ పరచ వలసిన సమయమిదే.

లంచగొండి రాజకీయ వాదులు, లంచగొండి పారిశ్రామిక వేత్తలు కలిసే ప్రయాణిస్తుంటారు. విడిపోక ముందు విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ఈ సంబంధాన్నే మెల్ల మెల్లగా బహిర్గతం చెయ్యదలచుకున్నారు. కాని ఆయన పని అయిపోయిందని నేను అనుకోవడం లేదు ఆయన పని ఇప్పుడే మొదలవుతున్నది. ఎవరో ఒకరు ఆయన నుంచి ఆ బాధ్యత తీసుకుంటారు. బహుశా ఆయన స్వంత పార్టీ నుంచే ఎవరైనా కావచ్చు. ఐతే ప్రస్తుత నాయకత్వం అధికారంలో ఉన్నంత కాలం అటువంటిది జరగడం సాధ్యం కాదు. ఈ దేశపు ఆరోగ్యం కోసం – రాజకీయ ఆరోగ్యం కోసము, ఆర్థిక ఆరోగ్యం కోసం కూడా – నెహ్రూ కుటుంబ పాలనకు స్వస్తి పలకడం చాలా అవసరం. అప్పుడే ఈ దేశం అభివృద్ధి చెందగలుగుతుంది. లంచగొండి నాయకుల కింద ఏదేశమూ అభివృద్ధి చెందలేదు. స్వేచ్ఛా వాణిజ్యపు స్థావరమైనటువంటి అమెరికాలోనే బడా పారిశ్రామిక వేత్తలు ఏదో ఒక కారణం మీద ఎల్లప్పుడూ జైళ్ళకు పంపబడుతూనే ఉంటారు. ఈ మధ్యనే, స్టాక్ ఎక్స్ ఛేంజ్‌ను మోసం చేసి సొమ్ము చేసుకున్నందుకు గాను వాల్ స్ట్రీట్‌కు చెందిన ఆరుగురు ప్రముఖ పారిశ్రామిక వేత్తలను జైలుకు పంపారు. జపాన్‌లో, లాక్‌హీడ్ సంస్థ నుంచి డబ్బు తీసుకున్నందుకు ప్రధాన మంత్రి జైలుకు వెళ్ళవలసి వచ్చింది. వాళ్ళకు వాళ్ళ లాక్‌హీడ్‌లు ఉంటే, మనకు మన హిందుజాలున్నారు. కాని సౌత్‌బ్లాక్ లోని కార్యాలయానికి, జైలుకు మధ్య దూరం అతి సన్నని రేఖ. అది "జాతీయ" దిన పత్రికల సంపాదకులకు కనబడదు. □


చౌకరకంవి కొనడానికీ, మంచి నాణ్యమైనవి కొనడానికీ మధ్య
బోలెడు తేడా ఉంది...అందుకే కొనాలి నాణ్యమైన సర్ఫ్.
"త్ర్గాచి చూస్తే మీకే తెలుస్తుంది—సర్ఫ్ యొక్క పవర్ వ్యాక్స్ ఫార్ములా మీ డబ్బుకి మించిన విలువ ఇస్తుందని"
డబ్బుకి మించిన విలువా? అసలే సర్ఫ్ ఖరీదైనది కూడా కదా?
"చూడండి. దీనివల్ల ఎంత ఎక్కువ లాభమో గ్రహించారా మీరు కేవలం సర్ఫ్ మాత్రమే నా బట్టల్ని అతి తెల్లగా ఉతుకుతుంది. పైగా వాటిని సంరక్షిస్తుంది కూడా. అంచేత అవి కొత్తవాటిలా కనిపిస్తూనే వుంటాయి అంటే ఇంక ఆదాయే అదా అందుకే డబ్బుకి మించిన విలువ ఇస్తుందని అన్నాను నేను".
సరేగానీ, లలితగారూ, ఆ మాత్రమే చాలంటారా మీరు?
"అబ్బే. ఇంకా ఎంతో వుంది! ఒక కిలో చౌక రకం పౌడర్ ఎంత వుంటుందో అంత ½ కిలో సర్ఫ్ ప్యాక్‌లో ఉంటుంది. అంటే ఒక కిలో చౌక రకం పౌడర్ ఉతికేటన్ని బట్టల్ని అర కిలో సర్ఫ్ ఉతుకుతుందన్నమాట
అంటే సర్ఫ్ నుంచి మీరు మరింత లాభం పొందుతున్నట్లేగా మరి?"
1 కిలో చౌక రకం పౌడర్
½ కిలో సర్ఫ్
అంటే, కొనేందుకు సర్ఫ్‌ని మించినది లేదన్నమాట!
'అందులో సందేహం ఏముంది? సర్ఫ్ మరెంతో తెల్లగా ఉతుకుతుంది. మరే మామూలు పౌడర్లకన్నా రెట్టింపు బట్టల్ని. చౌక రకంవి కొనడానికీ, మంచి నాణ్యమైనవి కొనడానికీ మధ్య బోలెడు తేడా ఉంది అందుకే సర్ఫ్ కొనడంలో మరింత వివేకం ఉంది".
Surf
LINTAS:SU

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : (1938-1972)

15-21 మే, '87

శ్రీ ప్రభవ నామ సం. వైశాఖ బ. విదియ

సంపుటము 79 : సంచిక 37

ముఖ్య సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు :

మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు. 2.75.
పోస్టులో 6నెలల చందా	రు. 80.60
పోస్టులో 12నెలల చందా	రు. 161.20

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

నటి రాధ

(ఫొటో : ఈశ్వరి)

కథలు :

నిన్ను క్షమించలేను .. 30

తాజ్ మహల్ ... 36

భారం ... 54

సుఖ తీరాలు ... 66

సీరియల్ నవలలు:

వేయి పడగలు : 8

ప్రత్యూష పవనాలు . 20

రాగలత ... 48

ప్రతిస్పందన .. 58

వ్యాసాలు, శీర్షికలు :

న్యూఢిల్లీ లేఖ-4, ఉత్తరాలు-7, చిన్నారి బాలల దీనగాథలు-16, ప్రాణరక్షణ ఎంత ఖరీదు!-18, బైద్యనాథ్ ఆరోగ్య దీపిక-27, వ్యక్తిగతం, వారఫలం-28, ప్రశ్నావళి-34, సినిమా విశేషాలు-38, అభినేత్రి భానుప్రియ సమాధానాలు-43, అభిమాన తారలపై అభిప్రాయం-44, ఫాలాక్షుని డైరీ-46, ఇ 'వేమన' పద్యాలు-56, ధర్మపథం-63, సారనాథ్-64, గర్భస్థ శిశువు చెప్పిన కథలు-69, హైదరాబాద్ నోట్‌బుక్-70, దూరదర్శనం-72, క్రీడారంగ మేధావి కొనకాల వెంకటేశ్వర్లు-73.



ముఖచిత్రం

సూపర్ హీరోయిన్ విజయ శాంతి ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఆకర్షణీయంగా అందంగా ఉంది. –లోకేశ్వరి దేవిదాసు,

డి. సుశీలకుమారి, ఇచ్ఛాపురం

వేయి పడగలు

భారతీయ సాహిత్యంలో అత్యంత ఉత్తమ మైన రచన 'వేయి పడగలు' ఈ నవలను మరల ఈ తరానికి అంది స్తున్నందుకు సంతోషంగా ఉంది.

–రాఘవన్, వరంగల్

★ ★ ★

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి "వేయి పడగలు" నవల నాకు అప్పటిలో అంత అర్థం కాలేదు నా తోటివారు సత్యన్నారాయణ గారి నవల అంతతేలిగ్గా అర్థంకాదు, నీవేం చదువుతావు అని నన్ను నిరుత్సాహ పరచినారు యిప్పుడు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా వేస్తున్న "వేయి పడగలు" చదువుతుంటే సులభ శైలిలో ఉన్నట్లు చక్కగా అర్థం అవుతున్నది. సత్యన్నారాయణ గారి నవల 'వేయి పడగలు" చదివే అవకాశము నా బోటి లక్షలాది పాఠకులకు మీరు యిచ్చే ఈ అవకాశము ఎనలేనిది. –బొమ్మదేవర నాగేంద్రమణి,

కంకిపాడు(కృష్ణా)

సీరియల్స్

అన్నపూర్ణ గారి "ప్రతిస్పందన" సీరియల్ ఆసక్తిదాయకంగా నడుస్తోంది కథ వారం – వారం కొత్త మలుపు తిరుగుతూ, మాలో ఆసక్తిని పెంచుతుంది. కాని, రచయిత్రి వర్ణనల విషయంలో కొంచెం జాగ్రత్త పడాలి.

–డి శివకుమార్, జోగిపేట

★ ★ ★

విజయశాంతి ముఖ చిత్రం బాగుంది "రాగలత", "ప్రత్యూష పవనాలు" సీరియల్స్ బాగుంటున్నాయి. రచయిత్రులకు ధన్యవాదాలు + థాంక్స్ + అభినందనలు.

–రావెళ్ళ ప్రసూనాంబ, బలిజేపల్లి

★ ★ ★

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సీరియల్స్ చాల బాగున్నాయి. ముఖ్యముగా "ప్రత్యూష పవనాలు", "ప్రతిస్పందన" సీరియల్స్ మమ్మల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. –శ్రీమతి మైత్రేస్ ఉమాభాయి,

కృష్ణ, కొవ్వూరు

(72 వ పేజీ చూడండి)

నిత్య నూతన సీరియల్

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ



వేయిపడగలు

(గత సంచిక తరువాయి)


దొర ఒకసారి దేవిడీలో కూర్చుండి యుండెను ఊరిలో జోగీశ్వరావధాను లను నొక బ్రాహ్మణుని భార్యను ప్రసూతి వ్యాధి వచ్చెను వైద్యుడు "సూతికాభరణము కావలయును అనెను మంచి సూతికాభరణము జమిందారుగారి వద్ద ఉన్నది జోగయ్యగారు రాజదర్శనము చేయ వెళ్ళిరి నాయుడు జోగయ్యను చూచి మొగ మటు త్రిప్పు కొనెను జమిందారుగారు తన వైపునకు తరుగుదు రేమోయని జోగయ్య గారు ఎదురు చూచి ఆ వైపుకు తిరిగి వచ్చిరి నాయుడు మొగ మీ వైపునకు త్రిప్పెను జోగయ్య చాల సేపు నిలుచుండి యింటికి పోయెను కొంత సేపటికి నాయుడు జోగయ్య వెళ్ళిపోయెనని గ్రహించి సేవకుని పిలిచి ఒరే! ఎందుకో జోగయ్య గారు వచ్చిరి పోయి కనుగొని రమ్ము అనెను వాడును పోయి కనుగొనివచ్చి చెప్పెను దొం "అయ్యో! పాపము! మరి చెప్పకుండ వెళ్ళినాడేమి?" అని యొక చిన్న సంచి నిండ సూతికా భరణపు కుప్పెలు వేసి పంపించెను అసలన్ని యెందుకు? జోగయ్య తన పబ్బము గడుపుకొని ఆ ఔషధమును కాణాచి వలె దాచుకొన్నాడు

సుబ్బన్నపేట జమీందార్లు ఆయుర్వేదౌషధములు నికార్సైనవి వండించి యుంతురు అంత ఖరీదుగల ఔషధములితరులు వండించలేరు సంస్థాన వైద్యుడు పరగణా కంతకు వైద్యుడే సర్వ రోగములకు ఆయన చికిత్స చేయును గొప్ప మందులు కావలసి యున్నచో కోటలో నుండి వచ్చును పేదవారలు వ్యాధులకు ధనము పోయ కుండ ప్రభువులు పాలించుచు వచ్చిరి

నాయుడు అంత ఉదారుడు అంతటి దర్జాగల ప్రభువు జమిందారుగారి బీళ్ళలోపడి దేశము గొడ్లన్నియు తినును బదవారందరు పుల్లపుడక లా బీళ్ళలో ఏరుకొనిపోయి కూడు వండుకొందురు జమిందారు గారి చింతల తోపులో చింతకాయ విరగ కాయును గ్రామ మంతయు యధేచ్ఛముగా కొట్టు కొనిపోయి పచ్చడి పెట్టుకొందురు పరగణా యంతయు జమిందారుగారి పోరంబోకులలో నున్న చెట్టుచేమల మీద చాల వరకు బ్రతుకును, జమీందారుగారి మిరప తోటలు, వంగ తోటలు, అరటి తోటలు గ్రామములో ఎవరి ఇంట అక్కఱ వచ్చినను రక్షించును జమిందారు గారి తాడిచెట్లు ప్రతివారికని నారయు, ఆకులును తెచ్చి యిచ్చును ఈ రీతిగా కృష్ణమనాయుడు అతని పూర్వులును దేశమునకు ప్రభువులై ఉండిరి

సుబ్బన్నపేట జమిందారులు వ్యక్తులకే కాదు సంస్థలకు గూడ పెన్నిధులు సాలున కొకసారి తోలుబొమ్మలవాండ్రు వడి నాటకముల వాండ్రు పరగణాలో నున్న ప్రతి గ్రామమున ఆడుటకు, రాజులు వారికి సాలనా నజరానా లిచ్చుచుండిరి పగటి వేషముల వారు గొర్రెపొటేళ్ళ నాడించు వారు, బొమ్మరవాండ్రు గారడి వాండ్రు వీరని వారని అనక అందరిని ప్రభువులు పోషించు చుండిరి వారిని జమిందారులనరు, ప్రభువులనియే యెల్లరును వ్యవహరింతురు

నాయుడు మిక్కిలి సూక్ష్మబుద్ధి రసజ్ఞుడు రంగారావుగారికి, పుత్రోదయమైనపుడు నాయుడు పెద్ద యుత్సవము చేసెను గుంటూరు నుండి



బీదముండ కొడుకుల నోటిదగ్గఱ కూడు చెడ గొ[illegible]? పైన మీకేమైనను ఆ విద్య వచ్చునా చచ్చునా? ఇందులో ఒక్కనికి ఒక్క శుద్ధి యయినట్టు లేదే? మీలో పురుష వేషము వేయునదెవ్వరు? శృంగార నాయకు లెంతమందియో చెప్పి, వారి లక్షణములు చెప్పుడు? మీరు నాటకమాడ నక్కఱలేదు మీరు కోరిన దిచ్చి పంపింతు" ననెను ఒక్కడు మాటాడ లేదు. ప్రతివాడును పప్పు జాఱినట్లు జాఱిరి

నాయడు మంచి బలశాలి శౌర్యము గలవాడు నాయడేమి, యాయన పూర్వులేమి, అందరు గొప్ప వేటకాండ్రు వేటాడుటకు వారు ప్రత్యేకముగా అడవులు పెంచిరి నక్కలు, జింకలు, ఎలుగు బంట్లు మొదలయిన జంతువులను తెచ్చి ఆ అడవులలో వదలి పెట్టిరి నైజామువారి అడవులలో వారికి వేటాడుటకు అనుమతి కలదు బాకును, డాలును పుచ్చుకొని పెద్ద పులి కెదురేగిరి కాని, తుపాకితో వారెపుడును కొట్టలేదు కృష్ణమనాయని తండ్రి హరప్పనాయడు 'తుపాకితో పులిని కొట్టుట యేమిరా? అది ఆడది చేయవలసిన పని అనెడు వాడట ఒకసారి ఆయన అడవిలో పోవుచుండగా

యెవరో నాటక సమాజమువారు వచ్చి తాము నాటక మాడుదుమని ప్రభువుతో విన్న వించుకొనిరి అందులో ఒకాయన గొప్ప నటకుడనియు, స్త్రీ పాత్ర ధరించు ననియు చూపిరి నాయడు వానిని చూచి నీవు స్త్రీ పాత్ర ధరింతువా? అభిసారిక లక్షణము లేమి చెప్పుము? అనెను అభిసారికయో, వాసకసజ్జికయో యతని కేమి తెలియును?'పాపము మిడుగ్రుడ్లు వేసెను నాయడు చాలా తెలివిగలవారో ఇంక వెళ్ళుడు నాటకములు వేయుదమని బయలుదేరి, పాపము భాగవతుల వృత్తి చెడ గొట్టుచున్నారటయ్యా? మీ రందఱు బ్రాహ్మణులవలె కన్పించెదరు చాల బాగున్నది' ఆ

వేయిపడగలు

మనిసిని తినుట కలవాటు పడిన యొక పులి దూకి మెడ పట్టుకొనెనట ఆయన రెండు చేతులెత్తి వెనుక నుండి దానిమెడ నదిమిపట్టి పేచీతో దానిని పడగొట్టి బాకుతో క్రుమ్మి చంపెనట ఆయన చనిపోవు వఱకు నాయన మెడమీద దానిగాటులు, కనబడుచునే యుండెడి వని చెప్పుదురు వారు మనుష్యులు- సాలప్రాంశులు, మహాభుజాలు, వృషస్కంధులు, కవాటవక్షులు

కృష్ణమనాయని గారి దగ్గఱ కొకప్పుడు పొట్టేళ్ళ నాడించు రాజులు వచ్చిరి అందులో ఒకరాజుగారు పొట్టేలును వెనుకకు త్రోసి దండయిచ్చెను రాజు దండ వణికిపోయెను నాయడు దండకాదయ్యా చేతిని మ్మనెను రాజుగా రయ్యా! చెయి విఱిగిన' దనెను నాయడు తానిచ్చెదనని లేచి పొట్టేలును రెచ్చగొట్టి దెబ్బకు చేయి పట్టెను పొట్టేలు రివ్వుమని వచ్చి నాయని చేతిని తాకెను పొట్టేలునకు చేతినిచ్చుటలో నొక యొడు పున్నది ప్రక్క కొరిగి నిలుచుండి, పొట్టేలు తలకు చేయిచ్చి యెడమ చేతితో పొట్టేలును త్రోసి మెడ పట్టుకొన్నచో దెబ్బ తగులదు నాయ డట్టుకాక మహాద్రివలె స్థిరుడై నిలుచుండెను రాజు లాశ్చర్య పోయిరి అయ్యా!తమ కనుభవ మున్నది మాకు లేదు అనిరి నాయడు వారికి రెండువందల రూపాయ లిచ్చి పంపించెను

కుస్తీ పట్టుట, కత్తి త్రిప్పుట, కఱ్ఱ త్రిప్పుట యీ విద్యలయందు ప్రభువు లద్వితీయులు కృష్ణమ నాయడు కత్తి సాములో ఆరితేరిన జోదు ఒకసారి రెండువందల మందిని కఱ్ఱలతో తన మీదికి రమ్మని తాను కత్తియు డాలునుగొని- మొగమోటమి లేకుండ ఎవరైనను సరే తనను కొట్టినచో వేయి నూటపదాఱులు బహుమాన మిచ్చెదనని సాము చేసెను గంటసేపు ఒక్కడును రాజును తాకలేక పోయెను చివరకు వారందరకు బహుమానము లిచ్చి 'అవునోయీ! యీ విద్య యెందుకు పనికి వచ్చును? ఒక్క తుపాకి ముందర నిది యెందుకు పనికిరాదు ఒకవేళ పనికి వచ్చినను చేసెడిదేమి' యని యుస్సురనెను దేశమున కింక ఏ విద్యయు నక్కఱ లేదు

నాయడేబది వేలుపెట్టి కాశ్మీరము నుండి ఒక యేనుగును తెచ్చెను అది తాళవృక్ష ప్రమాణమున నుండెను దాని రెండు దంతములును- దీర్ఘములై, శత్రువుల నందుకొని నలిపివేయుటకు చాచిన బాహువులవలె- భయంకరములై యుండెను పదిమంది మావటీంద్రులు దానిని గొలుసులతో కట్టి బహు ప్రయత్నముమీద దేవిడీకి తెచ్చిరి కోటలో నాలుగువందల యేండ్ల నాటి రావి చెట్టు కలదు తక్కిన యేనుగుల నట నుండి తొలగించి యీ గజరాజునకు అది తావు చేసిరి దీర్ఘ ప్రయాణములచేత, నిరంతర బంధనముల చేత దానికి స్వాస్థ్యము చెడి యొ రాత్రి మదించి గొలుసులు త్రెంచుకొని అడవిని పడెను దాని నెవరును పట్టి తేలేకపోయిరి నాయడు స్వయముగా లక్ష్మణస్వామి ! అను తనపెద్ద యేనుగు నెక్కి యడవికి పోయి, ఆ యేనుగున కెదురు నడచెను లక్ష్మణస్వామి బెదరెను కాని పైని నాయ డున్నంతసే పతడు చెప్పినట్లు నడువ వలసినదే! మదించిన యేనుగు రివ్వుమని నారసము వలె నాయని వైపు దూసుకొని వచ్చెను నాయడు "బొంయి"మని యొక ధ్వని చేసెను ఏనుగు దగ్గఱకు వచ్చి ఆగెను కాని తొండ మెత్తి లక్ష్మణస్వామితో పోరాటమునకు సిద్ధపడెను నాయడు లక్ష్మణస్వామి దంతముల మీదికి దిగి, మదపుటేనుగు తొండము చిక్క బట్టెను దాని దంతములు బలముగా చేతులతో కుద్దాలించెను ఏనుగు కెవ్వుమని వెనుదిరిగెను కాని నాయడు దాని వెనుదరిమి మాలిమిచేసి లక్ష్మణస్వామిపై నుండి దాని కుంభ స్థలము మీదికి దూకి యింటికి నడిపించి తెచ్చెను లక్ష్మణస్వామి వెనుకనే వచ్చెను ఇనుప మేకులు వేసిన యినుపశిలువ నిరంతరము నెలనాళ్ళు దాని మెడ క్రింద వ్రేలాడ వేసిరి ఎంతమంది మావటీంద్రకు అది లొంగలేదు నాయడు రావలయు నది మాట వినవలయును నాయని కిది క్రొత్త విద్య కాదు కులక్రమాగతవిద్య

ఈ ప్రభువుల యడవులమీద ఆ ప్రాంతమందలి జనులందరు బ్రతుకుదురు నానా ఫలముల కోసికొని పోదురు ఎండిన మ్రోడులన్నియు నఱకుకొని పోదురు కుందేళ్ళు మొదలయిన చిన్న జంతువులను చంపి ఆహారమునకు తెచ్చుకొందురు పశువుల నడవిలో మేపుకొందురు పిల్లయు, మేకయు ప్రొద్దున లేచినది మొదలు సాయంతన మగువఱకు నచటనే యుండును చెట్లు గుంజాలు, ఆకులు, పుల్లలు వీనితో బ్రతుకుదురు, జమీందారున కీవలసిన సుంకము పైసా లేదు రాజు, పొలమున కధికారియైన రైతువద్ద నుండి శిస్తు తప్ప వేఱే చిల్లిగవ్వ ప్రజల నుండి ఆహరించడు ఇట్లు మూడువందల యేండ్లు జరిగెను

నాయలు విద్యా పోషకులు సాంగ వేదాధ్యయన పరులకు, జ్యోతిష పండితులకు అగ్రహారము లిచ్చిరి ఆంధ్రకవులను, సంస్కృత పండితులను పోషించిరి వ్రాయను, చదువను వారెవ్వరికి చేతకాదు కాని యందరును నిత్య పండిత గోష్ఠి వలన, బహుపరిచయము వలన సర్వ విషయములను ఎఱిగియే యుండిరి ఒకప్పుడు హరప్పనాయని వద్దకు ఒక భాష్యాంత వైయాకరణులు వచ్చిరి అప్పుడే ఒక తెలుగు కవియు వచ్చెను కవి రాజును పొగడుచు పద్యములు చెప్పెను అందులో సౌదామని అను శబ్దము వచ్చెను పండితుడు అబ్బో! చాల ప్రౌఢ ప్రయోగము చేయుచున్నాడు కవి తే నైకదిక్' అన్న సూత్రముచేత సౌదామనీ శబ్దము సిద్ధించు చున్నది కవి చక్కగా వ్యాకరణము కూడ నభ్యసించి నట్లున్నది' అనెను కవి కీ గోడేమియు తెలియదు నాయడు నవ్వి 'శాస్త్రులుగారూ! సౌదామని అన్నచో మెఱపుతీగె అని ఎవరికి తెలియదు? అది వ్రాయుటకు మీ వ్యాకరణము రా నక్కరలేదు అనెను ప్రభువులు చక్కని ప్రపంచ జ్ఞానమును, వివేచనా శక్తియును కలవారు

భద్రాజులు, తెలుగు చక్కగా చదివి ధారాళముగా కవిత్వము చెప్పగలవారు- కైవారము చేయుటకు గాను జమీందారుల చేత పోషింపబడుచు వచ్చిరి భారత భాగవత రామాయణాది సంస్కృతాంధ్ర గ్రంథములు, తాటియాకుల మీద వ్రాసినవి, దేవిడిలో భాండాగార ముండెడిది వ్రాత గ్రంథములు తిరిగి వ్రాయుటకు ఇద్దఱు వ్రాయసగాం డ్రెపుడు నుండెడివారు

దేవిడీముందరి సావడిలో పూర్వకాలపు చిత్రము లమర్చబడి యుండెను గోడల యందు కత్తులు, కటారులు, బాకులు, బల్లెములు, డాలులు మొదలైన- యుద్ధమునకు, వేటకు, ఉపయుక్త మయిన ఆయుధములమర్చబడి యుండెను

కోటకు సింహద్వార మొకటి, వెనుక ద్వార మొకటి యుండెను కోట, ఆంగిలేయులకు పూర్తిగా దేశము స్వాధీనము కానపుడు కట్టినది కాన కోటగోడ కొండ రాతితో కట్టబడి యొక శకటము సునాయాసముగ పోవుటకు వీలయినంత యెడము

జరిగినకథ-5 : సుబ్బన్నపేటలో ఒక యువతి "వేయి పడగల పాము విప్పారుకొని వచ్చి కాటుందుకొన్నది కలలోన రాజును అని పాడుతూ ఉంటుంది ఆమె గణాచారి సుమారు మూడు వందల ఏళ్ల క్రిందట అడవిలో ఒక పాముకి ఆవు పాలిచ్చిన చోట ఒక గుడిని కట్టించి ఒక గ్రామాన్ని కూడా నిర్మిస్తారు బ్రాహ్మణుడు, వీరన్న గ్రామ నిర్మాణానికి ముఖ్య కారకులు ఆ గ్రామానికే సుబ్బన్నపేట అనే పేరు వస్తుంది తరాలు మారినా ఆచారం మారలేదు కాపు కూతురు గణాచారి అవుతుంది ఇప్పటి గణాచారి పాట పాడుతూ ధర్మారావుకు ఎదురువెడుతుంది ఐదవతరం వాడయిన రామేశ్వరశాస్త్రికి ధర్మారావు కుమారుడు ఇప్పటి జమీందారు కృష్ణమనాయడు రామేశ్వర శాస్త్రిగారి ఆస్తి అంతా దానధర్మాలతో హరించిపోతుంది. ఇప్పటి జమీందారు కృష్ణమనాయడు, రామేశ్వరశాస్త్రి స్నేహితులు ఒకనాటి రాత్రి రామేశ్వరశాస్త్రి నాగేశ్వరాలయంలో ప్రాణాలు విడుస్తాడు కృష్ణమనాయని సహాయంతో కర్మ జరుగుతుంది గోపన్నధర్మారావు విషయం జమీందారుకు వివరిస్తాడు కృష్ణమనాయడు ధర్మారావు ఆస్తి అప్పు వ్యవహారం పరిష్కరిస్తాడు రంగారావుగారికి ధర్మారావుఅంటే అంతగా గిట్టదు చదువుకోడానికి ధర్మారావు బందరు వెడతాడు జమీందారు మరణిస్తాడు ధర్మారావు చదువు మానివేసి సుబ్బన్నపేటకు వచ్చేస్తాడు రామేశ్వరశాస్త్రిగారు నాలుగు వర్ణాల వారినీ వివాహం చేసుకుంటారు. రంగారావుగారికి పట్టాభిషేకము నిర్ణయించబడింది రంగారావుగారు పరిపాలనలో కొన్ని మార్పులు ప్రవేశపెట్టారు రామేశ్వరశాస్త్రి గారికి నాలుగవ భార్య మంగకు పసిరిక పుడతాడు

ప్రముఖుల సందేశాలు



ఆంధ్రపత్రిక ప్రచురణలన్నీ సక్రమంగా చూచే అలవాటు నాకు చిరకాలం నుండి ఉన్నది నేను ఆంధ్రపత్రిక పాఠకుణ్ణి, అభిమానిని

వేయిపడగలు తిరిగి ముద్రించడం ప్రారంభించినందులకు సంతోషిస్తున్న వారిలో నేను ఒకడిని మీకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు, అభినందనలు

1937 వ ప్రాంతంలో యీ నవల ఆంధ్ర విశ్వవిద్యాలయం బహుమతి పొందిన తర్వాత ఆంధ్రపత్రికలలో ధారావాహికంగా ప్రచురించిన రోజులు నాకు జ్ఞాపకం ఉన్నవి నేను మొదటి సారి వేయిపడగలు ఆంధ్రపత్రికలోనే చదివినాను. 1942 - 43 లో హైదరాబాదు నుండి తెలంగాణా దినపత్రిక వెలువడిన రోజులలో వేయి పడగలను గూర్చి నేను ఒక సమీక్ష వ్రాసి అందులో ప్రకటించి దాని కటింగ్‌ను సత్యనారాయణ గారికి పంపగా వారు దానిని హర్షించి నాకు లేఖ వ్రాసినారు. అంతేకాదు తర్వాత కొన్ని నెలలకు వారు వరంగల్‌కు వచ్చి అక్కడి గ్రంథాలయ వార్షికోత్సవ సభలో మాట్లాడుతూ నా వ్యాసాన్ని ప్రశంసించినారు ఇది సుమారు 43, 44 సంవత్సరాల క్రిందటి సంఘటన, నేను అప్పుడు 26, 27 సంవత్సరాల యువకుడను ఈ సంగతి మీకు జ్ఞప్తికి చేయవలెనని యీ ఉత్తరం వ్రాసినాను

మరొక మాట, వేయి పడగలను గూర్చి సాహిత్య పరంగా సమీక్ష వ్రాసిన వారిలో నేనే మొదటివాడిని నాదే మొదటి వ్యాసం కాకతీయ విశ్వవిద్యాలయం విశ్వనాథను గూర్చి - వేసిన సంచిక లోను, రెండు సంవత్సరాల క్రిందట వరంగల్‌లో డాక్టరు సుప్రసన్న ప్రభృతులు నిర్వహించిన వేయి పడగల ఉత్సవ సందర్భంలో ప్రకటించిన సంచికలోను నా వ్యాసమే మొదటి వ్యాసమన్న సత్యాన్ని ధృవీకరించినారు.

దేవులపల్లి రామానుజరావు,
ఆంధ్ర సారస్వత పరిషత్తు,
హైదరాబాద్

★ ★ ★

విశ్వనాథ వారి 'వేయి పడగలు' ఆంధ్రసచిత్ర వారపత్రికలో సీరియల్‌గా వెయడం హర్షదాయకం ప్రస్తుతం రచయితలలో ఎవరూ విశ్వనాథ వారిని గుర్తు తెచ్చేలా రాయకపోవడంతో, ఆయన రాసిన ఆ అద్భుత నవల సీరియలైజ్ చేయడం ముదావహం

మల్లాది వెంకటకృష్ణమూర్తి

★ ★ ★



శ్రీ కవిసామ్రాట్ కళాప్రపూర్ణ డాక్టర్ పద్మవిభూషణ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి అనగా అస్మద్గురువర్యుల వేయిపడగలు, సీరియల్‌గా వేస్తున్నందుకు ఆంధ్రపత్రికకి మనఃపూర్వక ప్రణామాలు - ఆయన రాచరికాన్నీ పెట్టుబడిదారీ వ్యవస్థనీ దాంపత్యంలో ఒదులుతనాన్ని - వ్యాపార పంటలలో ఆహార పంటల్ని పండించని రైతుల్నీ గురించి బాధ పడిన సూనృతుడైన మహాకవి మహారచయిత "అల శ్రీనాథునకు లేదు ఇల రామకృష్ణునకు లేదు లత శిష్యురాలయినట్టి భాగ్యమ్ము విశ్వనాథునికి తప్ప" (విశ్వనాథ ఉవాచ)

లత
విజయవాడ

కలదై, కందకమును కూడ కలిగి ఉండెను కందకము పాడుపడి ఉన్నది ఊరున్న వైపుల కందకము పూడ్చబడి ఉన్నది కొన్ని యెడల కోట గోడ శిథిలమై పోయెను అది మరల మరమ్మతు చేయుటకు దొరతనము వారి అనుమతి లేక అట్లే ఉన్నది

కోట విశాలమై పదివేల మంది జనులు సుఖముగా నివసించుటకు వీలయినదిగా నుండెను కోటలో నెల్లెడ ఉన్నతములైన వృక్షములు, దిగుడు బావులు, ఫలవృక్షములు, బహుజాతులు గల తీవలు కలవు కోటలో దక్షిణ దిశయందు పెద్ద సావడిలో బోనులలో నమర్పబడి పులులు, చిరుతలు, సివంగులు, కొరనాసిగండ్లు, కోతులు మొదలయిన అపూర్వ జంతువులును, నానా జాతి పక్షులును పెంచబడు చుండెను వానిని చూచుటకు క్రొత్తవారెప్పుడును వచ్చుచునే ఉందురు కోటయే వస్తు ప్రదర్శనశాల, కోటయే పుస్తక భాండాగారము, కోటయే విద్యాపోషణ సంస్థ, కోటయే తల్లి, కోటయే తండ్రి, కోటయే సర్వముగా నుండెడిది

ఆస్థాన కవులు, పండితులు, వస్తాదులు, సాము చేయువారు, గరిడీలు నేర్పువారు, రాజబంధువులు, బ్రాహ్మణోత్తములు, గాయకులు- వారు వీరననేల యెల్లరకు కోట ముంగిటనున్న పెన్నిదానమై ఉండెడిది

ఈ శోభ కృష్ణమనాయని చివరి రోజులలో కొంత తగ్గిపోయెను రామేశ్వరశాస్త్రి గారి తండ్రి నారాయణశాస్త్రి గారి వరకు నీ జమిందారులకు వారే మంత్రులుగా నుండిరి తరువాత రామేశ్వర శాస్త్రి గారు చాల కాలము మంత్రిత్వము చేసెను, వారు మంత్రులుగా నున్నన్ని దినములు సర్వ విషయములందును వారి మాటయే సాగినది జీతము బత్తెము లేని మంత్రులు!

రామేశ్వరశాస్త్రిగారు బహువ్యావృతు డగుటచేత కృష్ణమనాయడు గారు చాల భాగము తమ పనులు తామే చూచుకొను చుండెడి వారు చివరి రోజులలో శాస్త్రిగారి పని సన్నపడిన తరువాత వారికి వీరికి పొత్తు కుదరలేదు కృష్ణమనాయడు నెలకు రెండు వందల రూపాయలు జీతమిచ్చి హరిహరనాథ రావుగా రను నొకాయనను దివానుగా వేసెను హరిహరనాథుడు బి ఎ ప్యాసయి డిప్యూటీ కలెక్టరు చేయుచు ఈ ఉద్యోగము లోనికి బదిలీ వచ్చెను జిల్లా కలెక్టరు, దివాను తప్పక ఉండవలెనని, యీయనను నాయనిపైకి జారీ చేసెను నాయడు కాదనలేక ఊరకుండెను

కాని నాయడు బ్రతికియున్నన్నినాళ్ళు దివాను చేత ఏ పనియు చేయించ లేదు ఆయన మాట యెప్పుడును వినలేదు ఆయన తెచ్చిన సిపార్సులు చేయలేదు ప్రతి దినము ఆయనకు వ్యతిరేకమే చేసెను దివాననిన నాయనికి కోపము కూడాను జీతము మాత్ర మూరకే యిచ్చుచుండెను నాయడు వృద్ధుడైన పదేండ్లలో కోటలో చాల మార్పులు జరిగెను వృక్షములు కొన్ని పడిపోయెను అడవి జంతువులు కొన్ని చనిపోయెను చివరకు కోట సగమునకు సగమయ్యెను

ఈ స్థితిలో కోట రంగారావుగారి చేతిలోనికి వచ్చెను కృష్ణమనాయడుగారు పోవుటకు శిస్తులో లక్ష రూపాయలు బకాయిపడి యుండెను రావుగారు దివానుని పిలిచి బకాయి ప్రతిపైసయు వసూలు చేయవలయునని చెప్పెను రెండు నెలలలో ఒక వేయి జప్తులు జరిగెను ప్రజలు ఘోషించి పోయిరి రాజా మునుపటివలె కాదు మంచినిక్కచ్చి మనిషి అని ప్రజలందరు చెప్పుకొనిరి

జమిందారీ శిస్తు గవర్నమెంటు శిస్తువలె వసూలు కాజొచ్చెను రంగారావుగారు హరిహరనాథరావు గారిని తొలగించి నాగేశ్వరరావు గారను నొకాయనను దివానుగా నియమించిరి ఈ నాగేశ్వరరావుగారు కాపు జమిందారుగారికి సహాధ్యాయులు నాగేశ్వరరావు గారికి నెలకు నాలుగు వందల రూపాయలు వేతనము

నాగేశ్వరరావు గుడివాడసీమ వాడు సుబ్బన్న పేటలో ఆయన ఎవరో ఎవరు ఎఱుగరు ఉద్యోగమైన తరువాత దివానుగారు బెజవాద వద్ద రైలుదిగి, మోటారుమీద సుబ్బన్న పేటకు వచ్చు చుండెను పేటకు దగ్గర జమిందారీ బీడులలో పుల్ల లేఱుకొనువారి నందఱను పట్టి జరిమానాలు వేసెను

ఈ వార్త పరగణా అంతయు వ్యాపించెను క్రొత్త దివాను రాజాగారికన్న చండ ప్రచండుడు ఒడళ్ళు దగ్గర పెట్టుక మనవలె నని సర్వజనులకు

తెలిసి పోయెను దివానుగారు కోటలోని ఉద్యోగుల నందఱిని పరిశీలించెను అనవసరమైన వారి నందఱను తొలగించెను కోటలో అఱువది మంది గుమాస్తా లుండిరి వారిలో పాతిక మందినుంచి, మిగిలిన వారిని విడుదల చేసెను ఇంచుమించుగా ఇరువది మంది కాసావాండ్రను కూడ తొలగించెడి వాడే! కాని రాణివాసము నుండి అభ్యంతరములు వచ్చెను అడవి జంతువులు చాల చచ్చిపోయినవి కనుక అచ్చటనున్న పదిమంది సేవకులలో ఇద్దఱిని మాత్రమే ఉంచి మిగిలిన వారిని పంపి వేసెను ఈ రీతిగా పంపివేయ బడిన చిన్న ఉద్యోగస్థుల వలన నెలకు పదునేను వందలు ఆదా కనబడెను కోటలో నున్నపాతికమంది గుమాస్తాలును బ్రాహ్మణులే వారిలో పదునేనుమందిని తొలగించి ఆ ఉద్యోగములను బ్రాహ్మణేతరుల కొసంగెను

బీళ్లలో నుండి ఒక పుల్ల పోకుండ, అడవుల నుండి జనులేమియు ఎత్తుకొని పోకుండ కట్టు దిట్టములు చేసెను అడవుల మీద కొంద ఱుద్యోగ స్థుల నియమించి యెవరైన అడవుల నుండి ఏవైన తీసికొనిపోయి రేని పుల్లరి వసూలు చేయించెను కృష్ణమనాయడు పోయిన మూడు నెలలలో ఎక్కడి కక్కడికి వ్యవహారము శుభ్రమయ్యెను ప్రాత బాకీలు లక్ష రూపాయలు వసూలయ్యెను ఆ ధనముతో పట్టాభిషేకము జరుగవచ్చును

పట్టాభిషేకము వచ్చెను ఇంటివద్ద ప్రయత్నము లన్నియు దివానుగారే చేయుచుండిరి రంగారావు గారు నెలనాళ్ళయినది, పోయి చెన్నపురికి అచ్చట గవర్నరు మొదలయిన వారికి నజరానాలు పంపించుచు వారి దర్శనము చేయుచునుండెను వారును- యువకుడు, నూతనాభిప్రాయములు కలవాడు నయిన రంగారావుగారి కాలములో- రాజ్యము చక్కగా వృద్ధికి వచ్చునని ఆయనను మెచ్చుకొనిరి చెన్నపురిలో తక్కిన జమీందారు లనేకులుండిరి వారందఱితో కలసికొనుట, దేశ విషయములు విచారించుట మొదలగు ఉన్నతాశ యములతో రంగారావుగారు రాజ్యము బవిష్యత్తున వృద్ధిపొందుటకు తగిన మార్గము లప్పుడే అనుసరించ మొదలుపెట్టెను


వేయిపడగలు


రంగారావుగారికి పెదతల్లి కుమాళ్లిరువురు కలరు, మేనత్త కుమారు డొకడు పెదతల్లి కుమాళ్ళు రాధాకృష్ణయ్య గారును, రామేశ్వరము గారును, మేనత్త కుమారుని పేరు సర్వారాయడు గారు వీరి ముగ్గురికిని రంగారావుగారికిని చిన్నప్పటి నుండియు చెలిమి కృష్ణమనాయడు బ్రతికి ఉన్నన్ని నాళ్ళు వీరెవరికిని రాజ్య వ్యవహారములతో పాల్గొన వీలు లేకపోయినది ఇప్పుడు వీరే సర్వాధికారులు రంగారావుగారు చెన్న నగరములోననే నివాసము ఇంటి వద్ద వ్యవహారములు, వీరు ముగ్గురు, దివానుగారు చూచునది, సర్వారాయడు గారిది పెత్తనము పట్టాభిషేకమునకు ప్రయత్నములు విశేషముగా సాగెను వచ్చిన జనులు నివసించుటకు, భోజనములు చేయుటకు పందిళ్ళు వేయించిరి పదివేల రూపాయలు పెట్టి పంపులు పెట్టించి 'పట్టాభిషేక నగర' మంతయు కుళాయీలు నిర్మించిరి పదివేలు పెట్టి ఎలక్ట్రిసిటీ ప్లాంటు తెప్పించి అమర్చిరి ఆహ్వానముల కాగితము లచ్చువేయుటకే రెండువేల రూపాయ లయ్యెను జనము బెజవాడ నుండి సుబ్బన్న పేటకు రానుపోను, పది క్రొత్త బస్సులు కొనిరి వెయ్యి షెల్ పెట్రోలు డబ్బాలు కొని, సగము సుబ్బన్న పేటలోను, సగము బెజవాడలోను నిలువ చేసిరి దేశములోనున్నపెద్ద పెద్ద కవుల కందఱికు ఆహ్వానములు వెళ్ళెను తక్కిన కవు లాహ్వానము లేకయే వత్తురుగదా! దేశములో పేరుపడిన నాటక సమాజముల చేత నాటకము లాడించుట కూడ కార్యక్రమములో ముద్రింప బడెను తెలుగు దేశపు గాయకు లెవరు చెప్పుకోదగినవారు లేరు, కనుక అరవదేశపు వారివి నాలుగు పెద్ద సంగీత సభ లేర్పాటు చేయబడెను గ్రాండ్ ఇండియన్ సర్కసు వారిచే రెండు ప్రదర్శనము లేర్పాటు చేయబడెను విజయనగరము నుండి గొప్ప మ్యాజిక్ చేయు ప్రొఫెసరు గారిని పిలిపించిరి


రంగారావుగారి రెండవ మేనత్త నాగమ్మగారు ఆమె బాల వితంతువు ఏబది యేండ్లది ఆమె చిన్నప్పటి నుండియు సుబ్బన్నపేట కోటలోనే పెరిగెను అందేయుండెను కృష్ణమనాయని దగ్గఱ ఆమె మాటయు కొంత సాగుచుండెను ఆమె చిన్నతన మంతయు హరప్పనాయడు గారి రోజులలో గడచుటచేత, ఆమెకు నాటకములన్న వీధి నాటకములేనాటకములు, పగటి వేషాలవారే విద్యావంతులు, తోలు బొమ్మలే చూడదగినవి ఆమె సర్వారాయడుగారి నడిగెను కూచిపూడి వారిని పిలిపించుచున్నారా? అని ఆయన నవ్వి 'కూచిపూడివారు మోటమ్మా! బెజవాడ నుంచి, గుంటూరునుంచి గొప్ప నటకులు వచ్చుచున్నారు' అనెను నాగమ్మగారు పెదవి విఱిచెను ఇతర గ్రామముల నుండి పది జోగము మేళములు రప్పింప బడెను, ఊరిలో నున్న మేళమును పిలువలేదు ఊరిలో మేళమునకు రత్నగిరి నాయకురాలు ఆమెకు కూచిపూడి వారు విద్యా గురువులు భామకలాపము చెప్పుటలో, బరతములో, క్షేత్రయ్య పదములు అధ్యాత్మ రామాయణ కీర్తనలు పాడి అభినయించుటలో, ఆమె పేరు మ్రోసెను స్పష్టమైన ఉచ్చారణ, బావాబిరామమైన అబినయము రత్నగిరి సొమ్ము కష్టపడి చెప్పుకొన్న చదువు పిలువక పోయినను సరే, వారి ఉప్పు తిన్నాము కనుక ఆ వేళకు మేళము కట్టుటయే అని రత్నగిరి నిర్ణయించి తక్కినవారిని సజ్జీకరించెను

రామేశ్వరశాస్త్రి ఉంపుడుకత్తె అయినప్పటి నుండి రత్నగిరి మేళములు మానివేసెను శాస్త్రి ఆమె నైదేండ్లు మాత్రమే తన యొద్దికలో నుంచుకొనెను తరువాత ఆమెను వదలి వేసెను ఆమెయు ఆ తఱువాత వృత్తి పరిత్యజించి శాస్త్రిగా రిచ్చిన ఆస్తి మీదనే బ్రతుకు చుండెను రత్నగిరి మేళము కట్టుట దేవదాసి కిష్టము లేదు దేవదాసి పసిపిల్ల రత్నగిరి దానిమాట త్రోసివేసెను పట్టాబిషేకము నాలుగు దినము లున్నదనగా చెన్నపురి నుండి రంగారావుగా రరుదెంచిరి

నాయడు చనిపోయినప్పటి నుండి లక్ష్మణస్వామి సరిగా రావియాకులు మేయదు నీరు త్రాగదు






ఐటెక్స్
శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు
ఐటెక్స్ కాటుక మీ కళ్లను దోషమేమి
చేరనీయక చల్లగా కాపాడుతుంది.
ఐటెక్స్ 48 సంవత్సరములుగ మీ
నమ్మకానికి పాత్రమైన ఉన్నతమైన చిహ్నం.
EYETEX
REGD
Eyetex
అరవింద్ లాబొరేటరీస్ మద్రాసు 600 033

గజ్జిలో చుట్టి నల్లమం దిచ్చినచో తొండముసాచి గ్రహించదు రావి చెట్టుక్రింద నిలుచుండి తపస్సు చేయును మావటీడు దివానుగారితో చెప్పెను ఆయన పని తొందరలో వినిపించుకొన లేదు లక్ష్మణస్వామికి ఎనుబదేండ్లు మిక్కిలి వృద్ధమైన జంతువు అన్నాళ్ళు బ్రతికిన యేనుగే లేదు రంగారావుగారు చెన్నపురి నుండి వత్తురన్న రోజున లక్ష్మణస్వామి నీరు త్రాగి మేత తిని దొడ్డి అంతయు పరవళ్ళు త్రొక్కెను మావటీడు స్వామి మార్గము లిటుగినవాడు హౌదా తెచ్చి స్వామిపై వటుచి ప్రభువు మార్గమున క్రోశము దూరము పోయి ఎదురు కాచెను దివానుగారు గాని పెత్తనదారులు గాని ఎందుకని అడుగలేదు మావటీడు చెప్పలేదు దారిలో ఒక జామెదురు చూచిన తరువాత దూరము నుండి జమీందారుగారి కారెదురు వచ్చు చుండెను కారు కూసెను లక్ష్మణస్వామి దారి తొలగలేదు వృద్ధమైన లక్ష్మణస్వామి యొడలు ముడుతలు పడెను కృష్ణమనాయని పట్టపు టేనుగు నేడు చిక్కి శల్యమయ్యెను కాని దాని చూపునందు తీవి పోలేదు చివరకు జమీందారుగారు కారు ఆపించిరి మావటివాని నదలించిరి వాడు దొరా! ఏనుగు కదులుట లేదు నాలుగు నెలల నుండి మేత తినని స్వామి యీనాడు తిన్నాడు దొడ్డి అంతయు పరవళ్ళు త్రొక్కినాడు ఈనాడు హౌదా ఎత్తనిచో స్వామికి పిచ్చి ఎక్కునని తెలియును అందుచేత హౌదాయిత్తి ప్రభువునకు ఎదురు తెచ్చితిని

విశ్వనాథ పాఠం

పేచీ = కుస్తీ పట్టు

నారసము = బాణము

ఆహరించదు = తీసుకొనదు

సజ్జీకరించెను = సిద్ధము చేసెను

పుల్లరి = అడవులలో కట్టెలేరుకొనుట మీద వేసే పన్ను


వైనతేయుడు = గరుత్మంతుడు

వేయిపడగలు

అనెను ప్రభువు చిఱ్ఱు బుస్సులాడి కారును తొలగించి తోలుకొని పోయెను

పగదీఱినదన్న పాపఱేడు ప్రక్కలొరయుచు నాసారంధ్రము నెక్కి మెదడులో పీఠము పెట్టగా- శ్రీ కాళహస్తీశ్వరుడు మల్లికార్జున దేవుని మహాభక్తుడు త్రేతాద్వాపరసంధి నాటి గజరాజ- బాధచే పెట్టిన ఘీంకారము వంటి హృదయ విదారక మైన ఘీంకృతి వెనుక నుండి పటా పటాలుమని మిన్నులు విఱిగి పగిలి నేల బడిన ప్రళయ మేఘగర్జా నినాదమువలె విన వచ్చెను వెనుక అద్దములో నుండి రాజు వెనుదిరిగి చూచెను ఆహారార్థము కశ్యపునిచే అనుమతి గొన్న వైనతేయునిచే అతిరంహఃస్ఫూర్తిచే నఖాగ్రముల నొడిసి పట్టు కొనబడిన గజకచ్ఛపముల యందలి గజమువలె లక్ష్మణస్వామి మహాబాధాసహ్యమైన శరీరము నందు మెలికలు తిరిగిపోవు చుండెను మావటివాడు క్రిందబడి లేచి సమీప తరుసన్నిధికి పోయెను మోటారు వాయు వేగముతో పోయెను స్వామి బాట ప్రక్క పడి ప్రాణములు వదలెను రాజుబాటనే గాదు రాజకీయుల బాటకూడ నద్భగించ నెంచలేదు పాపము! మావటీడు ఏబదియేండ్లు తన ప్రాణబంధువును వీడలేక తన్మృతకళేబరము మీద పడి ప్రొద్దుకుంకు వఱకు విలపించెను ప్రొద్దు కుంకిన తరువాత హౌదా త్రాళ్ళూడ దీసి అంకుశము చేతగొని పెద్దకుమారుని దహన సంస్కారము చేసి యింటికి తిరిగివచ్చు తండ్రివలె కోటకు తిరిగి వచ్చెను ఏనుగు చావు శుభసూచకము కాదని ముసలమ్మ లనిరి ముసలమ్మలిట్లే చత్తురని నూతనులనిరి మఱునాడు హౌదా కోటకు తెప్పించిరి బాటకు దూరముగా జరీబులో స్వామిని పాతి పెట్టించిరి మావటి వాడానాడే మంచము పట్టెను ఈ మహోత్సవములో మావటివాని సంగతి ఎవరు కనుగొనిరి? వానికి విపరీతమైన జ్వరము వచ్చి జ్వరములో స్వామి తన్ను తొండముతో లాగుచున్నట్లు దంతములతో పొడుచు చున్నట్లు కలలు కని కని మూడవనాడు చనిపోయెను

(ఇంకావుంది)





గోద్రెజ్
క్రొత్త
మేగా
నీలి డిటర్జెంట్ బిళ్ల
ఎ.ఓ.ఎస్.*కల్గినది
ఎంత అద్భుతమైన ఉతుకు!
భారతదేశపు ప్రముఖ అధికార-రక్షకురాలు రజని ఇప్పుడు ఉపయోగించేది కేవలం మేగా.
MEGA
NEW GENERATION DETERGENT CAKE WITH AOS FOR SUPERIOR CLEANING ACTION
Mudra: B:GS 4223 TEL
*ఎ.ఓ.ఎస్ – మరింత నురుగు, మరింత శుభ్రపరిచే శక్తి ఇచ్చే ఒక అద్భుత దినుసు.

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు

నిరాశ కలుగు తున్నది!


మాకు ఒకఅమ్మాయి 4, 5 ఏండ్ల వయసప్పటినుంచి తెలుసు ఆ పిల్లను ఆ తల్లి తిండిపెట్టలేక ఒక ధనికుల యింట్లో పనికి పెట్టింది వాళ్ళు పెద్ద వాళ్ళు చేయలేని పనులు కూడా ఆ పిల్లతో చేయించేవారు పిండి దంచటం, పప్పు రుబ్బటం, మిరపకాయలు తొడిమలు తీయటం, కారాలు కొట్టటం, బజారునుండి మోయలేని సామానులు తెప్పించడం లాంటి పనులు ఎన్నో చేయించేవారు కేవలం తిండి పెడుతున్నామనే దీమాతో ఆ తిండి కూడ కడుపునిండా కాదు లెక్కగా జీతం కూడా లేదు వాళ్ళింట్లో టిఫిన్ తెప్పించుకుంటే అందరూ తలా ఒక ముక్క కుక్కకు వేసినట్లు పెట్టేవారు పనిచేయకపోతే చావగొట్టేవారు ఆ పిల్ల తల్లితో పనిచేయలేదని పితూరి చెపితే, కొట్టి చేయించుకోండి భయంవస్తుంది అనేది ఆ తల్లి. యజమానులకు మరీ లోకువకదా? అలాగే చేసేవారు. చుట్టుపక్కలవాళ్ళు ఏదైనా అడిగితే మీకెందుకు అని ఆ ధనికుల సమాధానాలు ఆ పనిపిల్ల విసిగిపోయి నదిలో ఆత్మహత్య చేసుకుందామని ప్రయత్నంచేస్తే, ఆ దనికులు ఆ పిల్లను ఈడ్చుకొచ్చి మీ పిల్ల మాకొద్దు మమ్ములను కోర్టుకు ఈడుస్తుంది అని తల్లికి అప్పచెప్పి నారు ఆపిల్లపేరు మల్లి అంటే మల్లమ్మ మల్లి అంత చిన్నతనంలోనే ఆత్మహత్యకు పూనుకుందంటే ఎవరు కారకులు? 1 పేదరికం, 2 ఆ తల్లి అసహాయత అదీకాక ఆతల్లికి కాన్పురు, తండ్రి లేకపోవడం, నా అనేవాళ్ళు ఎవరూ ఆదుకోకపోవడం కాస్త డబ్బువుంటే 4, 5 ఏండ్ల పిల్లలను పనిచేయిస్తారా? 4, 5 ఏండ్లకు తమ బట్టలు తాము తొడుక్కోవటంకూడా రాదు భోజనం కూడా తల్లిగాని, మామ్మగాని నోట్లోపెట్టాలి. అలాంటిది ఆ మల్లితో అలాంటి పనులు ఎలా చేయించుకొనేవారోమరి. ఒకరింట్లో అయితే మెట్లమీద దొర్లించి ఆపిల్ల ఏడుస్తే నవ్వేవారట ఆ మల్లి తరువాత చాలచాల చోట్ల పనిచేసింది.

బిన్నభిన్న మనసులుగలవారి ఇండ్లలో పనిచేసింది ఆ పిల్ల మనసు రాయి కంటే మోటుగా యజమానులతో దెబ్బలు తిని శరీరం కూడా రాయికంటే బలంగా తయారయిపోయింది. చెదురుమదురుగా యజమానులు మంచివాళ్ళు వున్నా ఆ మంచితనాన్ని అర్థం చేసుకునే మనసుపోయి మొండితనంగా తయారయింది చేతికి డబ్బు అందక కొన్నిచోట్ల దొంగతనం కూడా చేసి చావుదెబ్బలు తిన్నది కొన్ని రోజులకు తల్లి రోగంతో చనిపోయింది ఆ తల్లి చనిపోయాక మల్లికి దూరపు బంధువులు మల్లిని మంచిచేసుకుని వయసులో వున్న మల్లిని వ్యబిచార కంపెనీకి అమ్మ ప్రయత్నించారు అది తెలిసిన మల్లి పారిపోయి తనకు



తెలిసినవారి యింట బ్రతిమాలి పనికి కుదిరింది. ఇప్పుడూ ఆ మల్లిని చూస్తూవుంటాము. మొండిగా, ఈలలువేసే రౌడీగా ధైర్యంగా ఎవరినీ లెక్కచేయని స్థితిలో రేపటి రోజు అని ఆలోచించకుండా బ్రతుకుతోంది ఆ మల్లికి ఆ స్థితి ఎందుకు వచ్చింది? మూడు వంతులు సంఘం తరువాత ఆ తల్లి నిరక్ష్యరాస్యత అందరూ మల్లితో పనులు చేయించుకోవాలనే చూస్తారు గాని దాని బవిష్యత్తుని తీర్చిదిద్దాలనే దృష్టి ఎవరికీ కనిపించదు దానిని బాగుచేయాలని ఎవరైనా ప్రయత్నించినా అది నమ్మదు ఇప్పుడు అది బగవంతుడు వచ్చి చెప్పినా మారే ప్రసక్తి లేదంటుంది నా కిదే బాగుంది నాకు నచ్చినచోట పనిచేస్తాను, లేకపోతే మానేస్తాను నన్ననేవాళ్ళు లేరు నా జీవితం యిలాగే వెళ్ళిపోతుంది 18 ఏండ్ల మల్లి హాయిగా నవ్వుతూ స్వార్థపరులైన ప్రజలు చేస్తున్న దుర్మార్గం ఎప్పుడు అంతరిస్తుంది? ఆ పరమేశ్వరుడు దిగిరావాలి మంచి తనాన్ని చేతకానితనంగా ఊహించే ఈ లోకం మారడం కల్ల అని నా ఉద్దేశం మల్లిగురించి ఇంత రాశారు, మరి మీరు ఆ అమ్మాయిని ఏంచూశారు? అని మీరు నన్ను అడగవచ్చు ఆ మల్లిని బాగు చేయాలి దాన్ని ఒక మనిషిగా తీర్చి దిద్దాలని ప్రయత్నించినదానితో నేనూ ఒకదాన్ని కాని నా శక్తికి మించిన పని అని నిరాశపుట్టి ఆ ప్రయత్నం మాను కున్నాను

—ఎన్.వనజా గుప్త,
రాజమండ్రి




* * *

బాలలశారీరక మానసిక అభివృద్ధికి తోడ్పడాలి!

నేటి బాలలు భావి నేతలు, మాతలు మన బాలల యోగక్షేమాలపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది కావున వారి శారీరక, మానసిక అభివృద్ధికి తగిన అవకాశాలు కల్పించ వలసిన బాధ్యత పెద్దలది

కుటుంబం పిల్లలకు క్రమశిక్షణ గరిపే మొదటి సామాజిక సంస్థ కొందరు తలిదండ్రులు తప్ప త్రాగడం, పేకాడటం వంటి వ్యసనాలకు మరియు దొంగతనం, జేబులు కత్తిరించడం మొదలగు హేయమైన పనులలో చేరుతున్నారు ఇట్టి వారి ప్రభావం వల్ల నేర మనస్తత్వం బాలల్లో ఏర్పడుతుంది చెడు స్నేహాలు, అశ్లీల సాహిత్యం, అంగాంగాలు ప్రదర్శించే చిత్రాలు కూడ బాలలను పెడదారి పట్టిస్తున్నాయి ఇట్టి పరిస్థితులలో సామాజిక శ్రేయస్సుకు వీరు భంగం కలిగించే అవకాశాలున్నవి హద్దు మీరి సంఘానికి చీడ పురుగులుగా మారిన 16 సంవత్సరాల లోపు బాలలకు ఉరిశిక్ష , జైలు శిక్ష విధించుటకు వీలుండదు ఇట్టి పరిస్థితులలో వీరిని సర్టిఫైడ్ పాఠశాలలు (16 సం లోపు వారికి), బోరస్టల్ పాఠశాలల (12 సం లోపు వారు)కు పంపి క్రమశిక్షణ గరప



వలసిన బాధ్యత తలిదండ్రులపై, ప్రభుత్వం పై ఉంది ఈ పాఠశాలల్లో వీరికి విద్యా వృత్తులు గూడ నేర్పి ప్రొబేషన్ పై వదలి, బయట గూడ అధికారులు వారి ప్రవర్తనను పరిశీలిస్తారు కావున ఇట్టి అవకాశాలను వాడుకో వలసిన అవసరం ప్రజలపై ఉంది తలి దండ్రుల ఆదర్శ వంతమైన జీవనం, వారు పిల్లల కొరకు తీసుకునే తగు జాగ్రత్తలు జాతి శ్రేయస్సుకు ఎంతో మేలు కూర్చు ననుటలో సందేహము లేదు

1948 కర్మాగారాల చట్టం ప్రకారం 14 సం లోపు పిల్లలను కర్మాగారా లలో, గనులలో, తోటలలో నియమించరాదు తక్కువ కూలికి వీరు లభిస్తున్నందున యజమా నులు వీరిని పనికి తీసుకుంటున్నారు అందువల్ల వీరు పిన్న వయసులోనే బలహీన పడటం, అంగవికలులు కావడం జరుగుచున్నది ఇది దేశానికి జరుగు గొప్పనష్టం కావున బాల కార్మిక చట్టాన్ని అమలులో పెట్టా లన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఇట గమనార్హమైంది

అక్షరాస్యతను పెంచడానికి ప్రభుత్వం నిర్బంధ ఉచిత విద్యను ప్రవేశ పెట్టింది మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలిచ్చినా గ్రామీ ణుల ఆర్థిక దుస్థితి వల్ల ఈ పథకం జయప్రదం కాలేదు కావున వృత్తి ప్రాధాన్యాన్నిచ్చే విద్యను పాఠశాల స్థాయిలో ఏర్పరచడం అవసరంగా ఉంది పోషకాహార లోపం వల్ల ముఖ్యంగ ఏ విటమిన్ లోపం వల్ల బాలలు చాలా మంది చూపును కోల్పోతున్నట్లు ఆరోగ్య సర్వేలు తెలుపుచున్నాయి కావున శారీరకంగా మానసికంగా ఎదగడానికి పోషక విలువలున్న ఆహారం అందించడం, విద్యగరపడం తలిదండ్రుల బాధ్యత కావున రేపటి పౌరులను తయారు చేయవలసిన బాధ్యత తలిదండ్రు లపై, ప్రభుత్వంపై, సమాజం పై అధారపడి ఉంది

-రేబల్లి వేంకటేశ్వర్లు,
హుస్నాబాద్ (కరీంనగర్)

* * *

ఒక్కసారి ఆలోచించరూ

"సార్! దీనస్వరం వినిపించి తలెత్తి చూశాను నా టేబిల్ ఎదురుగా ఓ పదేళ్ళ పాప, చినిగిన బట్టలతో మడ్డి మొహంతో చింపిరి జుట్టుతో- గుర్తు పట్టాను! మా అటెండర్ ఏడుకొండలి మొదటి భార్య కూతురు 'మా నాన్న ఉన్నాడండీ? కళ్ళు తుడుచుకుంటూ అడిగింది బుగ్గలు కందిపోయి వున్నాయి అక్కడక్కడ స్పష్టంగా వేలిగుర్తులు

లేదు పాపా సెలవుపెట్టాడు అని చెప్పాను ఏం చేయాలో తోచినట్టు లేదు అలానే ఓ ప్రక్కకు వెళ్ళి నిలబడింది


ఇంట్లో సవితి తల్లితో బాగా దెబ్బలు తిన్నప్పుడు ఏడుస్తూ బ్యాంకికి రావడం ఆ పాపకు మామూలే! పదేళ్ళ వయసులో వున్న ఆ పాప ఇంట్లో పాచి ఊడ్చి, అంట్లు తోమి, నీళ్ళు తోడాలి. తర్వాత సాయంత్రందాకా మిల్లులో బియ్యపు బొచ్చెలు అందించే వెట్టి చాకరీ చేయాలి. మళ్ళీ సాయంత్రం పాచి, నీళ్ళు, అంట్లు! పసి వయసు! గిన్నెలు కడగలేదని, పాచి సరిగా వూడవలేదని సవితి తల్లి దెబ్బలు!


రెండేళ్ళ పసితనంలోనే తల్లిని కోల్పోయిన ఆ చిన్నారి తండ్రి ఆదరణ, ప్రేమలకు కూడా దూరమే రెండో భార్య మాటే వేదం ఏడుకొండలికి రెండో భార్యకు కూడా ముగ్గురు పిల్లలు

ఏడుకొండలు ఆ పాపని స్కూలుకు పంపమన్నా పంపడు అనాద శరణా లయంలో నన్నా చేర్పమంటే చేర్పడు ఇంట్లో రెండో భార్యకు పని భార మవుతుందని, వచ్చే కూలి పోతుందని బాధట

చిన్నారులకు సరియైన బట్టలు వేసుకోవాలని, తోటి పిల్లల్తో సర్దాగా ఆడుకోవాలని కోరిక వుండదా? సాయంత్రాలు తల్లి దండ్రులతో కమ్మని కబుర్లు చెప్పాలని, వాళ్ళు చెప్పేకథలు వినాలని వుండదా? అవన్నీ ఇలాంటి చిన్నారుల విషయంలో కల్లలే!

మొన్నీ మధ్య ఓసారి ఆ పాప శివాలయం ఎదుట అడుక్కునే వారి మధ్య కూర్చుని అడుక్కోవడం చూసి ఆశ్చర్యపోయాను ఆపీసుకొచ్చి ఏడుకొండల్ని విషయం అడిగితే ముఖం చిన్న బుచ్చుకుని చెప్పాడు పరధ్యానంగా ఆ పాప మిల్లులో బొచ్చెలు అందిస్తుంటే మిషన్ పట్టా క్రింద పడి కాలు పచ్చడయిందట హాస్పిటల్‌లో కాలు సగానికి తీసేశారట





ఇన్నాళ్ళు వెట్టి చాకిరీతో మ్రగ్గిన ఆ చిన్నారి పాప అంగ వైకల్యంతో అడుక్కోవల్సిందేనా? ఏదైనా మార్గం చూపాల్సిన అవసరం పెద్దలకు లేదా?

పెద్దల ప్రేమ కరువై, తోటి పిల్లల హేళనకు గురై చదవాలనే ఆశల్ని చంపుకుని పసి వయసులో వెట్టి చాకిరీతో ఆ దీనులు మానసికంగా, శారీరకంగా ఎలా తయారవుతార' ఒక్కసారి ఆలోచించరూ?

–గోగిశెట్టి శివశంకరరావ్,
తెనాలి □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు

పూర్తి చిరునామా

పిన్ కోడ్

ప్రాణ రక్షణ ఎంత ఖరీదు!



అంగరక్షకుల నియామకానికి 10 లక్షల మార్కులు... అవసరమైన సాధన సంపత్తికి మరెంతో ఖర్చు అదనం!

ప్రపంచ వ్యాప్తంగా దౌర్జన్య వాదం విచ్చల విడిగా చెలరేగుతున్నది అభివృద్ధి చెందిన దేశాలు, వర్ధమాన దేశాలు ఏ తేడా లేకుండా ఈ టెర్రరిజం తాకిడికి గురవుతున్నాయి పశ్చిమ జర్మనీలో కొనసాగుతున్న భయ భీతావహం గురించి, దాని నుంచి రక్షణ పొందడానికి అవుతున్న వ్యయం గురించి పరిశీలిస్తే అనేక ఆసక్తికరమైనటువంటి విషయాలు బయట పడతాయి ఇటీవల ది జర్మన్ ట్రిబ్యూన్‌లో ఉల్ఫ్ గాంగ్ హాఫ్‌మన్ తమ వ్యాసంలో వాటిని వివరించారు

జర్మనీలో భద్రతా శాఖ అధికారులు తయారు చేసిన జాబితా ప్రకారం మొత్తం మీద 150 మంది వ్యక్తుల ప్రాణాలకు నిత్యం ప్రమాదం ఉన్నది వీళ్ళలో రాజకీయ వాదులు, సైనిక- పారిశ్రామిక సంస్థలలోని సైనికాధికారులు, ఉన్నతాధికారులు ఉన్నారు

అమెరికాలో భద్రతా సాధనాల అమ్మకాలు, భద్రతా నిపుణుల నియామకాలు గత కొద్ది సంవత్సరాలుగా సాలీనా 40 శాతం చొప్పున పెరుగుతున్నాయి పశ్చిమ జర్మనీలో ఈ సంఖ్య ఐదు లేక ఆరు శాతం మాత్రమే ఉన్నది పశ్చిమ జర్మనీలో భద్రతా సాధనాల వాడకం 70వ దశకం నుంచే విజృంభించింది భద్రతా సాధనాలను తయారు చేసే పరిశ్రమ లావాదేవీలు 1970లో 31 కోట్ల 50 లక్షల మార్కులుండగా 1980 నాటికి 150 కోట్ల మార్కులకు చేరింది ఇప్పుడు కొంచెం అటూ ఇటూగా ఈ సంఖ్యే నిలిచి ఉంది భద్రతా సాధనాలు తయారు చేసే కర్మాగారాలు మొత్తం 620 ఉన్నాయి వాటిలో 40,000 మంది పూర్తి కాలపు ఉద్యోగులు, 20,000 మంది తాత్కాలిక ఉద్యోగులు ఉన్నారు

భయోత్పాతానికి వ్యతిరేకంగా భద్రతా చర్యలు చేపట్టాలంటే నిపుణులు అవసరమవుతారు పరిశ్రమలపై ఎక్కు పెట్టబడిన భయోత్పాతాన్ని ఎదుర్కొనేందుకు దేశంలోని వాణిజ్య, పారిశ్రామిక, యాజమాన్య వర్గాలకు చెందిన మూడు సంస్థలు ఆర్థిక వనరులు సమకూరుస్తున్నాయి 950 సభ్య సంస్థలుగల వ్యాపార భద్రతా సమాఖ్య భద్రతా విషయాలపై శిక్షణనిచ్చి నిపుణులను తయారు చేస్తున్నది


కార్యకలాపాల గురించి రహస్యంగా ఉంచడం ప్రధాన కర్తవ్యంగా ఉన్న ఈ రంగంలో ఫిర్యాదులు, ఈర్ష్యాసూయలు సహజమే అందు వల్లనే దేశంలోని భద్రతా సంస్థలన్నిటి మధ్య తీవ్రమైన ఆరోపణలు, వివాదాలు చెలరేగుతుంటాయి మరో వైపు నుంచి పరిశ్రమల రంగం చేసుకుంటున్న భద్రతా ఏర్పాట్లను ప్రభుత్వ భద్రతా శాఖ తీవ్రంగా అభిశంసిస్తున్నది.

ఈ వాద వివాదాలు అలా ఉంచి, భద్రతా సాధనాల విషయంలో వస్తున్న మరొక ఇబ్బంది, వాటికి గల విపరీతమైన ధరలు, ఎన్ని రాయితీలు పొందినప్పటికీ ఒక్క వ్యక్తికి సాయుధ వాహనాన్ని సమకూర్చాలంటే పది లక్షల మార్కులు ఖర్చవుతుంది అట్లాగే వ్యాపారస్తులకు రాత్రింబవళ్ళు రక్షణ కల్పించాలంటే ముగ్గురు అంగ రక్షకులు, వారికి అవసరమయ్యే సాధనాలు కలుపుకుంటే సంవత్సరానికి పది లక్షల మార్కులు ఖర్చవుతుంది. భవనాల భద్రత కోసమైతే భవన నిర్మాణ వ్యయంలో ఆరు నుంచ 11 శాతం మొత్తం ప్రతి సంవత్సరమూ ఖర్చు పెట్టాల్సి ఉంటుంది

ఈ ఖర్చంతా వ్యర్థం కాదని, భీమా సొమ్ము వంటిదని భద్రతా వ్యవహారాల నిపుణుడు బెర్నార్డ్ గీబెన్ అంటున్నారు. ఆయన ఎందరో ప్రముఖులకు భద్రత విషయమై సలహాదారుగా పని చేశారు అనేక మంది రాజులను, రాజకీయ నేతలను, ముఖ్యమైనటువంటి వ్యక్తులను ఆయన కాపాడారు చాలా ఎక్కువ సాధనాలు, సాంకేతిక విధానాలు అవసరం లేదని, అటువంటి బైటికి కనబడే, స్థిరమైన సాధనాల వల్ల భద్రత కోరుకుంటున్న వ్యక్తి మరింత ఆందోళనకు గురయ్యే అవకాశమే ఉందని ఆయన అంటారు

సర్వ సాధారణంగా 'ప్రాణమెంత చవకయిపోయింది' అనడం 'మనం వింటూ ఉంటాం కాని పశ్చిమ జర్మనీ విశేషాలు చదివిన తర్వాత 'మానవ ప్రాణాన్ని రక్షించుకోవడం ఎంత ఖరీదయిన పని!' అనుకోవాలేమో!

–ఎన్వీ



పూర్తి వివరాలకై మీకు దగ్గరలోని న్యూ ఇండియా కార్యాలయానికి విచ్చేయండి.
లేదా ఏజెంటును కలవండి.

న్యూ ఇండియా ఎష్యురెన్స్

నష్టాలలో మీకు నమ్మకమైన ఆధారం — భీమా!

(జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ)

సీరియల్

ప్రత్యూష పవనాలు

డా. భవానీ కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

కారు దిగి ఇద్దరూ గబగబా లోపలికి పరుగెత్తారు

'జూనియర్ చిన్ని, మున్నీలని చూడడానికి సీనియర్ చిన్ని, మున్నీలు వచ్చారు అమ్మా, పక్కకి తప్పుకో". సంతోషంతో హడావిడి చేసేసాడు ప్రహ్లాద్.

వత్సల తలదగ్గర కూర్చుని "వదినా, నీ ఒంట్లో ఎలా ఉంది!" అలసటగా, నీరసంగా కనిపిస్తున్న వదినగారి ముఖంలోకి చూస్తూ ప్రేమగా అడిగింది ప్రత్యూష.

"బాగానే ఉందమ్మా". చెప్పలేనంత తృప్తిగా, గర్వంగా ఉందామెకి ఆమె కళ్ళు వింత కాంతితో తళుక్కుమంటున్నాయి.

"ఆ గడుగ్గాయిలిద్దరూ నిన్ను బాగా అవస్థ పెట్టేసినట్టున్నారు. నువ్వు ఇక్కడికి వచ్చి రెండు గంటలైనా కాలేదు.. ఈ కాసేపటికే ఎలా అయిపోయావో?" అంది చెదరిన ముంగుర్లని సవరిస్తూ

"లేదులే. ఈ అత్తలాగే వాళ్ళు గంగిగోవులు కాబోలు. నన్నాట్టే శ్రమపెట్టలేదు" అంది. ప్రత్యూష చేతిని పట్టుకుని తన చెంపకి నొక్కుకుంటూ.

నవ్వింది ప్రత్యూష.

ప్రఫుల్ల ధోరణి వేరు. పసి పిల్లలిద్దరినీ ఎత్తుకుని నఖశిఖ పర్యంతం పరిశీలిస్తూ వర్ణిస్తోంది

'జాగ్రత్తమ్మా, పడేస్తావు, గట్టిగా పట్టుకో" పసిపిల్లల్ని సరిగా ఎత్తుకోలేక పడేస్తుందేమోనని మాలతీదేవి కంగారు

'ఫరవాలేదులేమ్మా ఆ యిద్దరిలో ఎవరికి తన పోలికలు వచ్చాయో చూసుకుంటోంది చూసుకోనీ" అన్నాడు ప్రహ్లాద్ చెల్లెలి వైపు చూసి నవ్వుతూ.

"అదేంకాదులే.అసలు ఎవరి పోలికలు వచ్చాయో అని చూస్తున్నాను. ఒరే అన్నయ్యా! ఈ కళ్ళు అచ్చం వదిన కళ్ళే. ఈ ముక్కు .. ఈ నోరు ... ఊహు .. ముక్కేమో నీ ముక్కు .. నోరు ...ఎవరి పోలికబ్బా' ఆ ... మన నాన్నగారి పోలిక ఇంటికెళ్ళాక జాగ్రత్తగా నాన్నగారి ఫోటో చూడు. నీకే తెలుస్తుంది. అచ్చంగా నాన్నగారి నోరు లాగే వుంది. ఈ ముఖం కూడా వదిన ముఖంలాగే గుండ్రంగా, అందంగా ఉంది. అసలు ..."

"చాల్లేవే. ఇంకా బొడ్డూడని పిల్లలకి పోలికలు ఏం తెలుస్తాయని ఆ వర్ణనలు" అంది మాలతీదేవి వారింపుగా.

"మనవరాళ్ళకి దిష్టి తగులుతుందని అమ్మ భయం"నవ్వింది ప్రఫుల్ల.

"చాల్లే! నోర్ముయ్!" కసిరింది ప్రత్యూష.

"అసలుకంటే వడ్డీ ముద్దు కదా చిన్నీ" అంది వత్సల.

"నాకు అసలూ ముద్దే. వడ్డీ ముద్దే. అసలు లేనిది వడ్డీ ఎలా వస్తుందమ్మా? దేని దారి దానిదే". అంది మాలతీదేవి.

"వదినా! లక్కీ అంటే నీదే వదినా.ఒక్క దెబ్బకు రెండు పిట్టలన్నట్టు ఒకేసారి ఇద్దర్ని కనేశావు రెండుసార్లు శ్రమపడక్కర లేకుండా. కనీసం ఓ అరడజను మంది పిల్లల్ని అయినా కంటేగానీ, అమ్మకి తృప్తిగా ఉండదని ఆ భగవంతుడు ముందే గ్రహించేసినట్టున్నాడు. పాపం! ఆయనగారు నీమీద జాలిపడి తక్కువలో ఎక్కువ మోక్షం ప్రసాదించి నిన్ను కరుణిస్తున్నాడు. ఆ గ్రేట్ గాడ్‌కి నువ్వెంత ఋణపడిపోతున్నావో?"

"అబ్బ! వెధవ్వాగుడు కట్టిపెట్టవే" విసుక్కుంది ప్రత్యూష.

"దాన్నలా విసుక్కోకమ్మా. దాని మూడ్ బాగుంటే ఊరుకుంటుంది. లేకపోతే ఒక సీను క్రియేట్ చేస్తుంది." అన్నాడు ప్రహ్లాద్, ప్రఫుల్ల వైపు చూసి నవ్వుతూ.

"ఆ! వేస్తుంది! వేస్తుంది! ఇంకోసారి అలాంటి వెర్రి వేషాలు వేస్తే ఛస్తే జన్మలో దానితో మాట్లాడనని ఇందాకే వార్నింగ్ ఇచ్చాను. ఆ విషయం గుర్తుంటే ఇంకోసారి అలా ప్రవర్తించదు ఈ జీవితంలో"

"అబ్బ! అలా గుడ్లురిమి చూడకేతల్లీ. ఇంకోసారి అలా చెయ్యనని చెప్పానుగా" అంది ప్రఫుల్ల బుంగమూతి పెట్టి.

"దట్స్ గుడ్' ఆ ఫోజు మార్చెయ్ ఇంతవరకూ ఇంట్లో అందరికంటే నువ్వే చిన్నదానివి కనుక అందరం గారం చేశాము. ఇప్పుడు ఆ ఛాన్సుని ఈ బంగారు తల్లులిద్దరూ కొట్టేశారు ఇంక నీ ఆటలు సాగవు" అంది తన ఒడిలో ఉన్న పాప తలమీది పట్టుకుచ్చులాంటి జుట్టుని మృదువుగా నిమురుతూ

"ఔరా! నాకే పోటీగా వస్తారా? ఎంత మాత్రం సహించబోను" బుగ్గలు బూరెల్లా పొంగించి లేని మీసాన్ని దువ్వింది ప్రఫుల్ల.

"బుజ్జీ! చిన్నత్తకి బోను కావాలట ఒక ఎలకల బోను తెచ్చిద్దామా?" పాప బుగ్గలు చిదిమి ముద్దుపెట్టుకుంది ప్రత్యూష.

"చూడమ్మా అక్క ఎలా అంటోందో" తల్లి పక్కన చేరింది ప్రఫుల్ల.

"చూస్తున్నానమ్మా. పెళ్ళిళ్ళు అయి మీరు అత్తవారిళ్ళకి వెళ్ళిపోతే ఈ చిలిపి అల్లరులు కరువై ఇల్లు చిన్నబోతుంది. నాకెలా తోస్తుందా అని బెంగపెట్టుకున్నాను. ఈ బంగారు తల్లులిద్దరూ తమ బోసి నవ్వులతో మన ఇంటిని నందనవనం చేస్తారు". అంది మాలతీదేవి పసిపిల్లలిద్దరినీ ఆప్యాయంగా చూస్తూ.

"మీకు తోచకపోవడంలేదు. అసలు క్షణం కూడా తీరిక ఉండదు ఈ మనవరాళ్ళిద్దరితో" అంది వత్సల నవ్వుతూ.

"ఈ అదృష్టం మాత్రం ఎంతమందికి దొరుకుతుందమ్మా? పసిపిల్లలు

జరిగిన కథ –7 : ప్రఫుల్ల అన్యమనస్కతకు కారణం కనిపెట్టాలని ప్రయత్నించిన ప్రత్యూషకు ప్రఫుల్ల – ధీరజ్‌ల ప్రేమ గురించి తెలుస్తుంది. ప్రహ్లాద్ స్నేహితుడు మనోజ్ తన తల్లిదండ్రుల అకృత్యం గురించి విచారిస్తాడు ప్రహ్లాద్ భార్య వత్సల ఆడ కవల శిశువుల్ని కంటుంది. ఇంట్లో ధైర్యంగా ప్రేమ విషయం చెప్పమని ప్రఫుల్లకు ప్రత్యూష సలహా ఇస్తుంది. ధీరజ్‌కు మరో ఉద్యోగం వచ్చే దాకా రహస్యంగా ఉంచాలనుకోవడం సమంజసం కాదని వివరిస్తుంది.

పారాడని ఇల్లొక ఇల్లా? పిల్లలు దైవ స్వరూపాలు ' అంది తన ఒడిలో ఉన్న పసిపాపని ప్రేమగా అక్కున చేర్చుకుంటూ

మీ నాన్నగారు, మీ తాతగారు కనుక ఉండి ఉంటే ఇప్పుడెంత సంతోషించేవారో!' అంటూంటే ఆమె స్వరం గాద్గదికమైంది కళ్లలో నీళ్ళు నిండుకున్నాయి

అమ్మా!" ఆదుర్దాగా వచ్చి తల్లి పక్కన కూర్చున్నాడు ప్రహ్లాద్

'నీలో నే తమ ప్రేమని, అనురాగాన్ని చూసుకోమని వాళ్ళు ఆ భగవంతుడిని



చేరుకున్నారు. నువ్వు సంతోషిస్తే నాన్నగారు, తాతగారు కూడా సంతోషించినట్లే నీ నోటితో వాళ్ళిద్దరూ ఆ లోకం నుంచి మమ్మల్ని దీవిస్తూ ఉంటారమ్మా 'నువ్వు తృప్తిగా, సంతోషంగా ఉంటే వారి ఆత్మలు శాంతిగా

ప్రత్యూష పవనాలు

ఉన్నట్లేనమ్మా" అన్నాడు తల్లి కళ్ళు తుడుస్తూ.

"అవును నాన్నా! బుద్ధిమంతులై, ప్రయోజకులైన మిమ్మల్ని చూసి సంతోషించి ఆ లోకం నుంచే మిమ్మల్ని చల్లగా చూస్తుంటారు. ఆ! ..: అన్నట్లు ఈ శుభవార్త మీ మావగారికి తెలియజేయ్యావా మరి?" మాట మార్చింది మాలతీదేవి.

"కాల్ బుక్ చేశానమ్మా".

"సరే! బారసాలనాటికైనా తప్పకుండా రమ్మని చెప్పు. వాళ్ళు ఎప్పుడు వస్తామంటే అప్పుడే చేసుకుందాము"

"అలాగేనమ్మా. వత్సా! ఇంకా ఏమైనా చెప్పమంటావా?" భార్యని అడిగాడు ప్రహ్లాద్.

"ఇంకేమున్నాయి! అత్తయ్య చెప్పారుగా - అలా చెప్పండి చాలు" అంది వత్సల.

"వత్సా! ఏమి నీ కోరిక" అని అడిగినప్పుడు ఏదో ఒకటి కోరేసుకోవాలి. ఛ! నీకసలు ఏమి తెలియదు వదినా" అంది ప్రఫుల్ల ముఖం చిట్లిస్తూ, అక్కడికి అన్నీ తనకే తెలిసినట్లుగా.

"నాలుగు కొబ్బరికాయలు కొట్టుకుని, కోరుకుని తింటూ కూర్చో. పెద్ద! నీకు తెలిసినట్లు" కసిరింది ప్రత్యూష.

"అబ్బా! అక్కా! నేనేం మాట్లాడినా అలా విసుక్కుంటావెందుకో? ఏదో సరదాకి అంటూంటాను అవన్నీ సీరియస్‌గా తీసుకుని చిరాకు పడ కూడదు చిట్టీ నవ్వేసింది ప్రఫుల్ల

"ఇప్పుడు అమ్మ, అన్నయ్య, వదినే కనుక స్పోర్టివ్‌గా తీసుకుంటారు రేపొద్దున అత్తారింటికి వెళ్లాక కూడా అలవాటు చొప్పున ఇలాగే మాట్లాడితే ఎల్లల్ని కనడమే గానీ మంచి చెడ్డా చెప్పుకోవడం, నేర్పుకోవడం తెలియదా అని అందరూ అమ్మని తిడతారు తెలుసా?"

"ఇదిగో అక్కా! అమ్మని ఎవరైనా పల్లెత్తు మాట అయినా అన్నారంటే వాళ్ళ నాలుక ఫట్. వాళ్ల తలకాయ కట్ చేసి ఫుట్‌బాల్ తన్నినట్లు తంతా హు! నా సంగతి నీకింకా పూర్తిగా తెలియదు పాపం! పసిదానివి కదా" ప్రఫుల్ల ముఖం చూసి వత్సల ప్రహ్లాద్‌లతో పాటు ప్రత్యూష కూడా నవ్వేసింది

"అంత పని చెయ్యొద్దుగానీ, నీ నాలికని నువ్వు అదుపులో పెట్టుకో చాలు "

"ఒ. కే! ఒ కే! అక్కయ్య మాట - ముత్యాల మూట . అది నేనెరుగనా!" అంటూ రాగం తీస్తూ ముందుకి వంగి తల్లి ఒడిలో ఉన్న పసిపాప లేత బుగ్గల్ని గట్టిగా ముద్దు పెట్టుకుంది గాఢమయిన ఆ ముద్దుని భరించలేక నిద్రపోతున్న పాప ఉలిక్కిపడి కెవ్వుమంది

* * * * * * * * *

పిల్లలిద్దరూ గుక్కపెట్టి ఏడుస్తుంటే కాళ్ళు చేతులు ఆడడంలేదు మాలతీదేవికి

"మల్లీ! త్వరగా పాలు పట్రావే" గట్టిగా అరిచింది ఒకళ్లని ఒడిలో పడుకోబెట్టుకుని సముదాయించడానికి ప్రయత్నిస్తూ

మల్లి పాల సీసాలు పట్టుకొచ్చింది హడావిడిపడూ

అవి అందుకొని ఇద్దరి నోళ్లకీ అందించింది

వాళ్ళు ఆవురావురుమంటూ గుటుకూ గుటుకూ తాగుతూంటే తృప్తిగా చూస్తూ "మల్లీ! వీళ్ళు నిద్ర లేచేవేళకి కాస్త ముందే సీసాలు వేడి నీళ్లతో కడిగి ఉంచుతూండవే ఎన్నిసార్లు చెప్పినా వాళ్ళు లేచాక అప్పుడు మొదలుపెడతావు చూడు పిచ్చి పిల్లలు ఎలా గుక్క పట్టి ఏడిచారో! ఒళ్లంతాకూడా ఎర్రగా కందిపోయింది ఆ ఫేను వెయ్యి కాస్త ఈ పాలు తాగడం అయ్యాక ఒళ్లంతా శుభ్రంగా తడి గుడ్డతో తుడిచి పౌడరు రాయి" అంది

"అలాగేనమ్మా"

ఇదిగో! ఈ పక్క గుడ్డలు తడిశాయి వేరే బట్టలు తీసుకొచ్చి ఒత్తుగా పక్క వెయ్యి

పక్క మార్చి తడి బట్టలు తీసుకుని బయటికి వెళ్లిపోయింది మల్లి

మరో నిముషంలోనే అమ్మగారూ! మీ కోసం ఎవరో వచ్చారండి అంటూ వచ్చింది

నాకోసం ఎవరొస్తారో? సరిగ్గాకనుక్కు న [illegible] కోసమో?

"ఏమోనండి మీ అమ్మగారున్నారా అన్నారండి

'సరే వస్తున్నాను పద పాల సీసాలు తాగడానికి అనువుగా అమర్చి బయటికి వచ్చింది

'ఎవరు కావాలమ్మా' అంటూ దగ్గరకు వెళ్లి ఆ వచ్చిందెవరో గ్రహించి బొమ్మలా నిలబడిపోయింది

"వదినా! నేను సావిత్రిని" అంటూ సోఫా మీద నుంచి లేచి మాలతీదేవి దగ్గరగా వచ్చింది సావిత్రి

"ఓహో ఆడపడుచుగారా! ఇంకా మేము గుర్తు ఉన్నామన్నమాట నా జన్మ ధన్యమైంది తనకి తెలియకుండానే వ్యంగ్య బాణం విసిరింది మాలతీదేవి

"చచ్చిన పాముని ఇంకా చంపుతావెందుకమ్మా వదినా?"

"చచ్చిన పాముని ఎన్ని కొట్టినా ఒకటే సావిత్రీ ప్రాణం పోయిన తరువాత అది కట్టెతో సమానం కనుక నొప్పి, బాధ ఏమీ తెలియవు దానికి నేను జీవచ్ఛవంలా బ్రతుకుతున్నాను నాకంటే నువ్వే ఎన్నోరెట్లు అదృష్ట వంతురాలివి సావిత్రీ"

"సూటీ పోటీ మాటలతో నన్నింకా చిత్రవధ చెయ్యకు వదినా

"హు! ఈ మాటలనే నువ్వు చిత్రవధ అనుకుంటూ నన్ను జాలిపడమంటున్నావు. ఆ రోజుల్లో నువ్వు, మీ చెల్లెళ్ళు, మీ అమ్మ అనే మాటలు తుప్పు పట్టిన మొండి బాకుల్లా నామనసుని కసి తీరా పొడిచాయి అప్పుడు అప్పుడు నామీద ఎవరు జాలి పడ్డారు సావిత్రీ?"

"నాన్న మాకంటే నిన్నే ఎక్కువగా అభిమానంగా చూశారు".

"అవును సావిత్రీ! ఇంత సేపు నిన్ను ఈ గుమ్మంలో నిలబడనిచ్చి నీతో మాట్లాడు తున్నానంటే నువ్వు దేముడులాంటి మావయ్యకి కూతురివి కావడం చేతనే

సరే ఇంక ఉపోద్ఘాతాలు, సంజాయిషీలు అనవసరం వచ్చిన పనేమిటో సూటిగా చెప్పు ' అంది సీరియస్‌గా

వదినా! ఈ ఊళ్ళో ఉన్నన్నాళ్ళు మా అబ్బాయిని కన్నతల్లిలా ఆదరించావట నాకున్నది ఒక్కగా నొక్క కొడుకు ఆడపిల్ల లెందరున్నా వంశాన్ని ఉద్ధరించేది కొడుకులే కదా! "

'సరే ఆ విషయాలన్నీ పక్కన పెట్టి అసలు విషయం ఏమిటో చెప్పు'

'వదినా! వాడిప్పుడు మీ అమ్మాయిని తప్ప మరో పిల్లని చచ్చినా పెళ్ళి చేసుకోడట ఈ ఊరు నుంచి వచ్చిన దగ్గర నుంచీ నిద్రాహారాలు మానే[illegible] ఉద్యోగానికి వెళ్ళడం మానేసి పిచ్చి వాడిలా తయారయ్యాడు మాకుటుంబానికి వాడే ఆధారం, వాడే మైనా అయితే మాయింటిల్లి పాదీ కట్టకట్టుకుని చావడం తప్ప మరో దారిలేదు వదినా! నా కొడుకు కోరితే పిల్లని ఇవ్వడానికి నిరాకరించినదెవరా అనుకుంటూ వచ్చాను నా అదృష్టం బాగుంది వాడు చెప్పిన ఇల్లు ఇదే ఆవ్యక్తివి నువ్వే నా కొడుక్కి ఏం లోటని? పైగా మేనత్త మేనమామ పిల్లలు మా అన్నయ్యే ఉంటే నేనింత సేపు బ్రతిమాలవలసి వచ్చేదా?" అంది కళ్ళు తుడుచుకుంటూ

సావిత్రీ! నీ కొడుకుని నెల్లాళ్ళు ఇంట్లో ఉంచుకుని నా బిడ్డలా ఆదరించానంటే వాడు నా కొడుక్కి ప్రాణ స్నేహితుడు కావడం చేతనే కానీ, మనోజ్ నీ కొడుకు అని తెలిసి ఉంటే నా గుమ్మంలో అడుగు కూడా పెట్ట నిచ్చేదాన్ని కాదు. నా కూతుర్ని నీ కొడుక్కి ఇచ్చి పెళ్ళి చెయ్యాలా? ఏమ్మా! మీ ఇంటి కోడలుగా వచ్చిన నన్ను మీ తల్లీ కూతుళ్ళు ఎలా చూశారో నువ్వు మరిచి పోయినా నేనీ జన్మలో మరిచి పోలేను సావిత్రీ తగిన వరుణ్ణి వెతికి నా కూతురికి పెళ్ళి చెయ్య లేక పోతే దాని పీక పిసికి ఎందులో నైనా పారేసి తృప్తి పడతాను గానీ, నా కంఠంలో ప్రాణం ఉండగా దాన్ని నీ ఇంటి కోడల్ని చెయ్యను. మీ అన్నయ్య బ్రతికి ఉంటే నీ కల్లబొల్లి కబుర్లు విని, నీ కన్నీళ్ళకి కరిగి పోయి సరే అనేవారు అనుకుంటున్నావుగానీ, నేనింకా నయం ఆయన అయితే నిన్ను బలవంతంగా బయటికి నెట్టి తలుపులు మూసేవారు ' ఆవేశాన్ని అణుచుకోలేక పోతోంది మాలతీదేవి

"అలా అంటే ఎలా వదినా? జరిగిన వేవో జరిగి పోయాయి మా వల్ల జరిగిన పొరపాట్లు అన్నీ మరచిపోయి ఈ పెళ్ళికి ఒప్పుకుంటే బాగుంటుంది ఎంతయినా మనం కావలసిన [illegible] నువ్వు తప్ప పుట్టింటి తరపు వాళ్ళు మాకింకెవరున్నారు? ఈ పెళ్ళి జరక్కపోతే విషం మింగి ఛస్తానని విషం కొనుక్కుని ఒళ్ళో పెట్టుకుని మరీ కూర్చున్నాడు వాడు నన్నిప్పుడు నువ్వే కాపాడాలి అదిగో, మీ అన్నయ్య గార్ని చూస్తున్నావుగా! యాక్సిడెంటులో రెండు కళ్ళూ పోయి మూల కూర్చున్నారు ఇప్పుడు మాకు వాడేదిక్కు' అంది అర్థింపుగా

మనుషులు ఎంత చిత్రంగా మారిపోతారు సావిత్రీ! అవసరం వస్తే ఒకరకంగా, అవసరం లేకపోతే మరో రకంగా మాట్లాడుతారు ఎటైనా తిరుగుతుంది నాలిక నిర్జీవంగా నవ్వి, సావిత్రీ! కళ్ళయినా తెరవని పసిబిడ్డని నీ తోడ బుట్టిన చెల్లెల్ని ఏ రోడ్డువారనో, అనాథాశ్రమంలోనో పారేయమని ఆనాడు అతి తేలిగ్గా సలహా ఇచ్చావే ఇప్పుడు అదే నోటితో నీ బిడ్డ ప్రాణం కోసం – సిగ్గు విడిచి నాముందు నిలబడి దీనాతి దీనంగా అర్థిస్తున్నావు ఏం? నీకొడుకేమైనా బంగారు కవచంతో పుట్టాడా? ఆ పిల్ల పుట్టక పోయిందా అలా? ముదనష్టపు పిల్ల అని, అది ఇంట్లో ఉంటే ఇంటికే అరిష్టమని నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడావు కానీ నా చిట్టి తల్లి ఈ ఇంట్లో కాదు మా గుండెల మీద పెరిగింది మాకు ఐశ్వర్యాన్ని తెచ్చి పెట్టింది నా బిడ్డలకేదో కీడు తగులు తుందని కూడా భయ పెట్టావు ఇప్పుడు నా బిడ్డలకి ఏం లోటు వచ్చింది? మహారాజ భోగంగా పెరిగారు, ప్రయోజకులయ్యారు నా బంగారు తల్లిని నాకంటే ఎక్కువగా– ప్రేమగా – గారంగా చూస్తున్నారు మీరు మనుషులు కాదు పచ్చి నెత్తురు తాగే కసాయి వాళ్ళు నీకు మనస్సులేదు ఆస్థానంలో ఒక పాషాణం ఉంది జాలి, దయ, కరుణ అభిమానం అంటే ఏమిటో అర్థం కూడా నీకు తెలియదు అలాంటి నీ కసాయి కొంపకి, అల్లారు ముద్దుగా పెంచుకున్న నా కూతుర్ని కోడలిగా పంపిస్తానా? నాకంఠంలో ప్రాణం ఉండగా అది జరగదు ఇక మీరు ' మాలతీదేవి మాట పూర్తికాక ముందే "అమ్మా– అంటూ పరుగెత్తుకొచ్చి ఆమెని చుట్టేసి, 'అమ్మా అమ్మా నేను నేను నీ కూతుర్ని కానా అమ్మా అంది భోరున ఏడుస్తూ ప్రఫుల్ల

మాలతీదేవి బిత్తర పోయింది గుండె గొంతులో నుంచి పైకి ఎగదన్ను కొస్తున్నట్లుగా ఉక్కిరి బిక్కిరి అయింది ఉద్వేగాన్ని బలవంతంగా అణుచుకుని, ప్రఫుల్లని తనకి అభిముఖంగా నిలబెట్టుకుని 'చిన్నీ! నేను. ...' నేను నిన్ను కనలేదు నిజమే కానీ . కానీ మీ అమ్మ కడుపులో నుంచి భూమ్మీద పడకుండానే నేను అందుకుని అక్కున చేర్చుకున్నాను. ఒక ప్రక్క నీకు, మరో పక్క అక్కకీ నా స్తన్యం తాగించి ఇద్దర్నీ నా కంటి పాపల్లా చూసుకున్నాను మీ నాన్న గారు బ్రతికి ఉన్నంత కాలం అక్కనీ, అన్నయ్యనీ చెరో పక్కా కూర్చో బెట్టుకుని, నిన్ను తన . తన గుండెల మీద కూర్చో బెట్టుకుని అపురూపంగా చూసుకున్నారు ఆయన పోయాక నేనూ అలాగే చూసుకున్నాను

త్వరలో ప్రారంభం!

కొత్త సీరియల్

తీపి గురుతు

రచన

ఆదూరి వెంకట సీతారామమూర్తి

ప్రత్యూష పవనాలు

నిన్ను నేను ఎప్పుడైనా ఏవిషయంలో నైనా లోటు చేశానా? నీ మనసుకి కష్టం కలిగించానా? చిన్నీ! నీ కళ్ళలో నుంచి నీళ్ళు కారితే నా కళ్ళల్లో నుంచి నెత్తురు కారుతున్నట్టు బాధ పడ్డాను నీ కాలిలో ముల్లు గుచ్చుకుంటే నా గుండెలో గునపాలు గుచ్చుకున్నట్టు విలవిల్లాడాను ఇప్పుడు ఇప్పుడు నువ్వే చెప్పమ్మా నే తల్లిని అవునో కాదో అంది దుఃఖాన్ని అదిమిపట్టడానికి విఫల ప్రయత్నం చేస్తూ

అమాంతం మాలతీదేవి పాదాల దగ్గర కూల బడి చేతులతో పాదాల్ని చుట్టేసి నన్ను క్షమించమ్మా ఇంకెప్పుడూ ఇలా అడగను నువ్వేనాకు అమ్మవి ఇప్పుడేకాదు జన్మజన్మలకీ కూడా నువ్వే నాకు అమ్మవి' అంది వెక్కి వెక్కి ఏడుస్తూ

తనూ కూర్చుని చిట్టితల్లీ! లేమ్మా ఊరుకో నువ్విలా ఏడిస్తే నేను చూడగలనా? నా బంగారు తల్లికదూ? ఊరుకోమ్మా ఒడిలోకి తీసుకుని, తన పైటతో కళ్ళు, ముఖం శుభ్రంగా తుడిచి అసలు నువ్వు ఇప్పుడె ఎందుకొచ్చేశావమ్మా కాలేజీ విడిచి పెట్టే టైము అవలేదుగా' ప్రఫుల్ల తలని తనగుండెకి హత్తుకుని, వీపు మీద మృదువుగా, బుజ గిస్తున్నట్టుగా తడుతూ అడిగింది

మధ్యాహ్నం క్లాసులు లేవు అందుకే వచ్చేశాను అంది వెక్కుతూ

సరేలే, ఈ విషయాలన్నీ మరచిపో నర్సింగ్ హోముకి వెళ్ళి కాస్సేపు వదినతో కబుర్లు చెప్పి ఏకంగా ఇద్దరూ కలసి ఇంటికిరండి అంది, సావిత్రికీ, తనకీ మధ్య జరిగే చర్చ ప్రఫుల్ల వినడం ఇష్టం లేక

'ఉహు' నిన్ను విడిచి నే నెక్కడికీ వెళ్ళనమ్మా అంది మరింతగా హత్తుకు పోతూ


'నే నెక్కడికీ వెళ్ళనుతల్లీ సాయంకాలం ఇంటికి వచ్చాక ఇంకెప్పుడూ కదలకుండా నీ దగ్గరే కూర్చుంటానుగా నా తల్లివిగా నా బంగారు కొండవి కదూ వెళ్ళమ్మా బ్రతిమాలింది

తల్లి మనసు నొప్పించడం ఇష్టం లేక అయిష్టంగానే బయలు దేరింది ప్రఫుల్ల

'చిన్నీ! అక్కడికి వెళ్ళాక వెంటనే సరిగా వెళ్ళినట్టు నాకు ఫోను చెయ్యి ఇంకెటూ వెళ్ళకు గుమ్మం వరకూ వెళ్ళి హెచ్చరించింది అయినా మళ్ళీ లోపలికి వచ్చి ఫోను చేసి వత్సలతో 'వత్సలా! చిన్ని అక్కడికి వస్తోంది. కాలేజీ నుంచి వచ్చాక ఏమీ తిన్లేదు ఏదైనా తినిపించు. ఏకంగా సాయంకాలం నీతో కూడా తీసుకురా అని చెప్పింది

ఏమైందత్తయ్యా మళ్ళీ అలిగిందా?"

"అదేం కాదులే వచ్చాక చెప్తానుగా" అని ఫోను పెట్టేసి పైట చెంగుతో



ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంటూ, సావిత్రి దగ్గరకు వచ్చి నేనేం జరుగకూడదని కోరుకున్నానో ఇవాళ నీ మూలంగా అదే జరిగి పోయింది దాని మనసు వెన్నకంటే సున్నితం అటువంటి అర్భకురాలు సుత్తి దెబ్బలు తగిలితే నా చిట్టితల్లి తట్టుకో గలదా? ఇదిగో సావిత్రీ! నీకు కష్టంగా అనిపించినా సరేగానీ మీరిద్దరూ ఎంత తొందరగా వెళ్ళి పోతే అంత మంచిది స్పష్టంగా చెప్పేసింది మాలతీదేవి

అంత వరకూ రాయిలా మౌనంగా కూర్చుని ఉన్న రామకృష్ణ లేచి నిలబడి, చెల్లెమ్మగారూ! మీరన్న వన్నీ నిజమే మా ఆవిడ, దాని చెల్లెళ్ళు, తల్లి వల్ల మీరు ఎన్నో బాధలుపడిన మాట కూడా నిజమే ఎన్నోచేదు అనుభవాలు రుచి చూసిన మీకు జీవితం విలువ బాగా తెలుసు మీ దెంతటి జాలిగుండో, దయార్ద్ర హృదయం కలవారో మాకు తెలుసు ఇప్పుడు మేము కష్టంలో ఉన్నాం మా మీద దయచూపించండి కొడుకు చేతిలోని పాయిజన్ బాటిల్ కళ్ళముందు గిర్రున తిరుగుతూంటే పూర్తిగా కాళ్ళ బేరానికి వచ్చేసినట్టుగా వంగి మాలతీదేవి కాళ్ళు పట్టేసుకున్నాడు

ఏం? తండ్రితో, అన్నగారితో పోట్లాడి తీసి కెళ్ళిన ఆస్తులు, బంగారాలు మిమ్మల్ని ఆదుకోలేదా పాపం' వెటకారంగా అంది మాలతీదేవి

వదినా! నువ్విప్పుడు ఎన్ని అన్నా మేము పడాల్సిందే మా ఖర్మ ఇలా కాలింది మా కొడుకే మాకీ గతిపట్టించాడు అంది సావిత్రి గుడ్ల నీళ్ళు కక్కుకుంటూ

ఏం? మీరు నలుగురూ కలిసి నోటికి వచ్చినట్టు మాట్లాడినప్పుడు చివరికి మావయ్య నా మీద చూపే అభిమానానికి రంగులు పూసి, పెడర్థాలు తీసి పిడుగుల్లాంటి మాటలు అన్నప్పుడు నేను బాధ పడతానేమో అన్న ఆలోచన అణుమాత్రంగా నైనా మీకు తోచిందా?'

దీర్ఘంగా నిట్టూర్చి వద సావిత్రీ! వాడికి ఆయుర్దాయం ఉంటే బతుకుతాడు లేక పోతే పోతాడు పోతే పుట్టిచచ్చిన ముగ్గురిలో వీడూ జమఅవుతాడు బతికి ఉంటే బ్రతికి ఉన్న ముగ్గురు ఆడపిల్లలకి జత అవుతాడు మన ఖర్మ మనమే అనుభవించాలిగానీ, మరొకరి మనస్సుని గాయపరిచే హక్కు మనకేం ఉంది? అంటూ అడుగు ముందుకి వెయ్య బోతూంటే బయట నుంచి పరుగులాంటి నడకతో లోపలికి వచ్చాడు ప్రహ్లాద్

సావిత్రినీ, రామకృష్ణనీ మార్చి మార్చి చూసి తల్లి దగ్గరకు వెళ్ళి 'అమ్మా! ఏం జరిగింది? వీళ్ళెవరూ?' అడిగాడు ఆదుర్దాగా

"ఏం లేదు నాన్నా! అంత గాభరా పడుతున్నావేమిటి?" అడిగింది మృదువుగా

'మెల్లగా అంటావేంటమ్మా. నర్సింగ్‌హోము నుంచి చిన్నీ ఏడుస్తూ ఫోను చేసింది నువ్వు వెంటనే ఇంటికి వెళ్ళరా అన్నయ్యా అంటూను

"ఏమిటమ్మా అంటే ఏడుస్తుందే తప్ప మాట చెప్పదు నాకెంత భయమేసిందో తెలుసా? అన్నాడు రిలీఫ్‌గా ఫీలవుతూ

చిన్ని ఎందుకమ్మా అలా ఏడుస్తోంది? ముందు దానిదగ్గరకే వెడదాం అనుకున్నాను కానీ, అదేమో త్వరగా ఇంటి కెళ్ళరా అని గొడవ సరేనని ఇలా వచ్చేశాను

ఇందాకా మేము మాట్లాడుకుంటూంటే మా మాటలు వింది పాపం! ఒక్కసారిగా నిజం తెలిసే సరికి తట్టుకో లేక పోయింది పిచ్చిపిల్ల'

వీళ్ళెవరమ్మా' అన్నాడు వెనుతిరిగి చూస్తూ

తమ బాంధవ్యం చెప్తుందేమోనని ఆశతో చూస్తున్న సావిత్రి ఆశని నిరాశ చేస్తూ, నీ స్నేహితుడు మనూ తల్లి, తండ్రి' అంది మాలతీదేవి

'ఓహో! వీరేనా ఆ పుణ్యదంపతులు" అన్నాడు వెటకారంగా

ముఖంలో, మాటల్లో, చూపుల్లో సహజత్వం ఉట్టిపడుతూ, పసిడి ఛాయ, పెద్ద కళ్ళు, వెడల్పయిన కనుబొమలు, సన్నగా కత్తిరించిన మీసకట్టు, తీరైన ముక్కు, నల్లగా ఒత్తుగా ఉన్న హెయిర్ స్టయిల్‌తో అన్నగారి పోలికలని పుణికిపుచ్చుకున్నట్టున్న ప్రహ్లాద్‌ని తృప్తిగా తేరపారి చూస్తున్న సావిత్రి, ప్రహ్లాద్ విసిరిన వ్యంగ్య బాణం సూటిగా తగలడంతో ముఖం ముడుచుకు పోయింది

'కన్నా!' పెద్ద వాళ్ళతో ఎలా మాటాడాలో ఇంకా తెలుసుకోక పోతే ఎలాగరా?

ఇద్దరు బిడ్డల తండ్రి వయ్యావు కానీ." మందలింపుగా అంది మాలతీదేవి.

"ఓ! – అయామ్ సారీ! మనూ బాగున్నాడాండి? ఇక్కడ నుంచి వెళ్ళాక అసలు ఉత్తరమే రాయలేదువాడు" దగ్గరకు వెళ్ళి అతి వినయం ప్రదర్శించాడు ప్రహ్లాద్.

"చెల్లెలికి కట్నం ఇవ్వక్కర లేకుండా పెళ్ళి చేసెయ్యచ్చుని వీడే వాడిని అలా చెయ్యమని ప్రోత్సహించ లేదుకదా!" అనిపించింది సావిత్రికి.

పిల్లల ఏడుపు విని లోపలికి వెళ్ళింది మాలతీదేవి.

"ఏం చెప్పమంటావు నాయనా వాడిస్థితి. నీ చెల్లెల్ని తప్ప మరో పిల్లని పెళ్ళి చేసుకోనని. అంత వరకూ తిండి తిప్పలు వద్దని. ఆఫీసుకు పోనని భీష్మించుకుని కూర్చున్నాడు వాడక్కడ. కాళ్ళు పట్టుకుని బ్రతిమాలినా సరే ససేమిరా వీల్లేదంటోంది మీ అమ్మ. ఏం చెయ్యాలో తోచక ఛస్తున్నాం. ముందుకి వస్తే నుయ్యి– వెనక్కి వెడితే గొయ్యిలా ఉంది మాపని" తన గోడు వెళ్ళబోసుకుంది సావిత్రి.

"అయ్యో! ఆ రాస్కెల్ మిమ్మల్ని అంత బాధ పెడుతున్నాడా?" సానుభూతి వ్యక్తం చేశాడు.

"వాడికి నువ్వొకమాట చెప్పి చూడు నాయనా– స్నేహితులు ఒకరికొకరు ఆ మాత్రమైనా సహాయం చేసుకోకపోతే ఎలాగ?"

"చెప్పొచ్చు. ఒకటేం ఖర్మ వంద చెప్పొచ్చు. కానీ, "ఇది నా స్వవిషయంరా నువ్వు నోరుమూసుకుని కూర్చోరా ఫూల్" అన్నాడనుకోండి. అప్పుడు .... ఇదిగో....ఈ తల ... ఉంది చూడండి. దీన్ని తీసికెళ్ళి ఏ బ్యాంకు లాకర్లోనో దాచి పెట్టుకోవాలి ఎవరికీ కనిపించకుండా. అప్పుడు మీబోటి పెద్దలే "ఎంతవాళ్ళు అంతలో వుండాలి గానీ, అనవసరపు విషయాల్లో జోక్యం చేసుకోవడం ఎందుకురా మంచీ మర్యాద లేకుండా" అంటారు. పెద్దలు మీ రింతగా అడుగుతున్నారు కనుక టెలిగ్రామ్ ఇచ్చి వాడిని పిలిపించి మీ ఎదురుగానే వాడికి నచ్చ చెప్పడానికి ప్రయత్నిస్తాను. అది కూడా మా అమ్మ ఒప్పుకుంటేనే" మెడ మీద గోక్కుంటూ ఇబ్బందిగా మొహం పెట్టి "మీకు తెలియదేమో మా అమ్మ అనుమతి లేనిదే నేను ఏ పనీ చెయ్యను" అన్నాడు.

"అలాగే కానివ్వు నాయనా. వాడు ఏ పిల్లని పెళ్ళి చేసుకున్నా మాకు అభ్యంతరం లేదు".

"చెప్పడానికి నాకేమీ అభ్యంతరం లేదండి. చెప్పానుగా మా అమ్మ అనుమతి కావాలని. నేను అడిగితే ఊరందరి గొడవలూ నీ కెందుకురా అని కోప్పడుతుంది అమ్మ. కాస్త మీరే అమ్మకి చెప్పి ఒప్పిస్తే..... " నసిగాడు.

ఈలోగా మాలతీదేవి రానే వచ్చింది.

"వదినా! బాబు మావాడికి నచ్చ చెప్పి పెళ్ళికి ఒప్పిస్తానంటున్నాడు. నువ్వు సరేనంటే......" అంటూండగానే మధ్యలో "వాట్! 'వదినా' అని కదూ మీరిప్పుడు పిలిచారు! అంటే మన కుటుంబాల మధ్య బంధుత్వం కూడా ఉందాండి?" తల్లి వైపు తిరిగి "మరి ఇంతవరకూ ఆవిషయం చెప్పలేదేంటమ్మా?" అన్నాడు ఆశ్చర్యం నటిస్తూ.

"మీ అమ్మ నీకెప్పుడూ చెప్పలేనట్టుంది నాయనా! మీ నాన్నకి స్వయానా తోడబుట్టిన చెల్లెల్ని నేను" అంది కాస్త గర్వంగా.


"అలాగా! మిమ్మల్ని ఇవాళ ఇలా కలుసు కోవడం చాలా సంతోషంగా ఉందండీ. మా అమ్మ నాతో అలాంటి విషయాలేవీ చెప్పలేదనుకోండి. మరి.... మీరు..... మనూకి వాడికో మేనమామ ఉన్నట్టు గానీ, వారి కుటుంబం గురించి కానీ చెప్పలేదాండి? వాడికి ఆ విషయం తెలిసినట్టు లేదు. తెలిస్తే ఒరేయ్ 'బావా' అంటూ అమాంతం నన్ను కౌగలించుకుని ఉక్కిరి బిక్కిరి చేసేసి ఉండేవాడు. పాపం! అల్పసంతోషి వాడు" అంటూ ఓరగా సావిత్రి ముఖంలో చూశాడు.

ఆ మాటలు విన్న సావిత్రి ముఖం నల్లగా మాడి పోయింది.

"ఒరే నాన్నా! నీ కెందుకురా ఆవిషయాలన్నీ. పెద్దవాళ్ళ విషయాల్లో పిల్లలు జోక్యం చేసుకో కూడదని ఎన్ని సార్లు చెప్పినా అర్థం చేసుకోవేం?" అంది మాలతీదేవి కాస్త చికాగ్గా.

"సారీ అమ్మా! మనూ నా బెస్ట్ ఫ్రెండు కదా! వాడి తల్లిదండ్రులు అనే సరికి ఆ మాట మరచి పోయాను. అమ్మా! పాపం! మనూ చచ్చిపోతానని గొడవ





ప్రత్యూష పవనాలు

చేస్తున్నాడట పిలిచి నాలుగు తిట్టి పంపిద్దాం అమ్మా వెధవని చూడు పాపం! వీళ్ళిద్దరూ కొడుకుకోసం ఎంత బాధపడుతున్నారో? అన్నాడు దుఃఖం ముంచుకొస్తున్నట్లు ముఖం పెట్టి

"సరే కన్నా! నీ కోరిక నేనెందుకు కాదనాలి? రేపు అతను నిజంగానే ఏ అఘాయిత్యమైనా చేస్తే అమ్మ మాటవిని చేతులు ముడుచుకుని కూర్చోవాల్సి వచ్చింది ప్రాణ స్నేహితుడు అలాంటి పని చేస్తున్నాడని తెలిసి కూడా అని ఆ తరువాత నన్ను తిట్టుకుంటావు నువ్వు మనిషివా? పాషాణానివా?" అని నీ చేత అనిపించుకోవడం నాకు ఇష్టం లేదు కానీ, ఒక్క మాట! నువ్వేం చేసినా స్నేహ దర్మంగానే తప్ప, బంధుత్వం పురస్కరించుకుని కాకూడదు ఖచ్చితంగా చెప్పింది మాలతీదేవి

'అలాగే నమ్మా అసలు ఆ ప్రసక్తే రానివ్వను ఖుషీగా అన్నాడు

'సరేనండి మీరింక నిశ్చింతగా ఉండండి మా అమ్మ ఒప్పేసుకుందిగా టెలిగ్రాం ఇచ్చి తెల్లారే సరికి వాడిని రప్పిస్తాను తొందరగా ఏదో మీకు నచ్చిన పిల్లని చూసి ముహూర్తం పెట్టించండి వాడి మెడలు వంచి అయినా పెళ్ళి జరిపించేస్తాను దగ్గరుండి వెధవ! ఇంక అప్పుడు ఎక్కడికి వెడతాడు? ఆ భార్యారత్నం కూడా కూడా తిరుగుతూ కాళ్ళకీ, చేతులకీ సంకెళ్ళు వేస్తుంటే నోరు మూసుకుని కుక్కిన పేనులా పడుంటాడు '

"ఆపని చెయ్యి నాయనా. చచ్చి నీ కడుపున పుడతాను" అంటూ తన చేతులు పట్టుకోబోతూంటే ఒక్క గెంతులో వెనక్కి జరిగి, 'బాబోయ్! అంతపని మాత్రం చెయ్యకండి మా ఆవిడ మొన్ననే ఒక్క సారే ఇద్దరు ఆడపిల్లల్ని కనేసి, ఇక నా పని అయిపోయింది. మీదేభారం అనేసి హాయిగా కూర్చుంది పుట్టిన వాళ్ళిద్దరినీ ఎలాగో మేనేజ్ చేసేయ గలను గానీ, ఇంకా ఎక్కువ మంది ఆడపిల్లలు పుట్టుకొస్తే వేలకి వేలు కట్నాలు పోసి వాళ్ళకి మొగుళ్ళని కొనుక్కురాలేను చెల్లాయి లిద్దరూ నేనెప్పుడు మొగుళ్ళని కొనుక్కొస్తానా అని ఎదురు చూస్తూ సిద్ధంగా ఉన్నారు నా సంపాదన అంతంత మాత్రం మీకు పుణ్యముంటుంది గానీ, ఆ పని మాత్రం చెయ్యకండి. నా మానాన నన్ను వదిలేస్తే మీ పేరు చెప్పుకుని రోజూ దేముడికోదణ్ణం పెట్టుకుంటాను " అన్నాడు చేతులు జోడించి వేడుకుంటున్నట్లుగా

"ఏమిట్రా అన్నయ్యా, గంపల కొద్దీ సింపతీని సంపాదించుకోవాలనా ఇలాంటి వెట్ వెట్ డైలాగులు వల్లిస్తున్నావు?" అంటూ వచ్చిన ప్రత్యూష, సావిత్రీ, రామకృష్ణులని చూసి కాస్త సిగ్గు పడింది

"అదేంకాదమ్మా. వీరు మనోజ్ తల్లిదండ్రులు చచ్చి నాకడుపున పుడతానంటూంటేను చెల్లాయి లిద్దరు, కూతుళ్ళిద్దరూ ఆల్ రెడీగా నలుగురున్నారు ఆడపిల్లలు ఇంకా ఎక్కువ అయితే భరించే శక్తి లేదు అని సవినయంగా మనవి చేసుకుంటున్నాను అన్నాడు నవ్వుతూ

చాల్లే! కొత్తవాళ్ల ముందు కూడా ఏమిటా పరిహాసాలు,' అంటూ సావిత్రివైపు తిరిగి, అన్నయ్య స్వభావమే అంత మనోజ్‌గారు మీకు చెప్పే ఉంటారనుకోండి " అంది మృదువుగా నవ్వుతూ

"నువ్వు లోపలికెళ్ళి డ్రెస్ మార్చుకోమ్మా' అని, ప్రత్యూషని లోపలికి పంపేసింది మాలతీదేవి

'వెల్, ఆంటీ! మీరు ఎక్కడ బసచేశారో చెప్తే వాడు వచ్చేసమయానికి నేనే అక్కడికివచ్చి కలుస్తాను పాపం! పెద్దవాళ్ళు మిమ్మల్ని శ్రమ పెట్టడానికి నాకు మనస్కొప్పడంలేదు " అన్నాడు ప్రహ్లాద్

ట్రైను దిగి సరాసరి ఇల్లు వెతుక్కుంటూ మావాడు రాసి ఇచ్చిన అడ్రసు కాగితం పట్టుకుని బయలుదేరాము ఇదివరకొకసారి చూసినా గుర్తులేకపోవడంవల్ల ఇల్లు కనుక్కోలేకపోయాము వాళ్ళనీ వీళ్ళనీ కనుక్కుంటూ వచ్చేసరికి పన్నెండు అయింది అంది సావిత్రి కాస్త మొహమాటంగా

'కొన్నాళ్ళు రాకపోకలు లేకపోతే మనుషులనే మరచిపోతాం వీధులు, ఇళ్ళు గుర్తుంటాయా?" ఓ నవ్వు నవ్వి వాచీ చూసుకుంటూ ఇప్పుడు మూడు అయింది అనుకుంటూ తల్లి వైపు తిరిగి, అమ్మా! ఇంతసేపు కూర్చోబెట్టి కబుర్లతో పొట్టనింపావేగానీ, అతిథి మర్యాదల జోలికి పోయినట్లు లేవు నువ్వు బంధుత్వం జోలికి పోవద్దు మనం నా ఫ్రెండు మను తల్లిదండ్రులుగా ట్రీట్ చేస్తూ వారికి మర్యాదలు చెయ్యడానికి నీకేమీ అభ్యంతరం ఉండకూడదు ప్లీజ్! వెళ్ళమ్మా ' బలవంతంగా తల్లిని లోపలికి పంపించాడు ప్రహ్లాద్

అంతవరకూ తనకి ఆ ఆలోచన రానందుకు నిజంగానే చాల బాధపడింది మాలతీదేవి.

తనేనా అంత కఠినంగా మాట్లాడింది అనుకుని తనలో తనే సిగ్గుపడింది ఇవాళ నాకేదో దెయ్యం పట్టింది! తనని తానే తిట్టుకుంది

వారిద్దరినీ స్నానాలు చెయ్యమని ఆ లోగా భోజనాలకి ఏర్పాట్లు చేసి పిలిచింది

బాగా ఆకలి మీద ఉండడం చేత మొహమాట పడుతూనే ఇద్దరూ సుష్టుగా భోజనం చేశారు

తల్లిని పక్కకి పిలిచి 'అమ్మా! వాళ్ల సంగతి నేను చూసుకుంటాను అనవసరంగా వాళ్లతో మాట్లాడి మనసు పాడుచేసుకోకు నువ్వు మనసు కష్టపెట్టుకుంటే నేను భరించ లేనమ్మా నాక్కాస్త పనుంది బయటికి వెళ్ళి త్వరగా వచ్చేస్తాను" అని చెప్పి, చెల్లెల్ని పిలిచి తల్లి దగ్గరే ఉండమని హెచ్చరించి బయటికి వెళ్ళిపోయాడు ప్రహ్లాద్

(ఇంకా ఉంది)

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

పాఠకుల ప్రశ్నలకి బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ వైద్య ప్రముఖుని సమాధానాలు

యమ్. సురేఖ, నిజామాబాద్

ప్ర గుండెనొప్పి, అతి నిద్ర

జ గుండెనొప్పి అని నిద్రమాత్రలు వాడుతున్నారా? శ్రమ ఎక్కువయితే నిద్ర మంచిదే నిద్ర పట్టటం లేదని బాధపడే వారు ఉన్నారు నిస్రాణ అయి ఉండవచ్చు బైద్యనాథ్ బ్రైన్ టాబిలెట్స్ 2 మాత్రలు చొప్పున బైద్యనాథ్ సుందరీకల్ప ఫోర్టుతో రోజుకు రెండు సార్లు వాడండి ఆకుకూరలు ఎక్కువగా వాడండి బలమైన ఆహారము వాడాలి

జె. ప్రమీలాదేవి, హైదరాబాద్

ప్ర · మతిమరుపుకు ?

జ బైద్యనాథ్ బ్రైన్ టాబిలెట్ 2 మాత్రలు చొప్పున బైద్యనాథ్ సరస్వతారిష్టతో ఉదయం, సాయంత్రం వాడండి బైద్యనాథ్ బ్రాహ్మితేల్ తలకు మర్దన చేయండి అనవసరమయిన విషయములు ఆలోచిస్తే అవసరమయినవి మర్చిపోతారు బలమైన ఆహారం తీసుకోండి

వై. కేశవరావు, దోహ; కత్తార్, అరేబియా

ప్ర · 5 మాసముల నుండి రొంప తగ్గటంలేదు

జ · భోజనమవగానే నిద్రపోవద్దు చలవచేసే పదార్థములు వాడకూడదు మత్తు పదార్థములు కూడా నిషేధం బైద్యనాథ్ శ్వాస కుటీరం 1 మాత్ర, బైద్యనాథ్ శ్వాస చింతామణి 1 మాత్ర చొప్పున బైద్యనాథ్ అర్జునారిష్టతో రోజుకు రెండుసార్లు ఉదయం, సాయంత్రం వాడండి

బైద్యనాథ్ చ్యవనప్రాశ స్పెషల్ 1 చెంచా రాత్రి పరుండబోవునపుడు పాలతో సేవించండి.

షర్మిలా, కరీమ్‌నగర్

ప్ర : సన్నగా ఉంటాను. బలహీనత నెలకొకసారి జ్వరం

జ . బైద్యనాథ్ చ్యవనప్రాశ స్పెషల్ 1 చెంచా, బైద్యనాథ్ లూకొనిల్ టాబిలెట్స్ 2 చొప్పున ఉదయం, సాయంత్రం పాలతో సేవించండి భోజనం తరువాత బైద్యనాథ్ సుందరీకల్ప ఫోర్ట్ రోజుకు రెండుసార్లు వాడండి విశ్రాంతి అవసరం

యమ్. ప్రకాశరావు, ఖర్గపూర్

ప్ర టీ తాగనిదే మల విసర్జన కాదు మలములో జిగురు

జ వేడి చేసే పదార్థములు, టీ, కాఫీలు తగ్గించాలి ఉదయం సాయంత్రం బైద్యనాద్ అమీబికా 1 మాత్ర చొప్పున వాడండి రాత్రి పరుండబోవునపుడు బైద్యనాద్ అవిపత్తికర చూర్ణం గోరు వెచ్చని నీటితో తీసుకోవాలి

కె. లక్ష్మి, సికిందరాబాద్; రవిచంద్ర, కోట, నెల్లూరు జిల్లా

ప్ర నత్తి, మాట్లాడటానికి సిగ్గు అవుతుంది

జ జాగ్రత్తగా బయపడకుండా మాట్లాడటానికి ప్రయత్నం చేయాలి

బైద్యనాథ్ బ్రయిన్ టాబ్‌లెట్‌లు 2 చొ ఉదయం సాయంత్రం విడవకుండా లోనికి వాడాలి భోజనం తరువాత బైద్యనాథ్ సరస్వతారిష్ట రెండు చెంచాలు మందు రెండు చెంచాలు నీటితో కలిపి లోనికి త్రాగాలి

యస్. శ్రీనివాసరావు, ఖర్గపూర్

ప్ర నీరసం, కాళ్ళు పీకడం, ఆయాసము

జ బైద్యనాథ్ చ్యవనప్రాశ స్పెషల్ 1 చెంచా చొప్పున ఉదయం సాయంత్రం పాలతో సేవించండి భోజనం తరువాత రోజు రెండు సార్లు బైద్యనాద్ ద్రాక్షాసవ స్పెషల్ 2 చెంచాలు సమభాగము నీరు కలిపి సేవించాలి

టి. రజియాబేగం, తిరుపతి

ప్ర పాదాల మీద వాపు, ఋతుస్రావం తక్కువ

జ ఉదయం సాయంత్రం బైద్యనాథ్ సుందరీకల్పఫోర్టు 2 చెంచాలు మందు రెండు చెంచాలు నీళ్ళతో కలిపి లోనికి వాడండి రెండు నెలలు విడవకుండా వాడాలి

వి. జి. భాస్కరరావు, విశాఖపట్నం

ప్ర ఆయుర్వేద చికిత్సలో ఆహార నియమాలు పాటించాలా రోగం లేకపోయినా వాడదగిన మందులు ఏవి?

జ. ఏ వైద్యంలోనైనా రోగాన్ని బట్టి ఆహార నియమాలు ఉంటాయి రోగం లేకపోయినా శక్తి కొరకు వాడదగిన ఆయుర్వేద మందులు బైద్యనాద్ (1) విటా - ఎక్స్ (2) బైద్యనాద్ చ్యవనప్రాశ స్పెషల్ (3) బైద్యనాథ్ ద్రాక్షాసవ స్పెషల్

చెంగల కృష్ణమూర్తి, వైరా, ఖమ్మం జిల్లా

ప్ర తలలో చుండ్రు, వెంట్రుకలు ఊడటం

జ వేడి చేసే పదార్థములు మానివేయండి బైద్యనాథ్ మహాభృంగరాజ తేల్ తల నూనెగా వాడండి వేడి నీటితో తలస్నానం మానివేయండి

పి సురేష్, కరీమ్‌నగర్

ప్ర షేవింగ్ చేసుకొన్న తరువాత కురుపులు అవుతవి

జ రోజు రెండుసార్లు ఉదయం సాయంత్రం బైద్యనాద్ రక్తశోధకబటి 1 మాత్ర, బైద్యనాథ్ సురక్తాస్ట్రాంగ్ 2 చెంచాలు మందు 2 చెంచాలు నీళ్ళు కలిపి లోనికి వాడండి షేవింగ్ చేసుకోగానే బైద్యనాథ్ తువరక తేల్ కురుపులు అయే చోట రాసి కొంచెము సేపు అయిన తరువాత స్నానము చేయండి

పి లక్ష్మి, రజానగరం; జి. పద్మ, యమ్. రవి, నెల్లూరు

ప్ర మలములో జిగురు పడుతుంది, గ్యాస్ట్రబుల్

జ : బైద్యనాద్ అమీబికా టాబ్‌లెట్సు ఉదయం 1 మాత్ర సాయంత్రం 1 మాత్ర చల్లని నీళ్ళతో వాడండి భోజనం తరువాత రోజు రెండు సార్లు బైద్యనాథ్ కుటజారిష్ట 2 చెంచాలు మందు 2 చెంచాలు నీళ్ళు కలిపి తీసుకొండి కారము, పులుపు, ఉప్పు వేడి చేసే పదార్థములు తగ్గించండి మజ్జిగ ఎక్కువగా వాడాలి

యన్. రాము, నరసరావుపేట

ప్ర తామర పోవుట లేదు

జ బైద్యనాథ్ రక్తశోధకబటి 1 మాత్ర బైద్యనాథ్ సురక్తాస్ట్రాంగ్ 2 చెంచాలు మందుతో రెండు చెంచాలు నీళ్ళు కలిపి ఉదయం సాయంత్రం లోనికి తీసుకొండి బైద్యనాద్ వాల్‌మొగరాతేల్ పైపూతకు వాడండి □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

ప్రశ్న :...................................

....

....

పంపినవారి పేరు :

పూర్తి చిరునామా :

వ్యక్తిగతం



"మదర్ ఇండియా" చిత్రం ద్వారా మూడు దశాబ్దాల క్రితం ప్రముఖుడైన నటుడు సునీల్ దత్ మళ్ళీ ఒకసారి మదర్ ఇండియాను రక్షించడానికి పూనుకున్నారు. పంజాబ్ సమస్యకు ఇప్పటి వరకు ఆలోచించి, ఆచరణలో పెట్టిన అన్ని పరిష్కారాలు విఫలం కాగా సునీల్ దత్ కొత్త పరిష్కారాన్ని సూచించి అమలులో పెట్టారు. జనవరి 26న కొందరు అనుచరులతో కలిసి ఆయన బొంబాయి నుంచి ఈ 'మహా శాంతి పాదయాత్ర' ప్రారంభించారు. పంజాబ్‌లోని సిక్కులకు, హిందువులకు మధ్య శాంతి, సామరస్యాల అవశ్యకతను ప్రచారం చేస్తూ సాగిన ఈ యాత్రకు సముచితమైన ఆదర సత్కారాలు లభించాయి. పంజాబ్ ఇటు చివరి నుంచి అటు చివరి వరకూ యాత్ర చేసి చివరికి ఏప్రిల్ 13 న అమృతసర్‌లోని బంగారు గుడి చేరుకున్నారు. సునీల్‌దత్‌కు సిక్కు అతివాదులు కూడా సాదరంగా స్వాగతం పలకడం చెప్పుకోదగిన శుభ పరిణామం... □



కొలోగ్నె నగరంలో 3200 మంది పోలీసువారు ఉన్నారుట. (జ్వరానికి పట్టీ వేసే 'ఉడుకులాము' పేరుకీ ఈ ఊరికీ సంబంధం ఉంది. ఫ్రెంచి భాషలో ఓ దకొలోన్ అంటే 'కొలోన్ నీరు'. తెలుగులో ఉడుకులామ్ అయింది) వీరందరికీ పయినఉన్న అధికారి(ణి) శ్రీమతి బార్బరా బ్లుమెక్రెబ్స్. ఈమె వయసు 40. ఈమె లాయరు వృత్తికి పట్టా పుచ్చుకున్నారు. ఈమె భర్త కూడా ప్రభుత్వంలో పెద్ద ఉద్యోగం చేస్తున్నారు. □



భాను అతయ్య తర్వాత ఇప్పుడు మరొక భారతీయ స్త్రీ ఆస్కార్ పురస్కారాన్ని అందుకున్నారనవచ్చా? ఆమె రూత్ ప్రావర్ ఝబ్‌వాలా. నిజానికి పోలిష్ సంతతికి చెందిన ఈ నవలా రచయిత్రి ఒక పార్సీ పారిశ్రామికవేత్తను పెళ్ళి చేసుకుని భారతదేశంలో చాలాకాలం నివసించారు. ఈ సంవత్సరం ఆస్కార్ బహుమతులకు జరిగిన పోటీలో ఇస్మాయిల్ మర్చంట్, జేమ్స్ ఐవరీ, రూత్‌ప్రావర్ ఝబ్‌వాలాలు తీసిన 'ఎరూమ్ విత్ ఎ వ్యూ' మూడు అవార్డులను గెలుచుకుంది. ఈ ముగ్గురూ గత మూడు దశాబ్దాలుగా చిత్ర నిర్మాణంలో కలిసే ఉన్నారు. ఝబ్‌వాలాకు ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే సమకూర్చినందుకు ఆస్కార్ అవార్డు లభించింది.. □

వారఫలం

15-5-1987 శుక్రవారం మొదలు 21-5-1987 గురువారం వరకు

★ **మేషం :** ఆదాయం గల వారం. అప్పులుంటే వసూలు చేసికొనుటకు యత్నించాలి. రచనా విధానాన, గ్రంథ, పత్రిక ప్రకటన విధానాన అనుకూలం. ఇటీవల సంభవించిన నష్టాన్ని పూర్తి చేసికోను యత్నించండి. స్త్రీలకు : అనుకూలత సర్వ విధాల, ఉద్యోగమందు పెంపు.

★ **వృషభం :** వృత్తి యందు పెంపు గల వారం. ఉద్యోగరీత్యా చేసిన యత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్య రీత్యా పెంపు, కళా సాహితీ రంగాలందు సదవకాశాలు లభిస్తాయి. తద్వారా ఆదాయం. స్త్రీలకు: వృత్తి యందు పెంపు, ఆరోగ్యమందు కూడా పెంపు చెప్పదగిన సమయం.

★ **మిధునం :** ఎదుటి వారిని బట్టి, వారి ఆలోచనలుబట్టి, వ్యవహారాన్ని బట్టి నడుచుకోవాలి. ఒకానొక వ్యవహారం క్రింద మీదవుతుంది. కొంత ధైర్యంతో ఎదుర్కోవాలి. విలువగల వస్తు సేకరణకు అవకాశమున్నది. స్త్రీలకు : ధనం, వస్తు సేకరణ, ఉద్యోగ పెంపునకు ఆస్కారం.

★ **కర్కాటకం :** ఆస్తి వ్యవహారంగా, వివాద పరిష్కారానికై ప్రయాణాలుండవచ్చు. స్థిర చరాస్తులందు లోపం కనిపించవచ్చు. నూతన వ్యక్తుల సాంగత్యం లభ్యం కావచ్చు. వ్యవహార సాధనకు విలంబన జరగవచ్చు. గ్రహించాలి. స్త్రీలకు : సుఖ శాంతులకు లోపం, ఆదాయ లోపం.

★ **సింహం :** ఆదాయమున్నది. అన్ని విధాలా అనుకూలం. నూతన వ్యక్తుల పరిచయం లాభదాయకం. వ్యవహారం ఏదైనా ఉంటే పరిష్కారమవుతుంది. సభా గౌరవం కొందరకు, కోర్టు వ్యవహారానుకూలత కొందరకు, పత్రికా గౌరవం కొందరకు. స్త్రీలకు : వాహన సేకరణ కొందరకు, ధనలబ్ధి కొందరకు.

★ **కన్య :** అనుకూల వార్తా శ్రవణం. ఉద్యోగమందు పెంపు చేకూరుతుంది. వృత్తి పరంగా అనుకూల సమయం. వారాంతాన మేలు చేకూరుట గమనింపదగిన అంశం. వృత్తియందు వికాసమున్నది స్త్రీలకు : ఉద్యోగరీత్యా పెంపు, అప్పులుంటే వసూలు కావటం చెప్పదగిన అంశాలు.

★ **తుల :** ఇంట శుభం జరుగుట నిశ్చయం. ప్రతిభ రాణించే దినం. ఎంత శ్రమిస్తే అంత మేలు. ఇంటనున్న వృద్ధుల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూచుకోవాలి. బరువు బాధ్యతలెరిగి మెలగాలి. స్త్రీలకు : నూతన విధానాన ధనలబ్ధి. గృహానందం.

★ **వృశ్చికం :** అన్ని విధాలా అనుకూలమే. వృత్తి యందు పెంపు, నూతనావకాశాలు, సభా గౌరవం చేకూరుతుంది. అప్రయత్నాదాయమున్నది. మాటకు పెంపు, రాజకీయాలందు ఆశకు పోయి భంగపడుట గమనింపదగిన అంశం. స్త్రీలకు : వాహన సంపాదనకు, ధనలబ్ధికి అనువైన వారం.

★ **ధనుస్సు :** స్థిరాస్తిని గూర్చిన చర్చలు. సమిష్టి కుటుంబంలో విభేదాలు రావచ్చు. కొందరు వేరుపడుట సంభవం. అనవసరంగా తగాదాలు రావచ్చు. చుట్టు ప్రక్కల వారితో విభేదాలు రావచ్చు. ప్రయాణావకాశాలున్నాయి గాని సాగించుట శ్రేయం. స్త్రీలకు : ఆరోగ్య విషయం జాగ్రత్తగా చూచుకోవాలి, గ్రహించండి.

★ **మకరం :** అనవసరంగా లేనిపోని చిక్కులలో పడకండి. కొంత అనానుకూలత కలిగించే గ్రహ సంపద ఉన్నది. ప్రియంగా ఉండే మిత్రులో, పరిచితులో దూరమవుతారు. లావాదేవీలందు ఇబ్బంది ఏర్పడవచ్చు. వృత్తియందు లోపం రాకుండా చూచుకోండి. స్త్రీలకు : గృహానందం, ఆరోగ్యమందు పెంపు.

★ **కుంభం :** ఇంట శుభ కార్యం జరగవచ్చు. కొందరకు తీర్థాటన చెప్పదగిన అంశం. మీ యెడల తారుమారుగా ప్రవర్తించేవారు విధేయులవుతారు. యత్నించిన విధంగా లాభమున్నది. ధనాదాయమున్నది. స్త్రీలకు : నూతన వ్యక్తుల సహాయం, వృత్తియందు పెంపు, స్వల్పంగా ఆదాయం.

★ **మీనం :** కాలం అనుకూలం. వారమంతా మేలే. చక్కని గ్రహానుకూలం. వారఫలం ఉత్తమం. ధైర్యంగా ముందుకు సాగండి. వ్యాపార లాభమున్నది. వ్యవహార విజయం. ఆరోగ్యమందు పెంపు. కొందరకు ప్రమాదం తొలగటం వారఫలం విశేషం, శుక్ర శనివారాలు మంచిది. స్త్రీలకు : కళారంగానుకూలం, వస్తు విక్రయ లాభం.

- విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

నిన్ను క్షమించలేను

విన్నకోట సుశీలాదేవి

ఉదయం పదకొండు గంటల సమయం!

సెకండ్ పీరియడ్ జరుగుతోంది!

ఫస్ట్ డిగ్రీ వాళ్ళకు.... తెలుగు క్లాసు!

నేను అటెండెన్సు వేయడం పూర్తి చేసి తెలుగు పుస్తకాన్ని చేతిలోకి తీసుకున్నాను!

ఆ రోజు శ్రీనాథుడు వ్రాసిన భీమఖండంలోని ఒక ఘట్టాన్ని వివరించాల్సి వుంది!

శ్రీనాథుడు నా కిష్టమైన కవి! గంగా ప్రవాహంలా సాగే ఆయన శైలి ... అంటే నాకు మరీ ఇష్టం! అందులోనూ నేను చెప్పే ఘట్టం అత్యంత మధురమైనది! వ్యాసుడు కాశీలో ఏడు రోజులు అన్నం దొరక్కపోవడంతో ఎంతో కోపంతో కాశీని శపించడానికి పూనుకుంటున్నాడు!

ఆకలి ఎంత భయంకరమైనదో నేను ఆవేశంగా వివరిస్తున్నాను!

సరిగ్గా అప్పుడే కెవ్వుమన్న శబ్దం విన్పించి వులిక్కిపడ్డాను! కవితాలోకంలో విహరిస్తున్న నేను ఇహలోకంలోకి వచ్చి, నా వాక్ప్రవాహానికి అడ్డుకట్ట వేసిన ఆ ధ్వని ఏమిటా అని క్లాసంతా పరికించి చూశాను!

వెనక బెంచీలో కూర్చున్న సరస్వతి లేచి నిలబడింది!

"మాష్టారూ ..." అని పిలిచింది!

నేను దగ్గిరకు వెళ్ళి–

"ఏం జరిగిందమ్మా!" అనడిగాను!

"చూడండి . సార్ " అంటూ వెనక్కి తిరిగింది. వెనక ఆమె జాకెట్టు మూడు వంతులు కత్తిరించబడి వుంది! ఆమె వెనక కూర్చున్న వెధవలెవరో చేసిన పని.

అది చూసి కుర్రాళ్ళు బిగ్గరగా నవ్వారు!

మిగిలిన ఆడపిల్లలు సిగ్గుతో తలొంచుకున్నారు!

సరస్వతి కళ్ళ నుండి నీళ్ళు– జారి చెక్కిళ్ళపై వర్షంలా పడసాగాయి! బుజం నిండుగా కొంగు కప్పుకుని ఏడుస్తూ వెళ్ళిపోయింది!

ఈ ఘోరాన్ని చూడగానే నా మనస్సు మండిపోయింది! కోపం తారస్థాయికి చేరుకుంది!

అందులోనూ నేను పాఠం చెప్తున్న క్లాసులో ఒక ఆడపిల్లకు ఇంత అవమానం జరగడం చూసి నేను సహించలేకపోయాను!

సరస్వతి కూర్చున్న బెంచీ వేపు చూశాను! ఆ బెంచీలో మరో అయిదుగురు ఆడపిల్లలున్నారు! ఆ వెనక బెంచీలో ముగ్గురు కుర్రాళ్ళు వున్నారు!

వాళ్ళ వేపు తీక్షణంగా చూస్తూ–

"మీలో ఎవరు చేశారీ పని?" అనడిగాను తీవ్రంగా!

కానీ ఎవ్వరూ మాట్లాడలేదు!

అడిగింది తమను కాదన్నట్టు నిర్లక్ష్యంగా కూర్చున్నారు. నాకు మంటెక్కిపోయింది!

"మీరు ముగ్గురూ నిలబడండి" అన్నాను

కానీ నిలబడలేదు!

ఒక లెక్చరరుగా ఈ నిర్లక్ష్యాన్ని భరించలేకపోయాను!

"సిగ్గులేని పని చేసి– పైకి చెప్పుకోడానికి సిగ్గు అడ్డొచ్చిందా! అంత పిరికివాళ్ళు. ఎలా చేశారీ పని .. దొంగచాటుగా చేయడం . హీరోల లక్షణం కాదోయ్ . చేసింది ధైర్యంగా ఒప్పుకోవాలి. ఛీ! మీలాటి పిరికి వెధవల ముఖం చూడటం కూడా పాపమే...." అని అసహ్యించుకున్నాను

నా మాటలకు పౌరుషం వచ్చిందేమో వాళ్ళల్లో ఒకడు లేచి నిలబడి,

"నేనే చేశానండి!" అన్నాడు తల ఎగరేస్తూ!

"నీ పేరు"

"రవీంద్ర!"

అతన్ని ఎగాదిగా చూశాను!

జీన్స్ వేసుకున్నాడు! దుబ్బులాటి జుట్టు– మెడలో సన్నటి గొలుసు– చేతికి గడియారం– వుంగరం .

అతని ఆకారంలోనూ, నిలబడిన తీరులోనూ ఏమాత్రం వినయం కనబడ లేదు! నా కటువంటి కుర్రాళ్ళంటే చాలా చిరాకు!

"ఎందుకు చేశావీ పని?"

"అది నన్ను అవమానించింది" అన్నాడు ఎంతో నిర్లక్ష్యంగా!

సరస్వతిని "అది" అనడం నాకు చాలా బాధ కలిగించింది! అతని నోటి మీద వాత పెట్టాలన్పించింది! కానీ తమాయించుకున్నాను!

"సరస్వతి ఏం చేసింది?" అనడిగాను.

"అవన్నీ మీ కనవసరం!"

"ఏమిటోయ్ అవసరం... క్లాసులో నీతో పాటు చదువుకునే .. ఆడపిల్లని అవమానించడమా...."

"మేము పందెం వేసుకున్నాం.. ఆ పందెంలో నేను నెగ్గాను...." మిగతా కుర్రాళ్ళ వేపు చూసి నవ్వాడు

నాకు పిచ్చి కోపం వచ్చింది!

"గెటవుట్ ఫ్రమ్ మై క్లాస్" అని అరిచాను!

"నేను వెళ్ళను" అంటూ ఆ కుర్రాడు కూర్చోబోయాడు!

నా పదేళ్ళ సర్వీసులో అంతటి మొండివాడిని– భయభక్తులు లేనివాడిని చూడటం అదే ప్రథమం.

కోపంతో నా వివేకం నశించింది!

అతని చొక్కా కాలర్ పట్టుకుని– ఇవతలికి లాగి.. ఈ చెంపా, ఆ చెంపా వాయగొట్టాను 'ఛీ . నీలాటి పనికిమాలిన వెధవ నా క్లాసులో వుండటానికి వీల్లేదు " అంటూ బయటికి తోశాను.

నా తోపుడుకు అతడు క్రిందపడ్డాడు– కానీ వెంటనే పైకి లేచి . 'రండిరా ... పోదాం.... ఈ పాడు క్లాసులో ఒక్క క్షణం వుండొద్దు ..." తన పక్కన కూర్చున్న స్నేహితులను పిలిచాడు!

అతడు క్లాసునే తిట్టాడో– నన్నే తిట్టాడో అర్థం కాలేదు! నా వేపు క్రూరంగా చూసి– స్నేహితులతో కలిసి బయటికి వెళ్ళిపోయాడు! అప్పటికి నా ఆవేశం కొద్దిగా తగ్గింది! కానీ పాఠం చెప్పే స్థితిలో లేను . వచ్చి నా కుర్చీలో కూర్చున్నాను!

క్లాసంతా నిశ్శబ్దంగా జరుగుతున్న దృశ్యాన్ని ప్రేక్షకుల్లా చూస్తున్నారు!

నా మెదడంతా. జరిగిన ఆ సంఘటనకు మొద్దుబారి పోయినట్లయింది! రెండు చేతుల్లో తల వాల్చుకున్నాను!

మరో అయిదు నిముషాలకు బెల్ కొట్టారు! "అమ్మయ్య" అనుకుంటూ క్లాసు బయటికి వచ్చాను! సరాసరి స్టాఫ్ రూములో కొచ్చి నా కుర్చీలో కూర్చున్నాను! జరిగిన సంఘటనని మిగిలిన స్టాఫ్ మెంబర్లకు చెప్పాలన్పించ లేదు. వాళ్ళు చేసే కామెంట్స్ వినే ఓపిక లేదు.

ప్రిన్సిపాల్‌ని గంట పర్మిషన్ అడిగి– మధ్యాహ్నానికి శెలవు చీటీ రాసి గుమస్తాకిచ్చి ... ఇంటికొచ్చాను!

నన్ను చూసి జానకి ఆశ్చర్యపోయింది! ఉదయం పది గంటలకు కాలేజీకి వెడితే– మళ్ళా సాయంత్రం అయిదు గంటలకు ఇంటి కొచ్చే నేను హఠాత్తుగా మధ్యలో వచ్చేసరికి జానకికి కంగారు కూడా కలిగినట్లుంది.

"ఏవండీ! ఒంట్లో బాగా లేదా?" అనడిగింది ఆదుర్దాగా!

"బాగానే వుంది" పొడిగా అనేసి పడక్కుర్చీలో కూర్చున్నాను!

నేను ... రోజూలా వుత్సాహంగా లేకపోవడం గమనించి జానకి నన్ను వదిలి పెట్టలేదు... ఏవేవో అడగసాగింది!

నా మనసులోని భారాన్ని తీర్చుకోవాలంటే జానకికి జరిగింది చెప్తేనే మంచిదనిపించింది!

వివరంగా చెప్పాను!

అంతా విని... చాలాసేపటివరకూ తేరుకోలేక పోయింది.

"ఈ కాలం కుర్రాళ్ళు .ఎలా తయారయ్యారండీ... వీళ్ళిలా చెడిపోవడానికి . ఈ వెదవ సినిమాలు, పుస్తకాలే కారణం" అంది జానకి!

"అంతేకాదు.. జానకీ! తల్లిదండ్రులు పిల్లల్ని సరిగ్గా పట్టించుకోక పోవడం మరొక పెద్ద కారణం. ఈ రోజుల్లో– ఆడా– మగా– వుద్యోగాలు చేస్తున్నారు! ఎవరి ప్రపంచం వారిది పిల్లల గురించి పట్టించుకునే తీరిక– ఓపిక వాళ్ళకు లేకుండా పోయింది! నీకొక విషయం చెప్పనా! టెన్త్ క్లాసు పాసయిన పిల్లలు ఆ వుత్సాహంతో) ఒక బార్‌లో జరుపుకున్నారు... ఇక ఈ దేశం ఎటు పోతోందో ఆలోచించు" అన్నాను ఆవేదనగా!

జానకి మాట్లాడలేదు!

కొన్ని క్షణాలు గడిచాయి!

"జానకీ! తలనొప్పిగా వుంది! కొంచెం కాఫీ తెచ్చి పెట్టు" అన్నాను.

జానకి లోపలి కెళ్ళి పది నిముషాల్లో– కాఫీ కప్పుతో తిరిగొచ్చింది!

కప్పు నా కందించి .. నా ప్రక్కనే కూర్చుంది!

"దేశం సంగతి అటుంచండి– మీరు ఆ కుర్రాడిని క్లాసులో కొట్టారు కదా! అతడు మీ మీద కోపం పెంచుకుంటాడేమో...." అంది.

జానకి మనస్సులోని భావం నా కర్థమైంది!


ఆ కుర్రాళ్ళు ఏ సందులోనో నన్ను పట్టుకుని కొడతారని భయపడుతోంది!

అలా జరగడానికి అవకాశం వుంది కూడా.... వాళ్ళు తప్పకుండా నాపై పగ పెంచుకుంటారు! ప్రతీకారం తీర్చుకుంటారు.... కానీ నేను దానికి భయపడటం లేదు.

"ఏం మాట్లాడరేం?"

ఆమె భయం నిజమని చెప్పి– ఆమెని బాధించడం ఇష్టం లేకపోయింది!

"ఆఁ... వాళ్ళ మొహం.... ఏం చెయ్యరు... అవసరమైతే పోలీసుల సహాయం తీసుకుంటాలే" అనేశాను తేలిగ్గా.



ఏదయినా కొన్నాళ్లపాటు మీరు జాగ్రత్తగా వుండండి చీకటి పడ్డాక బయటికి వెళ్లకండి ' అంటూ జాగ్రత్తలు చెప్పింది

అలాగే! అని తలూపాను

ప్రస్తుతం నేను ఆ కుర్రాళ్ల గురించి ఆలోచించడం లేదు భుజం నిండుగా కొంగు కప్పుకుని- ఏడుస్తూ క్లాసు నుండి వెళ్లిపోతున్న సరస్వతే నా ఆలోచనల నిండా నిండిపోయి వుంది!

★ ★ ★ ★ ★ ★

మర్నాడుదయం నేను మామూలుగా కాలేజీకి వెళ్లాను!

నేను వెళ్లేసరికి కాలేజీ ఎప్పటిలా లేదు సందడిగా- కోలాహలంగా వుంది! ఆ హడావుడి దేనికో అర్థం కాలేదు! ఆఫీసు రూము కెళ్లి రిజిష్టర్లో సంతకం చేసి స్టాఫు రూముకు వెళ్లబోతుండగా- ప్యూను వచ్చి- 'ప్రిన్సిపాల్ గారు రమ్మంటున్నారు' అన్నాడు!

నేను ఆయన గదిలో కెళ్లాను!

'గుడ్‌మార్నింగ్ సార్!' అన్నాను!

"కూర్చోండి మూర్తిగారూ" అన్నాడాయన

నేను కూర్చుని, 'ఎందుకో పిలిచారుట" అనడిగాను

'పిల్లల గొడవ విన్నారా?" అన్నాడాయన

కళ్లజోడు తీసి చేతిలో పట్టుకుంటూ, 'కాలేజీ చాలా సందడిగా వుంది కానీ కారణం ఏమిటో నాకు తెలీలేదు అన్నాను!

కారణం మీరే మీరు నిన్న క్లాసులో- ఒక కుర్రాడిని కొట్టారుట కదా! దానికి వాళ్లు మిమ్మల్ని క్షమాపణ అడుగుతున్నారు లేకపోతే స్ట్రైయిక్ చేస్తారుట అన్నాడు

అయితే, వాళ్లిలా నాపై కక్ష సాధిస్తున్నారన్న మాట అనుకుంటూ- ప్రిన్సిపాల్‌కు నిన్న క్లాసులో ఏం జరిగిందో వివరించి చెప్పాను

"సార్ నా క్లాసులో ఒక కుర్రాడు అలా ప్రవర్తిస్తే ఆ కుర్రాడిని శిక్షించటం, ఉపాధ్యాయుడిగా నా కర్తవ్యం - అన్నాను'

నిన్ను క్షమించలేను

"మూర్తిగారూ! మీరు చాలా అమాయకంగా మాట్లాడు తున్నారు! గురువు శిక్షిస్తే, శిష్యులు నోర్మూసుకుని వూరుకోడానికి ఇది త్రేతాయుగం కాదండీ కలియుగం అసలు వాళ్లను శిక్షించే అధికారమే మనకు లేదు' అన్నాడాయన

నాకాయన మాటలు బొత్తిగా రుచించ లేదు

"ఎందుకు లేదు సార్! పిల్లలకు చదువు చెప్పడంతో పాటు వాళ్లని సరైన దారిలో పెట్టడం కూడా మన బాధ్యతే అందులోనూ సోదరిలాటి సాటి విద్యార్థినిపై అంతటి దౌర్జన్యం మన కళ్ల ముందే చేస్తుంటే వూరుకో గలమా? నేనే కాదు నా స్థితిలో మీరున్నా అలాగే ప్రవర్తిస్తారు" అన్నాను కొంచెం తీవ్రంగానే

"నేనా? అబ్బే లేదు లేదు ఆయన తడబడి పోయాడు!

ఆయనకు కుర్రాళ్లంటే చాలా భయం ఆ విషయం కాలేజీలో అందరికీ తెలుసు. నా స్థానంలో ఆయన వుంటే ఆయన వాళ్ల నేమీ అనడు ఆయనే క్లాసులో నుండి బయటి వస్తాడు! ఆయన విషయం తెలిసీ ఆయనని రెచ్చగొట్టడానికి అలా అన్నాను కానీ ఆయనలో చలనం కన్పించ లేదు

అసలు- ఆయన గట్టిగా నిలబడక పోవడం వలనే మా కాలేజీ కుర్రాళ్లకు చిన్న చిన్న విషయాల గురించి సమ్మె చేయడం అలవాటయి పోయింది!

బయట కుర్రాళ్ల అరుపులు మరీ ఎక్కువగా వినిపిస్తున్నాయి!

"చూశారా! కుర్రాళ్లు మరీ రెచ్చిపోతున్నారు మీరు వెంటనే ఏదో ఒక నిర్ణయానికి రావాలి" అన్నాడాయన. కంగారుపడుతూ .

ఆయన వాలకం నాకు చిరాకుని కలిగించింది కుర్రాళ్లని చూసి భయపడే ఈయన ప్రిన్సిపాలా?

"ఏం చేయమంటారు?" విసుగ్గానే అన్నాను

'మీరు క్షమాపణ చెప్పుకోవడమే మంచిది" అన్నాడాయన!

నాకాయన వేపు చూడటానికే అసహ్యమేసింది

ఆయన అధికారం మాలాటి ఉపాధ్యాయుల మీదే ఉపాధ్యాయులంటే ఇటు విద్యార్థులకు అటు ప్రిన్సిపాల్‌కూ ఇద్దరికీ లోకువే

ఒక బాధ్యతాయుతమైన పదవిలో వున్న మీలాటి వ్యక్తి మాట్లాడవలసిన మాటలేనా ఇవి? తనతో పాటు చదువుకుంటున్న విద్యార్థినిని, సోదరిలా భావించాల్సిన ఆడపిల్లను అంత ఘోరంగా అవమానించిన ఆ కుర్రాడికి నేను క్షమాపణ చెప్పాలా! అది నా కంఠంలో ప్రాణం వుండగా జరగదు

మెల్లగా దృఢంగా చెప్పాను

ఆయన ఏదో అనబోతుండగా - ఇద్దరు లెక్చరర్లు లోపలకు వచ్చారు

సార్! కుర్రాళ్లు క్లాసులకు రారుట మాకు ఫస్టవరు క్లాసుంది ఏం చేయమంటారు!" అని అడిగారు!

"అవునండీ వాళ్లు రారు ఎలా వస్తారు? ఈయన ముందు వాళ్లకు క్షమాపణ చెప్పాలి! ఆ తర్వాతే వాళ్లు క్లాసులకు వస్తారు "ప్రిన్సిపాల్ నాపైవున్న కసిని మాటల్లో చూపాడు

"క్షమాపణ ఎందుకు?' అనడిగారు వాళ్లు!

ఆయన కారణం వివరించాడు మరో పది నిముషాల్లో కుర్రాళ్లు ఎందుకు సమ్మె చేస్తున్నారో లెక్చరర్లందరికీ తెలిసిపోయింది! ఉపాధ్యాయుల్లో రెండు వర్గాలు ఏర్పడ్డాయి కొంతమంది నన్ను క్షమాపణ చెప్పమని- మరికొంత మంది వద్దని నాకు సలహాలివ్వడం ప్రారంభించారు! నేను కాదనలేదు అంగీకరించలేదు మౌనంగా కూర్చున్నాను!

కుర్రాళ్లు ప్రిన్సిపాల్ రూము ముందు నిలబడి నాకు వ్యతిరేకంగా నినాదాలివ్వసాగారు

ప్రిన్సిపాల్‌కి కంగారుగా వుంది వాళ్ల అరుపులు ఆయన బ్లడ్ ప్రెషర్‌ని ఎక్కువ చేస్తున్నాయి

ప్యూను వారిస్తున్నా వినకుండా - అతనిని నెట్టుకుంటూ కుర్రాళ్లు లోపలికి వచ్చారు

వాళ్లని చూసి ఆయన మరింత భయపడ్డాడు!

"ఏమిటిది? మీరంతా ఎందుకిలా లోపలికి వచ్చేశారు " అనడిగాడు కంగారుగా

'సార్! మీరు ఆ మాష్టారి చేత మా వాడికి క్షమాపణ చెప్పించండి. మేము క్లాసుల్లోకి అడుగుపెట్టం. ఎన్ని రోజులైనా సరే' అని చెప్పి వెళ్లారు.

ప్రిన్సిపాల్ నా వేపు చూశాడు. ఆయన చూపుల్లోని భావం నాకర్థమైంది. క్షణాల మీద ఒక నిర్ణయానికి వచ్చేశాను.

"సార్! కుర్రాళ్లనందర్నీ ఎసెంబ్లీ హాల్లోకి రమ్మని చెప్పండి. నేను వాళ్లతో మాట్లాడతాను" అన్నాను.


నా మాటలు వినగానే ఆయన ముఖంలో ఎంతో ప్రశాంతత కనబడింది. తలపై నుండి పెద్ద భారం దిగిపోయినట్లు హాయిగా వూపిరి పీల్చాడు.

"అమ్మయ్య... అయితే చివరకు క్షమాపణ చెప్పడానికి ఒప్పుకున్నారన్న మాట.." అన్నాడు ప్రిన్సిపాల్.

ఉపాధ్యాయుల్లో కొందరు ఆనందం కొందరు



దేశం మొత్తంమీద వారకళను సంస్కృతంలో చదివిన ముఖ్యమయిన మహిళ కుమారి దాశరం ఉమామహేశ్వరికి ఇటీవల ఢిల్లీ ఆంధ్రా అసోసియేషన్ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్రపతి జ్ఞాని జెయిల్‌సింగ్ అవార్డు బహూకరించారు. ఈమె కులశేఖరపురంలోని శ్రీ సర్వారాయ హిందూ పాఠశాల విదార్థిని.



కోపంగానూ నా వేపు చూశారు!

పావు గంటలో విద్యార్థులందరూ ఎసెంబ్లీ హాలులో సమావేశ మయ్యారు

వాళ్ల ముఖాల్లో విజయోత్సాహం కనబడుతోంది. బహుశ నన్ను సాధించానని ఆనందిస్తున్నారేమో నేను మైక్ ముందు నిలబడి కంఠం సవరించుకున్నాను

విద్యార్థులారా

ఈ సమ్మెను ఎందుకు చేస్తున్నారో మీలో కొందరికి తెలీక పోవచ్చు తెలిసినా దానిలో నిజానిజాలు అర్థం కాకపోవచ్చు జరిగింది చెప్పడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను నిన్న నేను పాఠం చెప్తున్నప్పుడు ఒక విద్యార్థి. సాటి విద్యార్థిని యొక్క జాకెట్టు వెనక భాగాన్ని కత్తిరించాడు దానిక్కారణం మరేమీ కాదు . తోటి విద్యార్థులతో పందెం కట్టాడుట. దాన్ని గెలవడం కోసం ఆ విధంగా సాటి విద్యార్థిని అవమానించాడు. ఆమె ఏడుస్తూ వెళ్లిపోయింది నేనా దారుణాన్ని చూసి సహించలేక ఆ కుర్రాడిని చెంప దెబ్బ కొట్టి బయటికి నడవమన్నాను అదీ కారణం.. డియర్ స్టూడెంట్స్ మీరందరూ సమ్మెలో పాల్గొన్నారు. కాబట్టి మీరు కూడా ఆ విద్యార్థి చేసిన పనిని సమర్థిస్తున్నారని అర్థమవుతోంది. ఆ విద్యార్థి తాను చేసిన ఈ పనికి సిగ్గుపడకపోగా నన్ను క్షమాపణ కోరుతున్నాడు. నాకేదో అవమానం కలిగిందని బాధ పడటం లేదు. ఈ సంఘం ఏమైపోతోందోనని ఆందోళన పడుతున్నాను మిమ్మల్ని నేకొన్ని ప్రశ్నలు అడుగుతున్నాను మీతో పాటు చదువుకుంటున్న అమ్మాయిలకు మీరిచ్చే గౌరవం ఇదా! మీ సోదరిని కూడా ఇలా నలుగురిలో అవమానం చేస్తారా? మీకు తల్లి – అక్క – చెల్లిలు.. అనే విచక్షణ లేదా? ఈ నాడు ఆ అమ్మాయికి జరిగిన అవమానం.. రేపు మీ చెల్లిలికి జరిగితే చూసి సంతోషిస్తారా?

ఇన్నాళ్ళూ నేను పాఠం చెప్తోంది ఇలాటి నీతిలేని వాళ్లకూ మూర్ఖులకూ అని ఇప్పుడే తెలిసింది!

మీలాటి వ్యక్తులకు అడవి మృగాలకు పాఠం చెప్పి నన్ను నేనిక కించపరుచుకోలేనని అందుకే నేను నా లెక్చరర్ పదవికి రాజీనామా ఇస్తున్నాను " అని చెప్పి క్రిందికి దిగిపోయాను

క్షణకాలం హాలంతా నిశ్శబ్దమైపోయింది! బహుశ నేనటువంటి నిర్ణయానికి వస్తానని ఎవరూ వూహించి వుండరు.

ప్రిన్సిపాల్ నా దగ్గరకొచ్చి ఏదో అనబోయాడు! కానీ నేను విన్పించుకోకుండా కాలేజీ బయటకు వచ్చేశాను

* * * *

ఇంటికి వచ్చి జానకికి నా నిర్ణయం చెప్పాను జానకి బాధ పడలేదు. పైగా చాలా ఆనందించింది

"పోనీండి. వెధవ వుద్యోగం చదువక్కర్లేని, ఆ కుర్రాళ్లకు పాఠాలు చెప్పేకంటే మన పల్లెటూరు కెళ్ళి మనకున్న రెండెకరాలను దున్ను కొనడం మంచిది. " అంది జానకి

జానకి అలా అనడం నాకెంతో తృప్తినిచ్చింది

ఆ రాత్రి నాకు మాత్రం చాలా హాయిగా నిద్ర పట్టింది.

రెండు రోజులు గడిచాయి.

మూడోరోజు ఉదయం పేపరు చదువు కుంటుండ గా... ఏదో నా కాళ్ల మీద చల్లగా పాకినట్లయింది.

వులిక్కిపడి చూశాను రవీంద్ర నా కాళ్ల మీద పడి ఏడుస్తున్నాడు.

నేను కంగారు పడ్డాను

చేతిలోని పేపర్ని పక్కన పెట్టి . అతడిని లేవదీశాను.

ఏమిటిది? రవీంద్రా ఏడుస్తున్నా వెందుకు? ఛ ఛ అంటూ కళ్ళు తుడిచాను

"నన్ను క్షమించండి మాష్టారూ" అన్నాడు ఏడుస్తూ

నాకు అతని మాటలు చాలా ఆశ్చర్యం కల్గించాయి

"రెండ్రోజుల క్రితమే నా మీద పగబట్టి క్షమాపణ అడిగిన కుర్రాడు ఇతడేనా?.. ఈ మార్పుకు కారణం ఏమిటి? అయినా ఈ మార్పు నిజమా? నటనా? ఆలోచించసాగాను

"మాష్టారూ! నేను చాలా ఘోరమైన తప్పు చేశాను. నన్ను క్షమించండి.

"రవీంద్రా! నీలో మార్పు వచ్చినందుకు నాకు చాలా ఆనందంగా వుంది కానీ నువ్వు నన్ను కాదు క్షమాపణ అడగాల్సింది నీ చేత అవమానింపబడిన సరస్వతిని అడుగు . వెళ్ళు " అన్నాను.

రవీంద్ర తలొంచుకుని నిలబడ్డాడు

'ఏం? సరస్వతిని . అడగడం అవమానంగా భావిస్తున్నావా?" కొంచెం కోపంగా అన్నాను

"కాదు. సార్ "

"మరేమిటి?"

"సరస్వతి ఆత్మహత్య చేసుకుంది సార్."

పిడుగుపడ్డట్లు నిశ్చేష్టుడనై పోయాను

"నిజంగానా "

"అవును సార్ నావల్లనే ఈ ఘోరం జరిగింది సార్. నన్ను క్షమించండి "

మళ్లా నా కాళ్ల మీద పడ్డాడు.

నేను కాళ్లను వెనక్కు లాక్కుని, "రవీంద్రా! నీలోని మార్పుకు కారణం . ఆమె మరణమే అయితే. నీది క్షమించరాని మహాపరాధం రవీంద్రా! నీవు హంతకుడివి! వెళ్ళు నా కంటికి కనబడకుండా వెళ్ళు" బాధ – కోపం పెనవేయగా భారంగా లో పలకు వచ్చి తలుపేశాను □



ఎన్. కె. ఆర్. పర్లాకిమిడి

★ అభ్యుదయ వాదికి మీరిచ్చే సలహా?

● తిరోగమన వాదులని తిట్టుకుంటూ అభ్యుదయం మరిచి పోవద్దని.

ఎమ్. ఎస్. గజపతినగరం

★ బ్రాందీ షాపులో పైన బోర్డు బ్రాందీ షాపు అని రాస్తారెందుకు? విస్కీ షాపు అని ఎందుకు రాయరు కె. రా.గారూ!

● చేపల షాపులో మాత్రం ఎన్ని రకాలుండవు? ఎవరికి కావలసినవి వారు కొనుక్కుంటారు. కూరల మార్కెట్టులో మటుకు? ఉన్న కూరగాయల పేర్లన్నీ బోర్డులో రాస్తారా? ఇదీ అంతే. బ్రాందీ షాపు కెళ్ళి హాయిగా విస్కీవుందా అని అడగండి? డబ్బిచ్చి పట్టుకుపో అంటాడేమో నాకు తెలియదు! వస్తున్న కార్టూన్లను పట్టి చూస్తే..... తాగాక డబ్బు సంగతి మరచి పోతారేమో ననిపిస్తుంది!

వి. వి. ఎన్. ఎమ్. హైదరాబాదు

★ పొగడ్తలకి లొంగని వారుండరు. నిజమేనా?

● నిజమే – చిరుగాలి ఒంటికి తాకితే – మండు వేసవిలో ఎంత బాగుంటుంది! పొగడ్త అంతే. కాని ఒక్కటి మరిచిపోతూంటారు – ఈ చిరుగాలీ పొగడ్త – ఒకటే బరువు. ఉహ్? అంటే హాయం.

★ ప్రజాస్వామ్యానికి ఆధారం ఏమిటి?

● నీతి అనుకొండి. అంతకంటే నమ్మకం ఏమిటంటే చెప్పొచ్చును! అతి సామాన్యులలో అత్యద్భుత చాకచక్యం వుండొచ్చునన్న నమ్మకం – రక్షగా పదే పదే- ప్రజలు దీన్ని కోరుకుంటూ – వుంటారు. పెద్దలు దీన్నే – 'బెస్టు ఆఫ్ ది బాడ్ బార్గెయిన్' అంటూ వుంటారు.

పి. బి. జిల్లేడుపల్లి

★ ఏ కార్యక్రమానికేనా ముందు విఘ్నేశ్వర పూజ చేస్తారెందుకు!

● పని సవ్యంగా ముగియదన్న నమ్మకంతో. మనం –సారా దేవుడంటే నమ్మేవాళ్ళు విఘ్నేశ్వర పూజో, కొబ్బరికాయ కొట్టడమో చేస్తే – నమ్మనివాళ్ళు వినాయక విగ్రహం పగల కొట్టడమో, చావు బాజా వాయించడమో చేస్తారు. రెండూ అలవాట్లే. సంప్రదాయంగా మార్చేశారనుకుంటా.

★ మనసు ఏ ఆకారంలో వుంటుంది?

● మీరే వూహలు పొదిగితే – అదేనండీ మనసు – అంచేత అదే ఆకారం దాలుస్తుంది!

★ అన్ని ప్రశ్నలకి బదులిస్తున్నారు కదా? అయితే అవధాన్లు అయినట్టేగా?

● అవధానం ఆషామాషీ విషయం కాదని ఏ సుబ్బన్న శతావధాని వంటి వారినడిగినా చెప్తారు. దానికి – విస్తృత విజ్ఞానమే కాదు– కేంద్రీకరించ కల మానసిక శక్తి కావాలి. నేను జవాబులు చెప్తాను – అదీ ప్రశ్నలు చదివి! దీన్ని కిలెరిగి వాత అనండి ఫరవాలేదు. అవధానం అనకండి– అపచారం.

ఎస్. పి. ఎన్. కోటబొమ్మాళి

★ రామలక్ష్మిగారూ! రూపం లేని దేవుళ్ళను మొక్కడం - పూజలు జాతరలు చేయడం, చిలక జోస్యాలు చెప్పించు కోవడం మన సమాజంలో కొందరు జరుపుతారు కదా. వీటిపైమి అభిప్రాయం?

● నా అభిప్రాయం దేనికి? చేసే వారు– మానరు. చేయనివారు – చేయడం ప్రారంభించరు. ఒకటి మటుకు చెప్పగలను. పూర్వం దేవుడిని యీసడించిన తమిళ ప్రభుత్వం - ఎం. జి. ఆర్. జబ్బుతో– భక్తులై – యాత్రలు చేస్తున్నారు. అంచేత భయం మనిషిని మూఢభక్తి వేపు మళ్లిస్తుందేమో అనిపిస్తుంది నాకు.

కె. ఎమ్. డి. కాకినాడ

★ టి. వి. లో రామాయణం బాగుంటున్నది. క్రికెట్టు వారానికి రెండు రోజులు చూపిస్తున్నారు. క్లాసులు ఎగగొట్టి పిల్లలు టి. వి. దగ్గర కూర్చోడం, చిన్న పిల్లలు సహితం పెద్ద బంతులతో క్రికెట్ ఆడి దెబ్బలు తగుల్చు కోవడం... జరుగుతోంది. ఏమిటీ మోహరింపు?

● ఏం చేస్తాం! ముందుకు పోయే కాలాన్ని వెనక్కు తిప్పలేం కదా?! ఆధునికీకరణ నాగరికతకు తప్పదు. అందుకు అన్నిటిలో లాగానే కొందరు బలికాకా తప్పదు. కొంత కాలం పోతే విలువలు– మళ్లీ నేలమీద నిలబడ వచ్చేమో – చూడాలి. వినలేదా కొత్త బిచ్చగాడు పొద్దెరగడన్న సామెత?

యు. ఎమ్. కె. ఆర్. వాస్కో, గోవా

★ **ఆడపిల్ల తల్లి తండ్రులు ఒక పురుషునకు కట్నం కానుకలు యిచ్చి తమ కుమార్తెను యిచ్చి పెళ్లి చేస్తూ పెళ్లికుమారుని కాళ్ళు ఎందుకు కడుగుతున్నారు? అలా చెయ్యడం తప్పుకాదా?**

● **కట్నం కానుకలు యిచ్చి– పిల్ల నివ్వడం, మొదటి తప్పు. పిల్ల నెత్తిన డబ్బేడితేగాని పెళ్లికి సిద్ధంకాని పెళ్లి కొడుకులని– ముందు– వదలాలి. ఇక కాళ్ళు కడగడం అంటారా? చాదస్తం. సంప్రదాయం. బహుశా పాత కాలంలో ఏ ఇల్లూ పూళ్లూ జోళ్ళు లేకుండా తిరిగే బ్రహ్మచారిని పిలుచుకొచ్చి (కాశీయాత్ర!) పిల్లనిస్తామనడం అలవాటేమో– మరి అలాంటి కాళ్ళు కడగాలికదా! కాళ్ళు కడిగి కన్యాదానం చేయడం– చాలా హుందాగా వుండేది. కాని ఇప్పటి పరిస్థితులలో– అది శుద్ధ దండగ.**

★ **స్త్రీకి జరిగే అన్యాయాలను ఎదిరించేది స్త్రీలా? పురుషులా?**

● **పురుషులే? వారేకద కారణజన్ములు!! కారకులు కూడా!! తమకి ధైర్యంగా అన్యాయాలని ఎదుర్కొనే ధైర్యం స్త్రీలే అలవరచుకోవాలి. కాని కర్మ! ధైర్యం అనేది ఒంటరి. అది పెరగడానికి 'ఆశ' మీద నమ్మకం వుండాలి - ఈ నాటి చదువుకున్న, చదువుకోని, ఆర్జించే, ఆర్జించని, – స్త్రీలకు ఆశకు తావేది?!**

ఎస్. బి. ఏ. మద్రాసు


★ **ఆశల ఆరాటంలో జీవన పోరాటంలో ముందుకు దూసుకు పోతున్న నేటి అధునాతన యువతీ యువకులకు మీరిచ్చే సలహా?**

● **మనం సలహా చెప్పడం– వాళ్ళు వినడమూనా? పొరపాటు. నేడు దేశాన్ని ఏలుతున్నది యువతేకదా?! అంచేతనే ఆశలు– ఆరాటం, పోరాటం– ఫలితం అన్నీ వారి బాధ్యతే.**

ఎస్. ఎస్. ఆర్. హైదరాబాదు

చాలా రోజులనుంచి ఒక సమస్య ఎదురౌతోంది. ఇంటికి ఇల్లాలు దీపం అయితే– మరి భర్త ఏమైనట్లు?

● **స్విచ్! కాదా? ఇల్లాలు దీపమై వెలగాలన్నా, కాగడా అయి కాలిపోవాలన్నా– స్విచ్చి ఆమె చేతుల్లో లేదుకదా!** □



మేపురంగులనిచ్చే పసుపు బంగరు
యాత్రలకు కారణం ఆయుర్వేద మూలికలే.

హిమానీ గోల్డ్


టర్మరిక్ క్రీమ్ మరియు సబ్బు

ఎవరికి తెలియదు చర్మ సౌందర్యాలకు పసుపు ఎంత సహాయ కారిణి అని. కానీ యీ తొందర రోజులలో శనగపిండితో కలిపి ప్రతి దినం ఎవరు వాడతారు... శనగపిండి లేకుండా కేవలం పసుపు మాత్రం కలిసి ఉన్న చర్మ సౌందర్య సాధనాలు ఎలా చర్మాన్ని కాపాడగలవు ?

సంవత్సరాల తరువాత యీ సమస్యకు సమాధానంగా కనిపెట్టారు భారత విఖ్యాత రవీంద్ర పురస్కార విజేత శ్రీ శివకాళీ భట్టాచార్యగారు సౌందర్య సాధనాలలో కలిపెందుకు గాను పసుపుతో సహా తులసీ, గోరింట వట్టి వేప్ప, చందనం మరియు పద్మకముతో వనమూలికల గుణములు కలిపినట్లయితే చర్మ సౌందర్యాలకు పసుపు ఇస్తుంది ఒక ప్రత్యేకతను. శనగపిండి లేదే అన్న సమస్య మరి లేదు. సంపూర్ణ బంగరు ఛాయలు అలా నిలుస్తాయి.

ఔను—ఆయుర్వేదపు యీ అమూల్య అన్వేషణా ఫలితం లభిస్తోంది పూర్తిగా హిమానీ గోల్డ్ టర్మరిక్ క్రీమ్ లేక హిమానీ గోల్డ్ టర్మరిక్ సబ్బులో సదా. ఇదే భారత దేశంలో ప్రప్రథమం.

ఇప్పుడు మీ చర్మంలో క్రీమ్ మరియు సబ్బుల యొక్క ఆయుర్వేద గుణం అతి సహజ సౌందర్యాలతో మిళితమై శరీరం బంగరు ఛాయలతో మిరిమిట్లు గోలుస్తోంది.
ఔను—అందరు అందాలను రెప్ప వేయకుండా చూస్తారు.






శాస్త్రాలలో వర్ణించబడిన వన ఔషధాల శ్రేష్టగుణములు:



పసుపు : ముఖావికిస్తుంది అందాల ఆహ్లాదాలను.


గోరింట : రంగురూపాలను అధిక కాంతివంతం చేస్తుంది.


తులసి : చర్మంపైన మరకలను నిర్మూలిస్తుంది.


చందనం : ఆరిన చర్మాలకు అందాల నిస్తుంది.


పద్మకము: చర్మ రోగాలను నిర్మూలించి జీవాణువులను నాశనం చేస్తుంది.


★కొబ్బరినూనె :చర్మ కోమలత్వాన్నిచ్చి సహజ సౌందర్యాన్నందిస్తుంది.


★వేపనూనె : జీవాణువులను నష్టపరచి చర్మరోగాలను నిర్మూలించేందుకు దోహదాన్నిస్తుంది.
★ సబ్బులో మాత్రమే.

హిమానీ గోల్డ్ టర్మరిక్ క్రీమ్ మరియు సబ్బు

ప్రతీ స్త్రీ సౌందర్య అందాలు స్వప్న సౌందర్య భ్రాంతులు

HG/2 TEL (R)

తాజ్‌మహల్

దేవినేని ఉష

టీనగర్ బస్ స్టాప్‌లో బస్ దిగాడు వంశీ తలవంచుకుని గబగబా ముందుకు సాగాడు

ఎదురుగా రెండు అంతస్తుల బిల్డింగ్ దానికి కాస్త దూరంగా ఆగాడు

పక్క నుండి పోయే వ్యక్తిని అడిగాడు సినిమా నటి నర్మద ఇల్లు అదేనా' అంటూ ఇంగ్లీషులో

అవును"అంటూ అతనూ ఇంగ్లీషులో నే జవాబు ఇచ్చి ముందుకు సాగిపోయాడు

చేతిలోని బ్యాగ్ బరువుగా ఉంది దాన్ని పదిలంగా మెయిన్‌రోడ్ మీద పెట్టాడు

షర్ట్ జేబు తడుముకున్నాడు ఖాళీ- పాంట్ జేబులో చెయ్యి పెట్టాడు ఒక సిగరెట్ దొరికింది అగ్గిపెట్టె కూడా ఆ సిగరెట్‌తో వచ్చింది

సిగరెట్ వెలిగించి తృప్తిగా పీల్చాడు ప్రయాణంలో అలసిపోయిన శరీరం హాయిగా రిలీఫ్ పొందింది

ఒకసారి తలవంచి తనను చూసుకున్నాడు దుమ్ము 'కొట్టుకుపోయిన దుస్తులు, వడలిన శరీరం ఎక్కువగా స్మోకింగ్ చేయడం వలన నల్లగా బండబారిన పెదవులు సరైన నిద్రాహారాలు లేక గుంటలుపడ్డ కళ్ళు

అతని పెదవులపై విరక్తి పూర్వకమైన నవ్వు విరిసింది సిగరెట్ చివరి వరకూ కాలి వేళ్ళు చురుక్కుమన్నాయి చేయి విదిల్చాడు నుసి రాలిపడింది

తిరిగి బ్యాగ్ భుజాన తగిలించుకుని కదిలాడు ఆ రెండంతస్తుల బిల్డింగ్ దగ్గర ఆగాడు గేటు లాక్ చేసి ఉంది గూర్ఖా ఆ గేటు ముందు స్టూల్ మీద కూర్చుని ఉన్నాడు

అప్పటికి సమయం రాత్రి తొమ్మిది గంటలు అవుతోంది అయినా గేటుపైన ఉన్న మెర్క్యురీ లైటు కాంతిలో అక్కడ పట్టపగల్లా వెన్నెలలా ఉంది లోపల బిల్డింగ్ కూడా దీపాల కాంతిలో తేజోమయంగా కనబడుతోంది

గూర్ఖా వంశీని చూసి నిర్లక్ష్యంగా తలతిప్పుకున్నాడు వంశీలా కాలినడకన వచ్చిన మనుషులకు అక్కడ వాల్యూలేదు

కారులో వస్తే సలాంకొట్టి గేటు బార్లా తీస్తాడు

నర్మదగారున్నారా' అచ్చు తెలుగులో అడిగాడు వంశీ ఇంగ్లీషులో అడిగితే అతనికి అర్థం కాదని తెలుసు

లేరు నిర్లక్ష్యంగా అన్నాడు గూర్ఖా తెలుగులో నే

నేను అరగంట క్రితం ఫోన్ చేశాను ఉన్నారని విన్నాను నన్ను లోపలకు వెళ్ళనీయి వంశీ అన్నాడు

వెళ్ళవయ్యా బాబూ!! ఇలా అందర్నీ లోపలకు పంపిస్తే నా ఉద్యోగం ఊడుతుంది కోపం ప్రదర్శించాడు గూర్ఖా

అంతేకాదు ముందుకు వస్తున్న వంశీని వెనక్కి తోసివారేశాడు బ్యాగ్ కింద పడబోయింది దాన్ని చప్పున పట్టుకున్నాడు వంశీ అతని కళ్ళు కోపంతో ప్రజ్వరిల్లసాగాయి

'నర్మదా!! నర్మదా' భువనాలు అదిరిపోయేలా కేకలు పెట్టాడు

బాల్కనీలోకి వచ్చింది నర్మద ఆమె ఆంధ్రుల ఆరాధ్య నటి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ బాషల్లో అశేషంగా నటిస్తున్న ప్రఖ్యాత నటీమణి

అంత గొప్ప నటి తన్ను పేరు పెట్టి పిలిచేది ఎవరా!! అన్న కోపంతో బాల్కనీలోకి వచ్చింది

అక్కడగేట్ దగ్గర గూర్ఖాతో ఘర్షణ పడుతున్న వంశీని చూసింది ఆమె నిర్విణ్ణురాలయింది

దాదా!! అతన్ని లోపలకు పంపు కేకపెట్టింది

అంతే నాగస్వరం విన్న తాచులా గూర్ఖా వంశీతో ఘర్షణ ఆపేసాడు తాళం తీసి గేట్ తెరిచాడు

వంశీ విజయగర్వంతో లోపలకు నడిచాడు

నర్మద ఎదురు వచ్చింది

ఆమె శరీరం ఏమీ మారలేదు స్లిమ్‌గా, మంచి కాంతితో వెలుగుతోంది

ఆమెలోని అందం సెల్యులాయిడ్‌పై మరింత మెరిసి పొగలుగుతుంది అందుకే ఆమె సినిమా రంగంలో ప్రముఖ నటిగా అందరి ప్రశంసలు అందుకో గలుగుతోంది

నర్మద వంశీని చూసి చిరునవ్వు నవ్వింది

వంశీ ఏదో మాట్లాడబోయాడు

ప్లీజ్!! మనం ఉదయం మాట్లాడుకుందాంమీరు ఇప్పుడు చాలా దస్సిపోయి ఉంటారు వెళ్ళండి అంటూ పనిమనిషిని పిలిచి అతన్ని అప్పగించింది

నర్మద అలా అనడానికి కారణం ఉంది ఆమె తన రూమ్‌లో ప్రస్తుతం ఒక నిర్మాత వద్ద నుంచి అతని చిత్రంలో తను నటించబోయే హీరోయిన్ పాత్ర గురించి చర్చిస్తోంది అందుకే ఆమె తన గదిలోకి వెళ్ళిపోయింది

వంశీ వదనం మ్లానమైంది

నర్మద సినిమా నటేకాదు లక్షలు ఆర్జించింది ఇంకా ఆర్జిస్తుంది ఆఫ్టాల్ సామాన్య మానవుడు తను అనుకున్నాడు

నర్మద నిర్మాతను సాగనంపేసరికి టైమ్ అర్ధరాత్రి పన్నెండు గంటలు ఇరవై నిమిషాలు అయింది ఆమె గెస్ట్ రూమ్‌లోకి వెళ్ళింది

సింగిల్‌కాట్‌పై నిద్రపోతున్నాడు వంశీ ప్రయాణంలో అలసిపోయిన అతనికి క్షణాల్లో నిద్ర పట్టేసింది

చిక్కి శల్యం అయిన అతని ఆకారాన్నిచూసింది నర్మద కళ్ళు మసకబారాయి వెనక్కి తిరిగి తన గదిలోకి వెళ్ళి పోయింది

మెత్తని ముఖమల్ పరుపు మీద పడుకున్న నర్మదకు నిద్రరావటంలేదు ఆమె హృదయంలో వంశీ రూపమే కదలాడుతోంది

వంశీ ఉత్సాహవంతుడైన యువకుడు డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నాడు

నర్మద కాలేజీ బ్యూటీ ఆ ఇద్దరి మధ్యా ఏర్పడిన స్నేహం ప్రేమగా పుష్పించింది

ఫలితంగా వంశీ అయిన వారందర్నీ ఎదిరించి నర్మదను వివాహం చేసుకున్నాడు అతనికి త్వరలోనే చాలా చిన్న జాబ్ దొరికింది

అందగత్తె అయిన నర్మదకు ఆ డబ్బు తృప్తిగా ఉండేదికాదు తనలాటి అందగత్తె పెద్ద పెద్ద భవనాల్లో ఉండాలని ఆమె ఆలోచన

వంశీ అంటే ప్రేమే కానీ, అతను చేస్తున్న జాబ్ అంటే చాలా తేలిక

వంశీ ఎప్పటికప్పుడు నర్మదకు సర్ది చెప్పేవాడు. ఇద్దరం డిగ్రీలు పాసయ్యాం కనుక మంచి జాబే వస్తాయని అప్పుడు తమ జీవితాలు సుఖవంతం చేసుకోవచ్చని

నళిని అనే స్నేహితురాలితో కలిసి నర్మద ఒక సినిమా నటి సన్మానానికి వెళ్ళింది అక్కడ నర్మద అందాన్ని గమనించిన ఒక ప్రొడ్యూసర్ నర్మద ఎడ్రెస్ తీసుకున్నాడు

నర్మద సంతోషంతో తేలిపోతూ ఇంటికి వచ్చి వంశీతో ఆ విషయం చెప్పింది విన్న వంశీ పెదవి విరిచాడు తన భార్య పిచ్చేకాని సినిమావాళ్ళు ఎందుకు వస్తారు అనుకున్నాడు

మర్నాడు ఆ విషయమే విస్మరించి ఎప్పటిలా ఆఫీస్‌కు వెళ్ళిపోయాడు నర్మద మాత్రం ఏదో తెలీని ఆశతో ప్రొడ్యూసర్ రాక కోసం ఎదురు చూడసాగింది ఆ మధ్యాహ్నం రెండుగంటలకు వచ్చాడు ప్రొడ్యూసర్ కుమార్ నర్మద అతనికి సకల మర్యాదలు చేసింది అతని వెంట అతని ఫ్రెండ్ కూడా వచ్చాడు

వాళ్ళు అప్పటికప్పుడు నర్మదతో ఎగ్రిమెంటు రాయించుకుని అడ్వాన్స్ ఇచ్చి వెళ్ళారు ఆ డబ్బుతో ఆమెను మద్రాస్ రమ్మని చెప్పి వెళ్ళిపోయారు

నర్మద ఈస్టరన్ కలర్ కలల్లో తేలిపోయింది సాయంత్రం వంశీ రాగానే పెద్ద పెద్ద కళ్ళు చక్రాల్లా తిప్పుతూ అంతా చెప్పింది ఎగ్రిమెంట్ చూపించింది

వంశీ కోపంతో ఎగిరిపడ్డాడు నా అనుమతి లేకుండా ఎందుకు ఒప్పుకున్నావని నర్మద అతనికి నచ్చ చెప్పింది ఎన్నో ఆశలు చూపించింది

వంశీ లొంగలేదు ఆ ప్రొడ్యూసర్ ఉన్న హోటల్‌కు

వెళ్ళి అగ్రిమెంటు అడ్వాన్సు సొమ్ము ఇచ్చేద్దాం అని పట్టుపట్టాడు.

తన సువర్ణ జీవితంలో అవరోధాలు కల్పిస్తున్న వంశీపైన నర్మదకు చాలా కోపం వచ్చింది.

తన నిర్ణయం మారేది లేదని కచ్చితంగా చెప్పేసింది. వంశీ హతాశుడయ్యాడు.

* * * * * *

వంశీని వంటరివాడిని చేసి నర్మద త్వరలోనే మెడ్రాస్ వెళ్ళిపోయింది. ప్రేమ వివాహం ఇలా విఫలం అయినందుకు వంశీని అయినవాళ్ళంతా హేళన చేశారు. వంశీ అది తట్టుకోలేకపోయాడు.

తనకు తెలిసిన కంట్రాక్టర్ దగ్గర గుమాస్తా ఉద్యోగం చూసుకుని మధ్యప్రదేశ్ వెళ్ళిపోయాడు.

ఆ తరువాత నర్మద జీవితంలో ఎన్నో మార్పులు. ఆమె తన నటనా పటిమతో సినిమా రంగంలో తిరుగులేని ప్రతిభ కల నటి అయింది. ఎంతో డబ్బు కూడబెట్టింది.

అయినా ఆమె జీవితంలో ఏదో వెలితి. ఇంత కాలానికి ఆమె హృదయం పురివిప్పిన నెమలిలా ఆడసాగింది. వంశీ వచ్చాడు. తన ఇంటనే ఉన్నాడు అన్న ఊహ ఆమెలో పన్నీటి జల్లు కురిపించసాగింది.

అతనికి తనపైన కోపం పోయింది. దయతో తనను చేరవచ్చాడు. తాను అన్నిటిలో ఎంత అధికురాలు అయినా అతని ప్రేమ ముందు గడ్డిపోచే. అతని ప్రేమ తిరిగి తనకు లభించబోతోంది. ఇక తన జీవితం పూర్తిగా పరిపూర్ణత చెందుతుంది.

* * * * * *

నర్మద హృదయం మధుర రాగాలు ఆలపిస్తోంది. తెల్లవారు ఝామున నాలుగు గంటల వరకూ నిద్రాదేవత ఆమె దరి చేరలేదు.

నర్మదకు వెళ్ళి తన వంశీ సరసన జేరాలని పించింది.

కానీ అసలే వంశీ తనపై ఎన్నో అపార్థాలతో ఉండి ఉంటాడు. ప్రయాణ బడలిక కూడా తీరకుండా అతన్ని విసిగిస్తే అతను తనపై కోపం పెంచుకోవచ్చు. ఉదయం అతనికి అంతా చెప్పాలి. తను, తన పరిస్థితులు మారినా తన హృదయం మాత్రం అతని రూపంలోనే నిండి ఉందని చెప్పాలి అనేక తలపులతో నర్మదకు అప్పుడు నిద్రపట్టింది.

* * * * * * *

తిరిగి నర్మదకు మెలకువ వచ్చేసరికి పదిగంటలు దాటిపోయింది. ఆమెను నిద్ర లేపే సాహసం ఎవరికీ లేదు.

మెలకువ రావటంతోనే వంశీ గుర్తొచ్చాడు. చరాలున లేచి గెస్ట్ రూం లోకి వచ్చింది. అక్కడ వంశీలేడు. కానీ ఆ గదిలో గ్గాడ్రెజ్ టేబుల్పై తెల్లని పాలరాయితో చేసిన తాజ్‌మహల్ మెరసి పోతూ ఉంది. అది నిన్నంతాలేదు. ఇవాళ ఎలా వచ్చిందో నర్మదకు అర్థం కాలేదు. బహుశః ఏ అభిమానులో వచ్చి ఇచ్చి ఉంటారనుకుంది. పని మనిషిని కేకేసింది. గెస్ట్ ఏరని అడిగింది.

"ఆయన ఉదయం ఏడు గంటలకు వెళ్ళిపోయా రమ్మా"

"ఆ" ఒక్కసారిగా అగాథంలోకి పడిపోతున్నట్టుగా ఆర్తనాదం చేసింది.

'వెళ్ళిపోయారా!! వెళ్ళిపోయే వ్యక్తి ఒక్కరాత్రి కోసం ఎందుకు వచ్చారు??'

"అమ్మా!! ఆ బాబుగారు ఈ తాజ్‌మహల్ బొమ్మ బ్యాగ్ నుండి తీసి అక్కడబెట్టి ఆరు తెచ్చిన బ్యాగ్ ఖాళీగా పట్టుకెళ్ళిపోయారు. అమ్మగారు ఆరు ఒక లెటర్ కూడా ఇచ్చారు."

"లెటరా ఏదీ??" ఆత్రుతగా అడిగింది.

సీతాలు పరుపుకింద పెట్టిన లెటర్ ఇచ్చింది. నర్మద గబగబా విప్పి చదివింది.

"నర్మదా నేను చాలా సంవత్సరాలు మధ్యప్రదేశ్‌లో ఉండి తరువాత ఢిల్లీ వెళ్ళాను. సినిమా నటి కావాలన్న తృష్ణతో నువ్వు నా ప్రేమ తృణీకరించావు. కానీ ప్రేమికుల చిహ్నం అయిన తాజ్‌మహల్ ఎంతో అమరమయింది. నేను కువాయిట్ వెళ్ళిపోతున్నాను. బహుశః ఇక నా జీవితంలో తిరిగి రాలేనేమో. ఎందుకంటే ఈ గడ్డపైన నా ప్రియ భార్యలేదు (నాకు లేదు) ఆమె లేని ఈ గడ్డపై నేను అడుగు పెట్టలేను. అందుకే చివరిసారిగా నిన్ను చూడాలన్న తపన తాజ్‌మహల్‌ను చూస్తుంటే మరింత ఎక్కువ అయింది. నా ప్రేమ అంతా చిన్న తాజ్‌మహల్‌లో పొందు పరచి, అది నీకు కానుకగా ఇవ్వాలని తలచాను. అందుకే నీ ఇల్లు వెదుక్కుంటూ వచ్చాను.

కానీ నీలో కీర్తి అహంకారాన్ని పెంచింది. నువ్వు నన్ను చూడగానే ప్రేమాతిశయంతో అల్లుకు పోలేదు. పైపెచ్చు నన్ను పనిమనిషికి అప్పగించావు.

నా గదికి వస్తావని రాత్రి పన్నెండు అయ్యే వరకూ చూసాను. నువ్వు రాలేదు. అలసి పోయిన నేను నిద్ర పోయాను. అంతేకాదు. ఉదయం ఏడుగంటల వరకూ నీతో సమాగమంకోసం ఎదురు చూసాను. నీవు పడక గదిదాటి రాలేదు. నీలో ఎంతటి నిర్లక్ష్యం నాపై పేరుకు పోయి ఉందో గ్రహించాను.

నా ప్రేమ చిహ్నం అయిన తాజ్‌మహల్ నీకు వదలి వెళుతున్నాను.

ఇంక ఈ జీవితంలో నేను నీకు అడ్డురాను.

సెలవ్

వంశీ"

'ఎంత అపార్థం చేసుకున్నారు వంశీ!! నేను తలచింది ఒకటి అయితే జరిగింది వేరొకటి. తెల్లగా మెరిసిపోయే తాజ్‌మహల్‌ని చేతిలోకి తీసుకుంది. అంత స్వచ్ఛమైన వంశీ ప్రేమ అందులో కనబడింది. ఆర్తిగా దాన్ని గుండెలకు అదుముకుంది నర్మద. ☐





"ఝాన్సీరాణి"లో భానుప్రియ

ఎస్. గోపాల్‌రెడ్డి చిత్రాలు

బాలకృష్ణ హీరోగా కోడి రామకృష్ణ దర్శకత్వంలో భార్గవ ఆర్ట్స్ అధినేత ఎస్. గోపాల్‌రెడ్డి నవరసభరితంగా నిర్మించిన "మువ్వగోపాలుడు చిత్రం మే 28న విడుదలవుతుంది ఆనాడు ఎన్ టి ఆర్ జన్మదినమే కాక నిర్మాత పుత్రుడు వి భార్గవ పుట్టినరోజు కూడా.

9వ చిత్రంలో నాగార్జున, శోభన నాయకానాయికలు ఆగస్ట్, సెప్టెంబర్‌లలో షూటింగ్ జరుగుతుంది వచ్చే సంవత్సరం జూన్ 10న సెట్స్‌కువెళ్ళే 10వ చిత్రంలో బాలకృష్ణ, విజయశాంతి వగైరా నటవర్గం

కృష్ణంరాజు, కల్యాణచక్రవర్తి నటించే "మారణహోమం"

ఎపిక్ వివరణ క్లయిమాక్స్‌ను చాలా థ్రిల్లింగ్‌గా ఎక్సర్‌సైజ్‌చేశాం అన్నారు ఎ కోదండరామిరెడ్డి ఈయన దర్శకత్వంలో వజ్జె సుబ్బారావు సమర్పించే విజయమహేష్ కంబైన్స్ మారణహోమం చిత్రంలో కృష్ణంరాజు, కల్యాణచక్రవర్తి, జగ్గయ్య, సత్యనారాయణ, రంగనాద్, గిరిబాబు కోట శ్రీనివాసరావు, రాళ్ళపల్లి, చలసాని, రాధిక శుభశ్రీ, జై విజయ, అన్నపూర్ణ పాల్గొంటున్నారు ఎం వి. ఎస్ హరనాధరావు మాటలు, వేటూరి–రాజశ్రీ పాటలు, చక్రవర్తి సంగీతం సుధాకరరెడ్డి చాయ, శ్రీనివాసరాజు శిల్పం, తార నృత్యాలు, సాహుల్ సాహసాలు, కృష్ణమోహనరెడ్డి సంయుక్తదర్శకత్వం ఎం రామారావు ప్రొడక్షన్, కె వెంకటేశ్వరరావు కూర్పు వజ్జె వెంకటరమేష్ నిర్వహణతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న బత్తిని సత్యనారాయణరావు 'జూన్ విడుదల అని తెలిపారు.

డాక్టర్ భానుమతీ రామకృష్ణతో "కొండంత దేవుడు"

ఆస్తికత్వం, నాస్తికత్వం మధ్య చెలరేగే సంఘర్షణ ప్రధానాంశం ఒక అతి క్లిష్టమైన పాత్రను భానుమతిగారు పోషిస్తారు. సర్పం, గ్రద్ద విన్యాసాలు అదనపు ఆకర్షణ. మే 11 నుంచి నెలాఖరు వరకు మొదటి షెడ్యూల్ జూలైలో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు ఎం రోశిరాజు

ఈయన క్రిస్టోఫర్ దర్శకత్వంలో జయభారతీ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత సి కృష్ణమూర్తి నిర్మించే పై చిత్రంలో డాక్టర్ రాజశేఖర్ సీత బేబీ సుజాత ఆదిగా గలవారు ఇతర భూమికలు నిర్వహిస్తారు ఎ ఎల్ నారాయణ మాటలు వేటూరి పాటలు సత్యం సంగీతం జి ఆర్ కె మూర్తి ఛాయ కె పెదనామలింగేశ్వరరావు శిల్పంతో ఎన్ ఆర్ భారతి సమర్పణ

ఇంటిదొంగ మే నెలలో

బయటి దొంగల కన్నా ఇంటిదొంగలు చాలా అపాయకరమైన వారు కుటుంబాలలో కలతలు కలహాలు సృష్టించి అల్లకల్లోలం చేసేస్తారు ఆ

మారణ హోమంలో



...లోతి నుంచి బయట పడడం చాలా కష్టతరమైన కార్యం ఈ అంశం ప్రాతిపదికగా చిత్రం చాలా ఆకర్షణీయంగా తయారైంది ఈ చిత్రంలో ఒక కొత్త కల్యాణ చక్రవర్తి కనిపిస్తారు అలాగే రావుగోపాలరావు కూడా మామూలు విలన్ టైప్ కాకుండా ఎంతో సాత్వికమైన పాత్రలో కనిపిస్తారు అన్నారు కోడి రామకృష్ణ ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో వాకాడ అప్పారావు డాక్టర్ కృష్ణంరాజు నిర్మించిన శ్రీ లలిత కళాంజలి ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో అశ్వని వై విజయ లలిత గిరిబాబు రాజా జి కె రెడ్డి సుబ్బారావు గాదిరాజు సుబ్బారావు ఎ బి ఎం డాక్టర్‌గా ఒక కామెడీ పాత్రలో

...దిక, కృష్ణంరాజు





"ఇంటి దొంగ"లో అశ్వని

దర్శకుడు నటించారు. గణేష్ పాత్రో సంభాషణల కర్త. మల్లెమాల, సి. నారాయణరెడ్డి గీతాలకు కె. వి. మహదేవన్ బాణీలు కూర్చారు. పి. లక్ష్మణ్ ఛాయ, శివసుబ్రహ్మణ్యం – ప్రమీల నృత్యాలు, సాహుల్ సాహసాలు, వడ్డి రామానుజం – దీప్తి సహకార దర్శకత్వం, తాతా సురేష్ కూర్పుతో శ్రీధర్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. సి. హెచ్. సూర్యచంద్రరాజు నిర్వహణ, వాకాడు తాతయ్య నిర్మాణ సారథ్యంతో సూర్యకిరణ్ సమర్పణ.

తుది మెరుగుల్లో "మనవడొస్తున్నాడు"

"ఇదొక తమాషా కథ. గ్రామంలోని వారి ఫొటోలు తీసి అమెరికాలోని తన ఫ్రెండ్స్ వినోదం కోసం పంపుతూంటుంది శోభన. గ్రామంలో ఆమెతో పరిచయమై, పరాభవింపబడ్డ అర్జున్, ఛాలెంజిగా తీసుకుని తన తాతయ్య సత్యనారాయణతో పట్నానికి వెళ్ళి ఆమె పొగరణచడం ముఖ్య కథాంశం. ఏప్రిల్‌లో పాచ్‌వర్క్‌ను పూర్తి చేశాం," అన్నారు రాయపరాజు. ఈయన సమర్పించే ఎన్. ఎన్. ఫిలిమ్ సర్క్యూట్ వారి పై చిత్రంలో వేలు, గోకిన రామారావు, పలసాని, భర్త, ఏచూరి, అనిత ఇతర నటవర్గం. గణేష్‌పాత్రో సంభాషణల కర్త. సి. నారాయణ రెడ్డి, సీతారామశాస్త్రి గీతాలకు కె. వి. మహదేవన్ బాణీలు కూర్చారు. విజయ్ ఛాయ, కె. ఎల్. ధర్ శిల్పం. సాహుల్ సాహసాలు. జార్జ్ ప్రసాద్ ప్రొడక్షన్, తాతా సురేష్ కూర్పుతో కోడి రామకృష్ణ దర్శకుడు.

శ్రీ పద్మజా విజయలక్ష్మీ ఫిలిమ్స్ చిత్రంలో అర్జున్

"కరాటే ఫైట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని సిద్ధహస్తుడు మాస్టర్ ధర్మ కంపోజ్ చేస్తారు. మే నెలలో పాటలు రికార్డ్ అవుతాయి. షూటింగ్ జూన్ మొదటి వారం నుంచి ఒకే షెడ్యూల్‌లో జూలై 15 కి పూర్తవుతుంది", అన్నారు ఆర్. రామకృష్ణంరాజు. ఈయన సమర్పించే శ్రీ పద్మజా విజయలక్ష్మీ ఫిలిమ్స్ మూడవ చిత్రంలో అర్జున్ హీరో. పి. ఎన్. రామచంద్రరావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పి. వి. రామరాజు నిర్మాత.

ఆంధ్రసచిత్రవారపత్రిక



పాఠకులకు శతచిత్ర నటి సుమలత సమాధానాలు!

త్వరలో ప్రారంభం!

తెలుగు సినిమా ప్రేక్షకుల ఆదరాభిమానాలని విశేషంగా చూరగొన్న **శత చిత్ర నటి సుమలత** ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారని తెలియచేయటానికి సంతోషిస్తున్నాము త్వరలో ప్రారంభం కాబోయే ఈ శీర్షికకి పాఠకులు అర్థవంతమైన ప్రశ్నలని మాత్రమే పంప గోరుతున్నాము. వారం వారం ప్రచురింపబడే ఈ శీర్షికలో ప్రతివారం సుమలత ఎన్నిక చేసిన ఉత్తమ ప్రశ్నని పంపిన వారికి ఆటోగ్రాఫ్‌తో ఉన్న ఆమె అందమైన ఫోటో బహుమతిగా లభిస్తుంది. ప్రశ్నలు పంపేవారు తమ ప్రశ్నని ఈ కింది కూపన్‌లో స్పష్టంగా సిరాతో లేదా బాల్ పాయింట్ పెన్‌తో రాసి తమపేరు, పూర్తి చిరునామాతో - సహా " సుమలత సమాధానాలు " శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ –520003 అన్న చిరునామాకి పంపాలి. ఒక కూపన్‌లో ఒక ప్రశ్నని మాత్రమే రాయాలి విడిగా రాసి పంపినవి పరిశీలింప బడవు.

పాఠకులు ఈ అవకాశాన్ని ఉత్సాహంతో వినియోగించుకోగలరని ఆశిస్తున్నాము.

---------------------------కూపన్---------------------------

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సుమలత సమాధానాలు

ప్రశ్న..

....

....

పంపినవారి పేరు..

పూర్తి చిరునామా..

సినిమా

కృష్ణతో ఎం. ఎస్. రెడ్డి చిత్రం

కృష్ణగారిది డైనమిక్ పాత్ర అక్టోబర్ నుంచి షూటింగ్, అన్నారు కౌముదీ పిక్చర్స్ అధినేత ఎం ఎస్ రెడ్డి ఈయన కృష్ణతో పల్నాటి సింహం అనంతరం నిర్మించే భారీ చిత్రానికి కోడి రామకృష్ణ దర్శకుడు


కోడి రామకృష్ణ దర్శకత్వంలో ఎం. ఎస్. ఆర్ట్ మూవీస్ చిత్రాలు

ఒక వ్యాపారవేత్త, రాజకీయ నాయకుడు వీరినడుమ ఓ స్త్రీ పాత్రమీద ఈ చిత్ర కథ నడుస్తుంది పైకి ఆప్యాయత కనబరుస్తూ వెన్నుపోటు పొడిచేవారికంటే, జుట్టుపట్టుకుని సరైన మార్గంవైపు లాక్కుని వెళ్ళేవాడే నమ్మదగిన వ్యక్తి అనే నగ్నసత్యాన్ని చెప్పే కథాంశం హైదరాబాద్‌లో ఏప్రిల్10 నుంచి 30 వరకు ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తిచేశాం అన్నారు కోడి రామకృష్ణ ఈయన దర్శకత్వంలో ఎం ఎస్ ఆర్ట్ మూవీస్ అధినేత ఎం శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి నిర్మించిన చిత్రంలో జీవిత, డాక్టర్ రాజశేఖర్ నాయికా నాయకుల్లు గణేశ్‌పాత్రో సంభాషణలు. మల్లెమాల గీతాలు, సత్యం సంగీతం, కె ఎస్ హరి చాయ, సూర్యకుమార్ శిల్పంతో సహజకవి ఎం ఎస్. రెడ్డి సమర్పణ

1988 జనవరిలో కోడి రామకృష్ణ స్క్రీన్‌ప్లే. దర్శకత్వంలో ఎం శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి నిర్మించే చిత్రంలో కల్యాణ చక్రవర్తి హీరో

సినిమా హిట్‌గా వస్తుందన్న నమ్మకం ఉంది నాకు బంగారం లాంటి నిర్మాత దొరికాడు!





"సర్దార్ కృష్ణమ నాయుడు"లో కృష్ణ, విజయశాంతి



"విశ్వనాథనాయకుడు"లో కృష్ణంరాజు, శివాజీగణేశన్

"ప్రెసిడెంటుగారి అబ్బాయి"లో పొలిమేర వద్ద కాపు

లత (సుహాసిని) తనను చూడడానికి వచ్చే పెళ్ళివారి కోసం ఊరి పొలిమేరల వద్ద ఎదురు చూస్తూ నిల్చొనుంది. ఇంతలో అటువైపున ఒక కారు రయ్యిమంటూ దూసుకు వచ్చింది. "ఆపు! ఆపు!" అని కారులో కూర్చొనున్న శేషావతారం కేక పెట్టాడు. కారు ఆగింది. "అమ్మాయిగారూ!" అని విస్తుపోయాడు కారులోంచి శేషావతారం (సాక్షి) దిగుతూ. సుబ్బరామయ్య (వంకాయల) కూడా దిగుతూ, "ఇక్కడెందుకుంది?" అన్నాడు.

ఆ ప్రశ్నకు లతే జవాబిచ్చింది. "చూడండీ! అయినింటి ఆడపిల్లనయిన నేను ఇలా ఊరి బయట ఆపి మాట్లాడడం మీకు అసభ్యం అనిపించవచ్చు. కాని, తప్పదు... ఒకవేళ నేనిలా ఇక్కడికి రాలేదనుకోండి. మీరు మా ఇంటికొస్తారు. నేను సిగ్గుతో తల వొంచుకుని, మెల్లగా మీ ముందుకు వచ్చి చాప మీద కూర్చుంటాను. నీ పేరేమిటమ్మా – అంటారు... లత – అంటాను నేను. ఎంత వరకు చదువుకున్నావ్ – అంటారు... బి. యి., అంటాను... నీకు మా అబ్బాయంటే ఇష్టమా – అని అడుగుతారు... లేదండి, నాకు రామకృష్ణ అంటే ఇష్టమని అంటాను నేను..."

సుబ్బరామయ్య తృళ్ళిపడ్డాడు. "రామకృష్ణ! అతనెవరు?"

చాటునున్న రామకృష్ణ (బాలకృష్ణ) "నేనే!" అంటూ దగ్గరి కొచ్చాడు.

"కథ అడ్డం తిరిగింది"లో నరేష్, చిత్ర



సుబ్బరామయ్య ఎగాదిగా చూస్తూ, "నాయనా! నీకూ, ఈ అమ్మాయికీ మధ్య ఉన్న సంబంధమేమిటీ?" అని ప్రశ్నించాడు.

"ఇప్పటి వరకు ప్రేమ. రేపు దాటితే పెళ్ళి!" అన్నాడు రామకృష్ణ మందహాసంతో –

సుబ్బరామయ్య ముఖంలో రంగులు మారాయి. 'మీరు పెళ్ళి చేసుకోదలచుకుంటే చేసుకోండి. అంతే గాని, మమ్మల్ని ఇక్కడికి పిలిచి అవమానించడం దేనికి?"

"అవమానించే దురుద్దేశం లేదు కాబట్టే ఉన్న నిజాన్ని చెబుతున్నా. పెద్దవారు – మీ పరువు పోకూడదనే ఊరి బయట పొలిమేరలో సవినయంగా మనవి చేసుకుంటున్నా. మర్యాదగా వచ్చిన దారినే వెళ్ళిపోండి. ఒకవేళ కాదని వచ్చినా పెళ్ళి చూపులు జరగవు. జరిగినా లత దక్కదు", అన్నారు రామకృష్ణ.

"ఊ... సరే! ఇంతకీ, నువ్వెవరబ్బాయివి, నాయనా?"

"ప్రెసిడెంటుగారి అబ్బాయిని." అన్నాడు రామకృష్ణ.

గత్యంతరం లేక సుబ్బరామయ్య కారులో తిరుగు ప్రయాణం చేయక తప్పింది కాదు.

తాతినేని రామారావు దర్శకత్వం వహించిన ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ "ప్రెసిడెంటుగారి అబ్బాయి" చిత్రానికి అనుమోలు వెంకట సుబ్బారావు నిర్మాత. □


జీవం ఉట్టిపడేలా
చేసే లిరిల్
తాజాదనం.
లిరిల్ ఇప్పుడు హాయిని గొల్పే,
నిలిచి విరిసే కొత్త పరిమళంతో మరుకుదనంతో,
పులకరింపచేస్తూ, మరింత ఉత్సాహాన్నిస్తూ
రండి, లిరిల్ తాజాదనపు ప్రత్యేక అనుభూతిని అందుకోండి
లిరిల్. నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో.
Liril
THE FRESHNESS SOAP
లిరిల్
తాజాదనపు సబ్బు
ఇది తాజాదనపు సరికొత్త అనుభూతి!
LINTAS LR 45 2721 TL
హిందూస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి



అభినేత్రి భానుప్రియ సమాధానాలు

సుధ నూజివీడు

ప్ర అక్కయ్యా! మా బాలకృష్ణతో మీరే కొత్త చిత్రంలో నటించబోతున్నారు?

జ రామకృష్ణా సినీ స్టూడియోస్ వారి చిత్రంలో

పి ఎ సత్తార్‌ఖాన్ దర్మవరం

ప్ర బానుప్రియగారూ? మీ సమాధానమును ఈ సహోదరుని ఆత్మ శాంతికి గాను తెలియపరచరా?

జ ఆత్మశాంతికా! జనాబ్! దర్మవరం ఈ లోకంలో నే ఉన్నది కదా?

ఫై విజయ బెంగళూరు

ప్ర మీరు ఏఏ హీరోలతో హిందీ చిత్రములలో నటించుచున్నారు?

జ అమితాబ్‌తో శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్ చిత్రం దర్మేంద్ర జితేంద్రలతో ఇన్సాప్ కి పుకార్ మిదున్ చక్రవర్తితో గరీబోంకా దాదా జితేంద్రతో దామాబా ఖుద్‌గర్జ్ చిత్రాలలో నటిస్తున్నాను

సి విరూపాక్షయ్య, బళ్ళారి

ప్ర రెండు మూడు తెలుగు చిత్రాలలో నటిస్తే వచ్చే పారితోషికం ఒక హిందీ చిత్రంలో నే వస్తుంది కదా?

జ కాని, రెండు మూడు హిందీ చిత్రాలలో నటిస్తే వచ్చే ఆత్మానందం ఒక్క తెలుగు చిత్రంలోనే వస్తుంది తెలుసాండీ?

జి రవిశంకర్, ఆదిలాబాద్

ప్ర మా అబిమాన హీరో కృష్ణతో ఏ చిత్రంలో నటించ బోతున్నారు?

జ ధైర్యలక్ష్మీ పిక్చర్స్ వారి చిత్రంలో

కె ఇంద్రాణి, మైసూరు

ప్ర మీకు కన్నడం వచ్చునా బానుప్రియగారూ?

జ స్వల్ప స్వల్ప

బొమ్మా పతంజలి సికింద్రాబాద్

ప్ర బానుప్రియాజీ! తమ రెంతవరకు చదువుకున్నారు?

జ మెట్రిక్

జి దయానంద్ చేబ్రోలు

ప్ర ఇదివరకు పెళ్ళి చూపులకు వచ్చిన పెళ్లి పెద్దలు అమ్మాయికి సంగీతం వచ్చా? అని అడిగేవారు కొంత కాలం పోయాక ఏమని అడుగుతారు?

జ అమ్మాయికి కరాటే వచ్చా– అని

బి ఎస్ రెడ్డి గూడూరు

ప్ర మీరు ఎవరి వద్ద నృత్యం నేర్చుకున్నారు?

జ శ్రీ ఎస్ పి ఆనంద్

సి జె సురేంద్ర మార్కాపురం

ప్ర నేనొక యువతిని ప్రేమించితిని ఆమె నన్ను పిచ్చివాడుగా బావించు చున్నది ఆమె సందేహమును ఎటుల నివృత్తి చేయవలెను?

జ మీరలాంటి ప్రయత్నమేదైనా చేస్తే ఆమె అభిప్రాయాన్ని ద్రువపరచినట్లవుతుందేమో!

కె అనసూయ, నెల్లూరు

ప్ర మీరు ఎన్నో ఏట తొలి నృత్య ప్రదర్శననిచ్చారు?

జ నా 12వ ఏట

రావి శకుంతల ఒంటిమిట్ట

ప్ర సినిమాలలో రెండున్నర గంటలలో నే పెళ్ళయి సంతానం కూడా కలుగుతుంది కాని నాకు పెళ్ళయి రెండున్నర ఏళ్ళయింది ఇంకా పిల్లలు లేరు దీనిని మీరేమంటారు?

జ సినిమాలో అది అబినయం నిజ జీవితంలో ఇది మీ అనుబవం

వై నాగరాజు కాజీపేట

ప్ర మీకన్నా ముందు హిందీ సినిమ రంగంలో ప్రవేశించిన జయప్రద శ్రీదేవి గురించి మీ అభిప్రాయమేమి?

జ వాళ్ళు నాకన్నా సీనియర్‌లు

కుమారి మదుమతి చిత్రదుర్గ

ప్ర మీరు హిందీని ఎవరి దగ్గర నేర్చుకున్నారు?

జ శ్రీ సిన్హా

బార్గవీ రామచంద్ర గుంటూరు

ప్ర బర్తను లొంగదీసుకుని చెప్పినట్లల్లా ఆడించే స్త్రీని ఏమన లి?

జ ఆమెకన్నా ఆమె బర్తకు కీలుబొమ్మ అనే బిరుదు ఇవ్వడం సబబుగా ఉంటుంది

ఎల్ సంధ్య, చిత్తూరు

ప్ర మీరు తమిళ చిత్రాలలో నటించినారా?

జ కొన్నిట్లో నటించాను


పి మునిరత్నం కాళహస్తి

ప్ర ప్రతివారికీ అది చాలా అవసరం అయినా దాని విల వాలా తక్కువ అదేమిటో చెప్పగలరా?

జ ఉప్పు అదేనా? □

ఈ వారం ఉత్తమ ప్రశ్నగా ఏదీ ఎంపిక కాలేదు —సం

రుద్రనారి లో మాదవి కరాటేమణి



అభిమాన తారలపై అభిప్రాయం

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో చిరకాలం చిరంజీవిగా నిలిచిన డేరింగ్, డాషింగ్, డైనమిక్ హీరో "చిరంజీవి" అభిమానిని. "ప్రాణం ఖరీదు" చిత్రంతో వెండి తెరకు పరిచయమై, "కోతలరాయుడు" చిత్రంతో హీరోగా మారిన మా సుప్రీం హీరో చిరంజీవి. "పునుమినాగు" చిత్రంలో ఏ నటుడూ





పోషించలేని విచిత్రమైన పాత్ర పోషించి ఫిలింఫేర్, ఫిలిం ఫాన్ పత్రికల అవార్డుల్లో ఉత్తమ నటుడుగా ఎన్నికయ్యాడు. ఇంకా "మొగుడు కావాలి", "ఇంట్లో రామయ్య -వీధిలో కృష్ణయ్య", "న్యాయం కావాలి", "శుభలేఖ", "యమకింకరుడు", "పల్లెటూరి మొనగాడు", "మగ మహారాజు", "అడవిదొంగ", "విజేత" మొదలగు చిత్రాలలో యాక్షన్, స్టెప్స్, ఫైట్స్‌లో వైవిధ్యం చూపి, ఆంధ్ర ప్రేక్షక హృదయాలలో "ఖైదీ"గా నిలిచాడు. నాకు దాసరినారాయణరావు దర్శకత్వంలో చిరంజీవిని చూడాలనుంది. చిరంజీవి, కృష్ణ మళ్ళీ కలసి నటిస్తే చూడాలని నా కోరిక. సుప్రీం హీరో చిరంజీవి ఎక్కువ యాక్షన్ చిత్రాలలో నే కాక, మంచి కథాబలం గల చిత్రాలలో నటించి, జాతీయ అవార్డులు పొందాలని అభిమానిగా నా ఆశ, "అభిలాష".

–గుబ్బల గోపాలకృష్ణ,
ఇంద్రపాలెం, కాకినాడ

★ ★ ★

నా అభిమాన నటుడు "ఆల్ రౌండర్" రాజేంద్రప్రసాద్. సినీరంగములో అనేక పాత్రలను అవలీలగా పోషించి నేడు ఒక విశిష్ట స్థానాన్ని

ఏర్పరుచుకొన్నారు.

రాజేంద్రప్రసాద్ నటించిన "రెండు రెళ్ళు ఆరు" నిన్నటి "కాష్మోరా" నేటి "లేడీస్ టైలర్" అతని నటజీవితానికి ఆణిముత్యాలు.



అమాయకత్వం చిందించే అతని ముఖ భావాలు అంటే నాకిష్టం.

నా అభిమాన నటునికి నేనిచ్చే సలహా కేవలం కామెడీ చిత్రాలకే పరిమితం కాకుండా కథాబలం గల చిత్రాలలో నటించాలని నా కోరిక.

–ఎన్. శ్రీనివాస్, సామర్లకోట

★ ★ ★

"విక్రమ్"గా విజృంభించి "కెప్టెన్ నాగార్జునై", "అరణ్యకాండ", సాగించిన "మజ్ను" అంటే పిచ్చి అభిమానం నాకు. తొలి చిత్రంలోనే ప్రశంసించదగ్గ నటనను ప్రదర్శించి సినీ పెద్దలందరిచేతా శభాష్ అనిపించుకొని "యువనట సామ్రాట్" అయ్యాడు అక్కినేని నాగార్జున. మాస్ ప్లస్ క్లాస్ అన్ని తరహా చిత్రాల్లో నటించాలని "హీరో ఆఫ్ ది హీరో" నాగార్జునని కోరుతున్నాను. అలాగే డైలాగ్ డెలివరీ విషయంలో మరింత శ్రద్ధ కనపరచి నాన్నగారితో కలిసి తొలిసారిగా నటిస్తున్న "కలెక్టరుగారి అబ్బాయి" మరియు "అగ్నిపుత్రుడు" చిత్రాలలో





పరిపూర్ణ నటుడవ్వాలని అభిలషిస్తున్నాను. పోతే వివిధ దర్శకుల చిత్రాలతో పాటు వివిధ హీరోయిన్ల సరసన నటిస్తే బాగుంటుంది.

- ఎ. వేణుగోపాల్, జగిత్యాల

★ ★ ★

నా అభిమాన నటి రజని. నేను బ్రహ్మముడి చిత్రం చూచి ఆమె అభిమానిని అయ్యాను. నాటి నుండి





నేటి వరకు ఆమె నటించిన ప్రతి సినిమా చూస్తున్నాను. "బ్రహ్మరుద్రులు. శిక్ష, నమ్మినబంటు" చిత్రముల లోని ఆమె పాత్రలు నాకు చాలా బాగా నచ్చినవి. ఈ మధ్య ఆమె నటించిన మజ్ను చిత్రంలోని ఆమె నటన చాలా అద్భుతము. రజని ముందు ముందు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలలో నటించి ఉత్తమ నటి అవార్డును అర్హతను సంపాదించ వలెనని నా కోరిక.

-ఎన్. కృష్ణమూర్తి, కొత్తరెడ్డిపాలెం
(గుంటూరు)

★ ★ ★

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ తారకరాముని వారసుడు నేటి "యువకిశోరం" నందమూరి బాలకృష్ణ నా అభిమాన నటుడు. "మంగమ్మ గారి మనవడు" చిత్రము చూసి అతని నటనకు మెచ్చి అభిమానిని అయ్యాను. చిన్నతనములోనే సినీరంగంలో ప్రవేశించి తన తండ్రి దర్శకత్వము వహించిన నాటి "తాతమ్మ కల" నుండి నేటి "అల్లరి కృష్ణయ్య" వరకు తన నటనా కౌశలముతో నటనకే ఒక స్ఫూర్తి నిచ్చి తండ్రిని మించిన తనయుడు అని నిరూపించుకొన్న మేటి నటుడు మా బాలయ్య. గత






సంవత్సరములో తను నటించిన అన్ని చిత్రాలు శతదినోత్సవము జరుపుకొన్నవే. క్లాసు- మాసు ప్రేక్షకులను అలరించి 86 సంవత్సరములోకే మేటి హీరో అనిపించుకున్నాడు. తండ్రి వలె నవరసాల నటన ప్రదర్శించి ఇటు సాంఘిక చిత్రాల్లోనే కాక జానపద పౌరాణిక చిత్రాల్లో నటించి పేరు ప్రఖ్యాతులు పొందాలని ఒక అభిమానిగా నా కోరిక. నా అభిమాన నటి భానుప్రియతో ఒక జానపద చిత్రంలో నటిస్తే చూడాలని ఉంది.

–కె. జేమ్స్ ప్రభాకర్,
రామాంజనేయపురం, కడప

★ ★ ★

నా అభిమాన నటుడు ఆంధ్రబ్రూస్‌లీగా పేరు పొందిన యాక్షన్ కింగ్ అర్జున్. తన మొదటి చిత్రంలోనే తనలో దాగియున్న నటనను, ఫైట్స్‌ను చక్కగా ప్రదర్శించాడు. ఫైట్స్‌లో తనకంటూ ఒక ప్రత్యేకత గలదని నిరూపించిన నాయకుడు. అతను నటించిన "మాపల్లెలో గోపాలుడు" 100 రోజులు హౌస్‌ఫుల్ అయి స్టేట్ రికార్డు సృష్టించిన సృష్టికర్త అర్జున్. "మన్నెంలో మొనగాడు", "నాగదేవత",

"కోనసీమ కుర్రోడు" వంటి చిత్రాలలో అతను చూపిన ప్రతిభ సూపర్బ్. ఫైట్స్ చిత్రాలలోనే కాక మంచి కథాబలం గల చిత్రాలలో కూడ నటించి మాలాంటి అభిమానులను ఆనంద పరుస్తారని ఆశిస్తున్నాను.

–దశమంతురావు వెంకట సన్నయ్య,
కట్టుబోలు (విశాఖ) □


వర్చస్సులు పలురకాలు !
లాక్మే క్యాలమైన్ మాత్రమే మూడు రంగులలో దొరుకుతుంది.
మీ వర్చస్సుకు సరిపోయేలా అందులో ఒకటి.
నేచురల్
గోధుమ ఛాయ వారికి
లైట్
పసిమి ఛాయ వారికి
గోల్డు
నలుపు ఛాయ వారికి
Lakmé Calamine Natural
Lakmé Calamine Light
Lakmé Calamine Gold
కేవలం లాక్మే క్యాలమైన్ మాత్రమే మూడు అందమైన ఛాయలలో లభిస్తుంది— నేచురల్, లైట్, గోల్డ్.
వీటిలో ఒకటి మీ ముఖ సౌందర్యాన్ని ఇనుమడింప చేయడానికే ప్రత్యేకంగా తయారు చేశారేమో అని అనిపిస్తుంది.
లాక్మే క్యాలమైన్ మీ మోముపై సులభంగా వేసుకోవచ్చు. దీని మోహక పరిమళం మీ మదిని దోచివేస్తుంది.
దీనిలోని గుణకారక తత్వాలతో మీ మోము ఒక క్రొత్త శోభతో వెలిగిపోతుంది.
లాక్మే
క్యాలమైన్
ప్రతి వర్చస్సుకు అనువైన రంగులు.
TL

ఫాల్గుణి డైరీ

కోళ్ళతో సహా ఫారం దహనం!

మద్రాసు పూందమల్లి ప్రాంతంలో వో కరెంటు తీగె తెగి హమీద్ అనే వో వ్యక్తి నడుపుతున్న కోళ్ళ ఫారం మీద పడి, ఆ కోళ్ళ ఫారంలోని పదివేల కోళ్ళను కాల్చి బూడిద చేసిందట ఫారం తాటాకులతోనూ వెదురు బద్దలతోనూ కట్టినదవడం వల్ల బూడిదే మిగిలిందట

పచ్చ జండా ఊపడానికి అయిదు లక్షలు ఖర్చు!


హైదరాబాదు నుంచి అహమ్మదాబాదుకు ఇటీవల కొత్తగా ఆరంభించిన సూపర్ ఫాస్టు ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రారంభోత్సవం చేసి పచ్చ జండా వూపడానికి ఢిల్లీ నుంచి ప్రియరంజన్ దాస్ మున్షీగారు ప్రత్యేక విమానంలో వచ్చారుట వారి కోసమే కేవలం ఏర్పాటు చేయబడిన యీ ప్రత్యేక విమానం వల్ల ఆ సంఘటనకు అయిదు లక్షలు ఖర్చయ్యాయట అసలా విమానం శివ శంకర్‌గారు రాడానికనీ కారణాంతరాల వల్ల ఆయన బదు లీయ నొచ్చారనీ అధికారు లన్నారట! ఎవరైతే నేమి- అంత ఆడంబర మేమి!

భక్తుని బహుమానం!

తిరుమలేశునికి వో తమిళనాడు భక్తుడు రెండున్నర కిలోల అరడుగుల పొడవు గల బంగారు కంఠాభరణాన్ని బహూకరించాడట

ఉపాధ్యాయుల ఇక్కట్లు!

మార్కాపురం లోని ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులకు గత మూడు నెలలుగా జీతాలు లేవట ఈ విషయం ఆ ఉపాధ్యాయ సంఘ



నాయకుడు మిస్టర్ శ్యామసుందర్ తెలియ జేశారుట ఇదే విధంగా మరో 4 మున్సిపల్ స్కూళ్ళలోని 80 మంది ఉపాధ్యాయులక్కూడా గత రెణ్నెలుగా జీతాలే లేవట

నిరపరాధికి జైలు శిక్ష!

1983వ సంవత్సరం జనవరి ఆరవ తేదీ అర్ధరాత్రి పోలీసులు బొంబాయిలోని వో జైన్ ధర్మశాల మీద విరుచుకుపడి పున్నాభాయ్ అనే 26 ఏళ్ళ ఆమెను అరెస్టు చేసి ఆర్థర్ రోడ్డు జైల్లో పడేశారట అండర్ ట్రయల్ ఖైదీగా యీమెను ఖైదు చేసి యీమె మీద వో 14 దొంగతనాలు మోపారట ఈమెను గానీ యీ నేరాలను గాని విచారించకుండా యీమెను 45 నెలలు జైల్లో పారేసి పత్రికలు ప్రశ్నించడంతో మొన్న ఆమె కేసులు విచారించి నిర్దోషిగా ఆమెను పేర్కొని విడుదల చేశారట 26 ఏళ్ళలో వెళ్ళిన పున్నాభాయ్ 29 ఏళ్ళు నిండిన వ్యక్తిగా తిరిగి వచ్చిందట ఆమె నిరపరాధిగానే 45 నెలల శిక్ష అనుభవించిన దానికి నష్టపరిహారం పరిహారం ఆమెకు ప్రభుత్వం యిచ్చి తీరవద్దూ!

ఏది నిజం?

చుట్టూరా నిప్పు వున్నప్పుడు ఆ నిప్పు మధ్యన పడిన తేలు తన కొండితో తనను తానే కుట్టుకుని ఆ విషంతో మరణిస్తుందని పెద్దలు అంటూ వుంటారనీ ఏ విష జంతువుకూ తన విషం తనకు పని చేయదనీ అందువల్ల తేలు తనను తాను నూటొక్కసార్లు కుట్టుకున్నా విషం ఎక్కదనీ సైన్సు అంటోంది

ఇంగ్లీషులో పద్యాలు రాసి ఘనత వహించిన మహిళ!

ఎల్సీ జార్జ్ అనే 49 ఏళ్ళావిడ తన ఎనిమిదో ఏట నుంచే ఇంగ్లీషులో పద్యాలు వ్రాయ నారంభించారట ఈవిడ కేరళ కొచ్చిన్‌కు చెందిన ఫదుతల గ్రామంలో పుట్టారుట ఇప్పుడు కొట్టాయం బి సి యం కాలేజిలో ఇంగ్లీషు ఉపాధ్యాయినిగా వున్నారట ఆరిజోనా ఫోనిక్స్ యు యస్ ఎ ప్రపంచ పద్య రచయితల సంఘంలో యీవిడ మెంబరుట 1986లో యీవిడ రాసిన గుండె గుసగుసలు అనే పద్యాన్ని వరల్డ్ పొయిట్రీ ఏన్థాలజిలో అచ్చు వేశారట

రెండేళ్ళ పాపకు వివాహం!


మోస్లా అనే గ్రామానికి చెందిన సుశీలాబాయ్ అనే ఆమె తన రెండేళ్ళ పాపను అదే వూరుకు చెందిన వో ఆరేళ్ళ అబ్బాయికి యిచ్చి అతి ఘనంగా వివాహం జరిపించి హమ్మయ్య నా గుండె మీది కుంపటి దించుకున్నాను అన్నదట తన వొళ్ళో కూర్చుని తల్లి చీరకొంగుతో అమాయకంగా ఆడుకుంటున్న ఆ పసి పిల్లను చూసుకుంటూ

భార్యను కుక్క చేత కరిపించిన ఘనుడు!


కేశనకుర్రు గ్రామానికి చెందిన వీరమణి అనే ఆమెకూ కొమరగిరికి చెందిన కూనపరెడ్డి వీర వెంకట సత్యనారాయణ అనే అతనికి తొమ్మిదేళ్ళ క్రితం పెళ్ళయిందట కట్నంగా వచ్చిన ఎకరం పొలమూ చాలదనీ అదమ్మితే నలభై వేలు వస్తుందనీ తన కింకా అరవై వేలు కావాలనీ ఆ భర్త గారామెను రోజూ చితక పొడిచేవాడట ఈ విషయంలో ఆ వూరు పంచాయితీ వారు జోక్యం కలిగించుకుని అతన్ని చీవాట్లు వేశారట దాంతో అతనికి కోపం వచ్చి ఆమెను తమ పెంపుడు కుక్క చేత కరిపించి అర్ధరాత్రి వీధిలోకి నెట్టేసి తలుపేశాడట ఈ మహత్కార్యంలో అతని కాతని మాతృ మూర్తి సహాయం చేసిందట కుప్పగా పడి మూలుగుతున్న ఆమెను ఆ అర్ధరాత్రి ఎవరో చూసి ఆసుపత్రిలో చేర్చి ఆమె తండ్రికి తెలియ పరిచారట ఆసుపత్రిలో ఆమె చావు బ్రతుకుల మధ్య పోరాడుతూ యీ దారుణాన్ని చెప్పి విలపించిందట


సిగరెట్టు ప్యాకెట్లపై హెచ్చరికలు!

సిగరెట్టు ప్యాకెట్ల మీద సిగరెట్లు తాగుట ప్రమాదం అని రాసినా ఆ వార్తను ప్రమోదంగా తీసుకుని దూమపాన ప్రియులు పొగ తెగ తాగేస్తున్నారనీ అందువల్ల ప్యాకట్టు మీద పూర్తి



బొమ్మలు మరిన్ని హెచ్చరికలు మరిన్ని బాషలలో వేసే నిర్ణయాలు తీసుకోదమైనదని లోకసభలో కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రిణి కుమారి సరోజ్ కపూర్ అన్నారట □


padmini
FANS
Dec'-lite
Deluxe
President
Premier
విలక్షణమైన హంగులు గల ఫ్యాన్
ఏ వాతావరణానికైనా తట్టుకొని నిలబడగలిగే
విలక్షణమైన వ్యక్తిత్వం కల్గి ఉన్నది ఇప్పుడు -
ప్రీమియర్ 5 రకాల రంగులలో లభిస్తోంది -
వైట్ గ్రే బ్రౌన్ బ్లాక్ ఐవరీలలో - 6 రకాల
సైజుల్లో - 56 52 48 42 36 24
ప్రీమియర్ వారి ఉత్పత్తులన్ని సరసమైన
ధరలలో లభిస్తున్నాయి అంతేకాదు ఇంకా మా
యితర మోడల్స్‌ను ఓసారి చూడండి -
డీలక్స్ డెక్ లైట్ ప్రెసిడెంట్ చెక్కు
చెదరని పనితనంతో ఆర్థికంగా అందుబాటులో
ఉండి ఇబ్బంది పెట్టని సామర్థ్యంతో అన్నింటికీ
మించిన గ్యారంటీతో అన్ని రకాల స్పేరు
పార్టులు ఫ్యాక్టరీలోని క్వాలిటీ
కంట్రోలు విభాగపు సుశిక్షతమైన పరీక్షలకు
లోబడి గెల్చిన తర్వాతే కూర్చబడి మార్కెట్‌లోకి
ప్రవేశిస్తాయి.- పద్మిని ఫ్యాన్లు ఎటువంటి ఉత్పత్తిలో
సంభవించిన లోపాలకు 7 సం ల గ్యారంటీని అందిస్తోంది
- ఇంకా పద్మిని కూలర్ మార్గ్ ఎయిర్ కూలర్స్ రివోక్లిన్
వాషింగ్ మెషిన్స్‌ను సైతం తయారు చేస్తోంది -
పద్మిని ని
ఇహపై మీ ఎన్నికల జాబితాలోకి
వెంటనే చేర్చుకోండి - నేడే మీ స్వంతం
చేసుకోండి
సుజన ఎంటర్ ప్రైజెస్
8 ఎ వెంగల్‌రావు నగర్
హైదరాబాద్ 500 890 ఫోన్ 263609
డబుల్ బాల్ బేరింగ్
7 సంవత్సరాల గ్యారంటీ
పద్మిని
సుజన డొమెస్టిక్ అప్లియన్సెస్ లిమిటెడ్ వారి ఉత్పత్తి
బ్రాంచి సుజన ఎంటర్ ప్రైజెస్, 49త, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి కోస్తల్ ఆంధ్ర & ఒరిస్సా మార్కెటింగ్ ఏజెంట్
ది సెంచరీ ట్రేడింగ్ కంపెనీ, 25-22-25, ముధునూరివారి వీధి, గాంధీనగర్, విజయవాడ-3, ఫోన్ 74261
Adworld/1095/87



(గత సంచిక తరువాయి)

నేను కొవ్వూరు చేరిన నాలుగు రోజుల తరువాత మా అమ్మ చూడడానికి వచ్చింది నాగభూషణం పరిస్థితి చూసి పెదవి విరిచింది

లతా! తొందరగా ఎవరో నర్సుని చూసి ఇతడిని ఆమెకప్పగించు నిన్ను రాజమండ్రి బదిలీ చేయిస్తున్నాను

అమ్మా! నేను నిన్ననే నా ఉద్యోగానికి రాజీనామా యిచ్చాను ఈ నాగభూషణం మంచి పేరుప్రఖ్యాతులతో ఉండేటప్పుడు పెళ్ళి చేసుకోడానికి ముందుకొచ్చాను ఇప్పుడు అతనిని ఈ దీనపరిస్థితులలో విడిచి వెళ్ళిపోవడం కన్న తప్పేముంది? నాగభూషణం నాకోసం అన్నీ అమ్ముకొని ఈ ఊళ్ళో స్థిరపడ్డాడు అతడు శేషజీవితం మరే యిబ్బందులు లేకుండా గడపడానికి నేను చేయవలసిన సహాయమంతా చేస్తాను కొన్నాళ్ళవరకు నువ్వు నన్ను మరచిపోతే మంచిది

ఆవిడ మరేం జవాబు చెప్పకుండా వెళ్ళిపోయింది

నలుగురైదుగురిచేత చెప్పించింది చివరకు విసిగెత్తి ఊరుకుంది

కొవ్వూరులో స్నానాలరేవుకు కొంచెం మీదుగా రోడ్డు పక్కనే వున్న యింట్లో నేను స్థిరపడ్డాను

రోగి పరిచర్యలలో కొన్ని నేను చేయలేనివి వున్నాయి ప్రతిరోజూ ఉదయం నాగభూషణానికి స్నానం చేయించడానికి, బట్టలు మార్చడానికి ఒక మనిషిని పెట్టాను అతనే బజారుకుపోయి కాయగూరలు పప్పులు తెచ్చిపెట్టేవాడు పాలు వాడిక వుండనేవుంది క్రింది బాగంలో వంటచేసి, మేడమీద గదిలో అతనితో పాటు బోజనం చేసేదానిని తనని నేను విడిచిపెట్టి వెళ్ళిపోనని అతనికి విశ్వాసం కలిగించడానికి చాల శ్రమపడ్డాను

జరిగిన కథ –8 : నాగభూషణాన్ని నటుడిగా తీర్చి దిద్దిన రాజశేఖరం, నాగభూషణం అనారోగ్యానికి గురయి ఆస్పత్రిలో ఉండగా వస్తాడు రాజశేఖరం, రాగలత వంతుల వారీగా నాగభూషణానికి శుశ్రూష చేస్తుంటారు రాగలత అనుభవాల కథనంలో నాగభూషణంతో వివాహానికి రాగలత మహానట పోటీలో పాల్గొమ్మని షరతు పెట్టడం, విజయవాడలో 'మహానట' పోటీలు, పోటీ గురించిన ఉద్వేగం, బహుమతి ప్రకటించే సమయానికి నాగభూషణానికి పెరాలిసిస్ స్ట్రోక్ మొదలయిన సంఘటనలు చదువుతుంటాడు రాజశేఖరం

శ్రమపడితే అతని౯ నామీద విశ్వాసం కలుగుతుందా? సహజంగా కనిపిస్తుందా? అది కూడా ఒక నటనే అని ఆ మహానటుడు గ్రహించలేడా?

అతను ప్రశాంతంగా రోజులు గడపాలంటే నేను కూడా చాల శాంతంగా ఆ యింట్లో తిరగాలి ఆ యిల్లు యింట్లోని సామానులు, పెరటిలోని మొక్కలు మేడమీద గదిలో మంచంమీద దిగలేని మనిషి, అందరూ నా వారని బావించాలి మొదటిలో అంతా కొత్తగా కనిపించింది నావి కానివి అన్నీ–వాటిని నావని అనుకోవడం ఎంత అవివేకమైన పని అని అనిపించేది

దేనితో నో రాజీపడాలి

నేను ఎదురునిలిచిన వాటితో అన్నిటితో రాజీపడ్డాను

కాబట్టి రాగలత అన్న మనిషి తన నైజాన్ని చంపుకొని నాగభూషణం శ్రేయస్సుకోసమే తనువు దాల్చినట్లు మదనపడింది

అటువంటివేళల్లో ఏం చేయాలి?

మంచంమీద నాగభూషణం మందుల మత్తులో నిద్రపోతుంటాడు

కిటికీ తలుపులు తెరుస్తే గోదావరి నిర్మలంగా పారుతుంటుంది

లోకం సేవే తన ముఖ్య ధర్మమనుకుంటుంది

దుఃఖంతో నిండిన మనసుకు నదిమీద పోయే పడవల తెరచాపలు గాలిలో ఎగురుతూ ఓదారుస్తాయి

రైలుబ్రిడ్జిమీద వేళకు పోయే బళ్ళు- ఆ బళ్ళలో ఉత్సాహం, ఆనందం, శోకం, ఆదోళన అన్నీ ఉన్న సజీవమైన వ్యక్తులు చలనంలో వున్న ఆ ప్రయాణీకులు నిశ్చలంగా నేనొకతెను బందీగా వున్నానని తెలుసుకోగలరా!

కన్నులు దాటిన బాష్పబిందువును కొనగోటితో చిమ్మి హృదయానికి హితవుచెప్తాను-

దివ్యమైన సూర్యోదయం వరకు తనువు దరించి వుండాలి

★ ★ ★

నాగభూషణం! నీదగ్గర వున్న పుస్తకాలు చూస్తుంటే నాకు మతిపోతోంది ఎంతమంచి కలెక్షను! అన్నాను నేను

మేము విజయవాడ నుంచి కొవ్వూరు వచ్చి రెండు నెలలు గడిచాయి ఇప్పుడు నాగభూషణం లేచి కుర్చీమీద కూర్చుంటున్నాడు స్నానం చేయించడానికి అంత యిబ్బంది లేదు టేబిలు దగ్గిర కూర్చుని బోజనం చేయగలుగుతున్నాడు ఈ రెండు నెలలలోను నేను చాల పనులుచేశాను పెరడల్లా గడ్డి మొక్కలు మొలిచి కాలుపెట్టడానికి వీలులేకుండా

తయారయింది నాగభూషణం నిద్రపోయే సమయాల్లో కందిక దిగి పనివాళ్ళను పెట్టి ఆ విశాలమైన పెరటని బాగుచేయించాను ఒకపక్క పూలమొక్కలు ఒకపక్క పాదులు వేయించాను అక్కడక్కడ నారింజ నిమ్మ సపోటా చెట్లు పాతించాను పంటచేసేటప్పుడు పెరట్లో కాయగూరలు కోసి చేటలో తెచ్చి అతనికి చూపించేదాన్ని

ఆవిధంగానే దువ్వెట్లమీద పూవులుకుట్టి కర్టెన్లు వేలగట్టి ఇంటిని అలంకరించాను

రెండు అలమరలలోను ఉన్న పుస్తకాల పట్టిక ఒకటి తయారుచేశాను మొత్తం పదిహేను వందల పుస్తకాలు వున్నాయి

ఆ పుస్తకాలు సర్దుతుంటే అక్కడక్కడ పేజీలమీద మార్జినులో రాసిన నోట్సు కనిపించాయి ఆ రాత చాల కుదురుగా వుండేది సందేహాలు వాటికి సమాధానాలు తెలియని పదాలకు అర్థాలు ఈవిధంగా అన్ని పుస్తకాలలోను నోట్సు కనిపించాయి

నాగభూషణం నవ్వేశాడు నా మాటలకు అతను జవాబివ్వలేదు

ఎన్ని నోట్సు రాశావు నీకు శాస్త్రంమీద ఇంత శ్రద్ధ అని నేను అనుకోలేదు ఎక్కడెక్కడి నుంచో పుస్తకాలు తెప్పించావు ఎంత శ్రమపడివుంటావో?

దానికి కూడా అతను జవాబు చెప్పలేదు ఏదో ఆలోచిస్తున్నాడు

మరి ఆ విషయం ఎత్తలేదు

నాగభూషణాన్ని మళ్ళీ దారిలోకి తేవాలి

నాగభూషణం! మీ మేనత్తకు కూడా నాటకాలంటే అంత యిష్టమా?

అవును నేను పద్యాలు చదువుతుంటే పనిమానేసి వింటూ కూర్చునేది

ఈ ప్రసంగంలో అతనికి అరమరికలులేవు

కొంచెంసేపు ఆవిడ మంచితనం గురించి ఆమె వంటల రుచిగురించి చెప్పాడు



రాగలత

అవిడ చనిపోవడంతో నువ్వు చాల ఇబ్బందులకు లోనయ్యావు పాపం! రోజూ వండుకునేవాడివా?

నేనా! వంట వండడమా? అవి ఆడవాళ్ళు చెయ్యవలసిన పనులు హోటలులో భోంచేసేవాడిని లేకపోతే కారియరు తెప్పించుకునేవాడిని ఒకొక్కప్పుడు హాయిగా ఎస్తు పడుకునేవాడిని

పది సంవత్సరాలయి బాదపడుతున్నావన్నమాట!

లేదులేదు-ఒకటో, రెండో ఏళ్ళు తరువాత వాడొచ్చి అన్ని ఏర్పాట్లు చేశాడు వేళకు భోజనం నిద్ర వ్యాయామం ఇవన్నీ వాడే అమలులోకి తెచ్చాడు మంచినటుడికి ఆరోగ్యం కూడా ముఖ్యమని వాడు చెప్పేవాడు

ఆ వాడెవడు?

మళ్ళా మరోసారి అడిగాను

సాయంకాలంపూట ఆటలాడేవాడివా? కసరత్తు చేసేవాడివా?

అవేవికావు యోగాసనాలు వేసేవాడిని

చాల వింతగావుందే ఇంతకీ నీకు ఆ గురువెవడు? యోగాసనాలు సరీగా వెయ్యకపోతే ఆరోగ్యం మాట అటుంచు, అంగవైకల్యం కూడా సంబవిస్తుంది

నాకు వేరే గురువెవడూలేడు వాడే-వాడికే ఇటువంటి ఊహలు తాను అన్ని రకాల ఆసనాలు వేస్తాడు నాకు చాలవరకు నేర్పాడు రోజూ ఒక అరగంట వరకు చేయించేవాడు

ఇన్నివిదాలుగా నువ్వు నీ శరీరం గురించి శ్రద్ధ తీసుకున్నావు మంచి ఆహారం, నియమంతప్పకుండా వ్యాయామం ఆయుర్వృద్ధికరమైన సంగీతం- ఇవన్నీ నువ్వు పాటించినా ఎందుకీ ప్రమాదం సంబవించింది?

నాగభూషణం దానికి జవాబియ్యడు నా ముఖంలోకి చూస్తాడు ఆ చూపులు నా గుండెల్లోకి పోతాయి ఈ ప్రమాదానికి నేను కారణమని అవి ఘోషిస్తాయి

నాగభూషణం క్రమంగా ఇంట్లో నడవగలుగుతున్నాడు

ఏదో మాటల సందర్భంలో అన్నాను

నాగభూషణం! ఈ యిల్లు నీకు లక్షరూపాయలకు ఎంత చవగ్గా అమ్మారు? అర ఎకరం జాగా ముందుకో చక్కని మేడ, పెరటిలో నుయ్యి, చట్టూ ప్రహరీ- ఇవన్నీ ఏ మూడు లక్షలో అవవలసినవి నువ్వు చాల అదృష్టవంతుడివి

అదృష్టానికేముంది! వాడితో అన్నాను రాగలతను పెళ్ళాడుతానని పెళ్ళికి ముందు మార్పులు కావాలన్నాడు ఆమె విజయనగరం వచ్చి ఉంటుందో లేదో! చాల స్వతంత్రమైన అబిప్రాయాలు అవిడవి ఆమెతో పరిచయం పెంచుకోవాలి సర్వం ఆమె కోసం త్యాగం చేయాలి ఆమె ఎడల నిజాయితిగా ఉండాలి పెళ్ళి చేసుకోమని ఆమెను తొందర పెట్టకూడదు వాడిఆలోచనలు ఎంత ముందు చూపు కలవో నేను చెప్పలేను ఒక ప్రణాళిక- పెళ్ళి ప్రణాళిక- అను- ఏమను- అది తయారు చేశాడు అందులో బద్రాచల యాత్ర కూడా వాడి ఆలోచనే- ఆ వర్తకులు మా వూరివాళ్ళే- వాడు కొవ్వూరులో తన స్నేహితుడికి రాసి ఇంటి గురించి కనుక్కున్నాడు తాను స్వయంగావచ్చి బేరం నడిపాడు వాళ్ళకి నచ్చ చెప్పి తక్కువ దరలో కొనిపించి రిజిస్ట్రేషను చేయించాడు

నాకేమీ కాళ్ళందడంలేదు ఎంత ఉదార చరితుడు ఆ 'వాడు

భూముల విషయంలో కూడా అంతే వాళ్ళు కృష్ణా జిల్లా వాళ్ళు ఏదోమాట వాసికి ఆ ప్రాంతాలలో పంట భూములు కావాలన్నారు ఈ ప్రాంతాల వారైతే ఎకరం పాతికవేలకు కూడా పోదు వాళ్ళు ఆ పదిహేను ఎకరాలు, ఎకరం ముప్పై అయిదువేలకు కొనడమే కాకుండా, రిజిస్ట్రేషను ఖర్చులు బరించారు ఉద్యోగం చేసినా చేయకపోయినా, నెలకో పదిహేను వందలు కనీసం చేతికందాలని మూడు లక్షలకు పైగా బాంకిలో వేశాడు

తరువాత అతనెందుకు ముందుకు రాలేదు?

నాగభూషణాన్ని నాకు అప్ప జెప్పాడు అతని మంచి చెడ్డలు నా మీద వేశాడు చాలా గొప్ప నటుడిని తాను తయారు చేసి అతనిని బద్రంగా చూచుకోవలసిన బాద్యత నా మీద ఉంచాడు

అంత మంచివాడికి కనీసం ప్రియ మిత్రుడి ఆరోగ్యం గురించి తెలియ జేయవలసిన అవసరం ఎంతేనా ఉంది ఈ మహానటుడు తానుగా ఉత్తరం కూడా వ్రాయలేదు అంతగొప్పవాడు కాలేజీలో ఆ రోజు ఉపన్యాసం ఎలా ఇచ్చాడు? అది కూడా 'వాడి' చలవే

నా మీద నాగభూషణం బారంవేసి అతను మరుగైపోతున్నాడు

అతను చేయిదాటి పోకూడదు

అతనిని ఇటువేపు తిప్పుకోవాలి ఏదో రోజు నాగభూషణాన్ని పెళ్ళాడినా ఆ మిత్రుడిని పోగొట్టుకోకూడదు

కాని నాగభూషణం ఏ విషయం అతని గురించి ప్రస్తావించినా ముభావంగా ఉంటున్నాడు


నాకు అతనికి రోజులు గడుస్తున్న కొద్దీ దూరం హెచ్చుతున్నది

ఏ రోజేనా పోస్టుమాను శుబలేఖ ముఖం మీద కొడితే ఏం ఏడ్చినా ప్రయోజనమేమిటి?


ఒక రోజు నాగభూషణంతో వాదించి, కనీసం ఆ మిత్రుడికి ఉత్తరం రాయడం తన దర్మమని నొక్కి చెప్పాను వ్రాసిన ఉత్తరాలు తనకు వినిపించి మరీ పోస్టు చేస్తానన్నాను అతను నోటితో అంగీకరించినట్లు చెప్పకపోయినా మేము కొవ్వూరు చేరిన మూడు నెలల తరువాత మొదటి ఉత్తరం తయారు చేశాను

రాజశేఖరం,

ఈ విదంగా నిన్ను పరిచయమున్న వాడిలా సంబోదించి ఉత్తరం రాస్తున్నాను నీకు, నాకు, నాగభూషణానికి మద్య ఏ మర్యాదలు అక్కరలేదు బహుశా నా గురించి నాగభూషణం అంతగా చెప్పకపోయినా నీ గురించి మాత్రం నాకంతా తెలుస్తున్నది ఏ విషయం ఎలా ఉన్నా మనిద్దరం నాగభూషణం ఆరోగ్యం బాగుపడాలని కోరుతున్నవాళ్ళం ఇంత పెద్ద ఇంట్లోను, నేను, నాగభూషణమే ఉంటున్నాము నాగభూషణం ఇంటిలో నడుస్తున్నాడు అతని ఆరోగ్యం గురించి వారానికో ఉత్తరం రాయడానికి అతను అంగీకరించాడు నువ్వు కొత్తగా దగ్గిరకొచ్చిన స్నేహితుడివికావు ఈ స్నేహం చాల వింతయినది మన ప్రవృత్తికి అనుకూలమయిన వాళ్ళతో చేసిన స్నేహం రోజు రోజుకి అభివృద్ధి పొందుతుంది మంచి స్నేహితుడు లబించడం పూర్వపుణ్య సుకృతమే ఒక్కొక్కరికి ఒక్కొక్క విద్యలో నైపుణ్యముంటుంది నాగభూషణం చక్కగా మాట్లాడతాడు నాకది చేతకాదు నా మనసునిండా ఆలోచనలే- అదుపు తప్పిన ఆలోచనలు- నాగభూషణంతో మాట్లాడుతున్నప్పుడు, పెరటి తోటలో పని చేస్తున్నప్పుడు ఏ విదమైన ఆలోచన ఉండదు అతను భోజనం చేసిన కొంత సేపటికి నిద్రపోతాడు నేను కిటికీ దగ్గిర కూర్చొని గోదావరిని చూస్తుంటాను ఆ నదికి ఇటువైపు అటువైపు ఉన్న జనుల జీవితం గురించి ఆలోచిస్తాను



అతిథులకు స్వాగతం చిరునవ్వులతో రస్న వారికి సత్కారం.



■ ఎంతో రుచికరం
పౌడరు, ద్రవ
రూపాల్లోని రెండు
కాన్సంట్రేట్ల ఫలితం

■ ఎన్నెన్నో రుచులు
పసందైన 10
రుచులు మరి
దేనిలోనూ లేవు


■ కలపటం సులభం
మీ చిన్నారి
చిట్టితల్లి సైతం
తయారుచేయగలదు

Mudra A Pl 3408Tel

ఒక ప్యాక్‌కు 32 గ్లాసుల పానీయం అయినా ఎంతో పొదుపైనది

ఇంకేది మాత్రం దీనికి సాటి— ఇది సాటిలేని మేటి.

రస్న



భారతదేశపు అత్యధికంగా అమ్ముడవుతున్న సాఫ్ట్ డ్రింక్ కాన్సంట్రేట్

రాగలత

ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి నిద్రపోయేవరకు వాళ్లకు నదితో సంబంధముంటుంది వారి నిత్య జీవితాలలో ఈ గోదావరి ఒక భాగం- నది ఒడ్డున పడవలు బాగు చేసుకుంటారు సరకులు పడవలకెత్తుతారు వాటి నుండి దింపుతారు- నది గట్టునుండే ఆలయాల్లో నిత్యం పూజలు అభిషేకాలు జరుగుతునే ఉంటవి ఋతువు ఋతువుకి ఆ నదీ గమనంలో మార్పు ప్రజల జీవితాలలో మార్పు- వర్షరుతువులో గంభీర గమనంలో ఈ నది వరవళ్ళు తొక్కుతుంది ప్రజల మనసులు భీతితో కొట్టుకుంటాయి ఈ అమ్మ కోపం తగ్గి శరత్తులో కొప్పులో ముడుచుకున్న రెల్లు పూలు గాలికి ఊగుతుంటే మందంగా మందంగా ముందుకు సాగుతుంది అవ్వలగట్టున చీకటి రాత్రిలో

వేచియున్న ప్రేమికుడు ఇవ్వలి గట్టుమీద ఒక ఇంటి నుండి కనుపించే దీపపు వెలుతురికై తపిస్తాడు ఆ దీపం వెలుతురిలో అతని ప్రాణమయిన మరొకరు ఎదురు చూస్తుంటారు వాళ్ల హృదయాలలో చిగురించిన కోరికలు ఆ కాంతితో కొత్త జీవం పోసుకుంటాయి ఎంత రమ్యంగా ఉంటాయి ఈ ఊహలు

నాగభూషణం ఒకందుకే ఒప్పుకున్నాడు తన ఆరోగ్యం గురించి నీకు ఉత్తరం రాయడం వరకే అంగీకరించాడు నీ నుండి జవాబు మాత్రం అతను కోరలేదు ఈ ఉత్తరాలకు కాగితాల మీద జవాబులెందుకు? భావాలు రెక్కలు కట్టుకొని ప్రయాణం చేస్తాయికదా-

రాగలత-

ఆవిధంగా మా యిద్దరిమధ్య ఉత్తరాలు మొదలయాయి ప్రత్యుత్తరాలకు తావులేకుండాపోయింది

విధిగా వారానికో ఉత్తరం రాసేదాన్ని ఆదివారం రాయడం పూర్తిచేసి సోమవారం ఉదయమే పోస్టులో వేసేదాన్ని

నాగభూషణం ఆ ఉత్తరాలను వినేవాడు మౌనంగా గదిలో పచారులు చేసేవాడు సోమవారం అంతా అతను మతిపోయినట్లే ఉండేవాడు

నా ఉత్తరాలలో అన్ని విషయాలు చోటుచేసుకునేవి ఏవి చెప్పాలని తహతహలాడానో వాటినన్నిటిని వాటిలో రాశాను మారే ఋతువులు మారని నా బ్రతుకు నేను కనేరంగుల కలలు నేను కోరిన ఆదర్శాలు నా అభిరుచులు నాకు లలితకళలలో గల ప్రావీణ్యం నేనెవరినో నేనెవరినికానో అన్నీ ఆ ఉత్తరాలలో వుండేవి

నాలో స్వార్థం పేరుకుంది

అతను దూరం కాకుండా ఏ పని చేయలేకుండా దిగ్బంధంచేసే మాయాజాలం పన్నాను

లోకంలో బతకడానికి పరిశ్రమించే ప్రాణికోటిలో నేనూ చేరిపోయాను

★ ★ ★

లోకానికి తెలియని విషయం ఒకటుంది

దానిగురించి తలచుకుంటే నా ఒళ్ళు పులకరిస్తుంది

ఆ విషయం రెండున్నర సంవత్సరాలనుంచి నన్ను కాపాడుకువస్తోంది

ఆ మరునాడే పోటీ నాటకం హరిశ్చంద్ర ప్రదర్శిస్తారు గూడూరు వీరభద్రరావు అనంతపురం దర్మయ్య విపరీతంగా ప్రచారం చేస్తున్నారు మా తరపున కొట్టించిన బ్రోచర్లు గదిలో ఒకమూల పడివున్నాయి ఎవడినో పంచమంటే వాడు కొన్ని కాగితాలు పంచి మిగిలనవాటిని మామీద పడేసి శత్రుపక్షాల ప్రచారంలో చేరిపోయాడు నాగభూషణం చాల గాబరా పడుతున్నాడు ఏం చేయడం?

హఠాత్తుగా నాకు జ్ఞాపకంవచ్చింది

నాగభూషణం! నీ శిష్యుడో ఎవరో అతను, కణ్వుడు వేషం వేసినవాడు అతను మీ వూర్లో ఎక్కడున్నాడో నాకు తెలీదు అతనికి నువ్వంటే చాల అభిమానం నీకోసం ఎటువంటి చిన్నపని అయినా భక్తిశ్రద్ధలతో చేస్తాడు ఏవో మనస్పర్థలు తలెత్తవచ్చు మనం కార్యవాదులం కావాలి నువ్వు అంగీకరించి అతని అడ్రసుచెప్తే వెంటనే టెలిగ్రాం యిస్తాను రేపు ఉదయానికి ఇక్కడికి చేరుకుంటాడు నేనుచూస్తే ఆడదానిని నీ స్నేహితులందరూ శత్రుపక్షంలో చేరిపోయారు శత్రువులు మందు దోసెళ్ళతో వాళ్ళకి తాగబెడుతున్నారు రేపొక్కరోజు మాత్రం నీ మనిషిని తెప్పించు

నాగభూషణం అరగంటసేపు ఆలోచించాడు అతను జౌననేసరికి సాయంకాలం ఆరుగంటలయింది ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాము వెంటనే యిచ్చి వచ్చాను

చాలకాలమయి ఆ మనిషిని చూడాలని కోరికవుంది ఈవిధంగానేనా అతనితో గడపవచ్చునని అనుకున్నాను

ఆ రాజశేఖరం ఉదయం తొమ్మిదిన్నరకు మా హోటలు చేరుకున్నాడు

అతనిని చూడగనే నాగభూషణం పడిన భయానికి అర్థం కనిపించింది అతను రాత్రంతా నిలబడే ప్రయాణంచేశాడు బెర్తు దొరకలేదుపో కనీసం కూర్చోడానికి కూడా అతనికి చోటుదొరకలేదు అతని ముఖం స్వచ్ఛంగావుంది అతని కళ్ళు విశాలంగా కనిపించాయి అతని పెదవులమీద చిరునవ్వు-అతని ఫాలంమీద అదుపు తప్పిన ముంగురులు

అతనిని చూడగనే ఏదో అపరాని ఆకర్షణ

నాగభూషణం! కార్యక్రమం చెప్పు

నాగభూషణంలో చాల మార్పొచ్చింది నా ముఖంలోకి చూడడం కూడా మానేశాడు

రాజా! వాళ్ళిద్దరూ విపరీతమైన ప్రచారం చేస్తున్నారు అటకట్టించాలి

నాటకం నీది ఎన్నిగంటలకు?

రాత్రి పదకొండుకు

ఎంతవరకు ప్రచారం చేయవచ్చు?

రాత్రి ఎనిమిది గంటలకు మొదటి నాటకం మొదలు పెడతారు అంతకుముందు ఒక గంట వరకు ప్రచారంచెయ్యవచ్చు

నువ్వెన్ని గంటలకు థియేటరు కెళతావు

సరిగ్గా ఏడు గంటలకు

అయితే నిన్ను థియేటరు దగ్గిరే కలుస్తాను కొంచెం దూరంవరకు పోవాలి తిరిగి రావడంలో ఆలస్యమవుతుంది

మరేం విచారంలేదు నాటకాలు అయినవరకూ నువ్వు వుండక్కరలేదు ఏదైనా రైలు దొరికితే వెళ్ళిపోవచ్చు

రాజశేఖరం నవ్వాడు


నాకు కూడా సెలవు దొరకలేదు వెంటనే వెళ్ళిపోతాను

తొందరగా స్నానంచేసి టిఫిన్ తినివెళ్ళిపో! ఆలస్యం చెయ్యకు

అతను తొందరగా అన్నీ ముగించుకొని వెళ్ళిపోయాడు

అప్పటికి పదిగంటలయింది

(ఇంకావుంది)



ఇప్పుడు సౌందర్య పరిచర్యలో ఆనందం...
చందనము, పసుపుతో అనుదినం!



సంతూర్
చందనము, పసుపు చేరిన సబ్బు.


సుఖానుభూతినిచ్చే సుగంధం గల చందనం. సౌందర్య పరిచర్య చేసే శుభ్రకారకమైన పసుపు. సాంప్రదాయిక సౌందర్య పరిచర్య గురించిన ఈ రహస్యం ఇప్పుడు ఒక కొత్త సౌమ్యమైన సబ్బుకు పరిమితం.

సంతూర్. నిన్నటి సౌందర్య రహస్యం నేటి స్త్రీకి స్వంతం.



మీ సహజ సౌందర్య పరిచర్య.

WIPRO LIMITED
Closer to the consumer.



దేవుడి మీద భారంవేసి బస్సులో కూర్చున్నాను మద్రాసు– విజయవాడ ఆర్టీసీ బస్సులో డిసెంబర్ చలిరాత్రి వేళ ప్రయాణం చేయటమంటే మాటలా' అంతా బాగున్నప్పుడు నేనూ హేతువాదినే దేవుణ్ని నమ్ముకోవటంకన్న మనిషిని నమ్మడమే ఉత్తమమని గంభీరోపన్యాసం చేయగలను కాని దిక్కుమాలిన ఆఫీసు పనిమీద మద్రాసు మహానగరంలో రోజంతా చెడతిరిగి రాత్రి భోజనానిక్కూడా టైములేక టీతో సరిపెట్టి నడుం విరిగే పరిస్థితిలో ఆర్టీసీ బస్సు సీటులో కూలబడినప్పుడు మానవమాత్రుడెవడైనా నన్ను రక్షించగలడా' దేవుడే నన్నోకంట కనిపెట్టి వుండాలిగాని

అంత అలసటలో నిస్సత్తువలో కూడా నాకో వింత విషయం చప్పున స్ఫురించింది దేవుడిమీద భారం వేస్తున్నాననుకున్నానేగాని దేవతమీద భారం అని ఎందుకు అనుకోకూడదు దైవ ప్రపంచంలో ఆడా మగా జనసంఖ్య దాదాపు చెరిసగం ఉండాలికదా? ఈ భూప్రపంచంలో ఆపదవచ్చిపడిన దుర్ముహూర్తాల్లో ఆడా మగా తారతమ్యం లేకుండా దేవుడా! రక్షించు! అని ఆక్రోశిస్తారే తప్ప– దేవతా! కాపాడు! అని ప్రాధేయ పడరెందుకు? దీనిబట్టి చూస్తే దైవశక్తి పురుషస్వరూపమే ననుకోవాలా! లేక పురుషాధిక్య సమాజం దైవాన్ని కూడా మగతనంతో ముడిపెడుతోందనుకోవాలా? పాశ్చాత్యుల్లో పురుషాధిక్య వాసనలు తగ్గుముఖం పడుతున్నా వాళ్లూ ఇప్పటికీ ఆపత్కాలంలో ఓగాడ్! అంటున్నారే -తప్ప ఓగాడెస్– అనడం లేదెందుకు?

బస్సు దూసుకుపోతుండగా నేనీ భావ ప్రపంచంలో చాలాసేపు విహరిస్తూ ఉండిపోయాను నా డొక్కలో ఏదో పశువు కుమ్మినట్లయేసరికి ఉలిక్కిపడ్డాను

నా పక్కసీటులో ఒక మానవజీవి ఉన్న సంగతి నేను అంత వరకూ గుర్తించకపోవడం పొరపాటే పొరపాట్లని ఆలస్యంగా గుర్తించటం పరిపాటి కావటంతో డొక్కలో పోట్లు తగులుతుంటాయి అప్పుడప్పుడూ

నేను ఎప్పటికీ హేతువాదినే చూస్తేగాని దేవుణ్ని నమ్మను లేడా' అని విస్తుపోతాను ఉన్నాడా' అని అనుమానిస్తాను అది వేరే విషయం కాని కొందరు మనుషుల్లో దేవుణ్ని చూశాను అతి కొద్ది మనుషుల్లో– మనుషుల్ని చూశాను చాలామంది మనుషుల్లో జంతువుల్ని చూస్తూనే ఉన్నాను మనుషుల్లో జంతువుల్ని నేను చూసిన తక్షణం గుర్తుపట్టగలను సందేహమేలేదు నా ప్రక్కన కూచున్న యువకుడు ఒక ఎద్దు సందేహంలేదు అసలైన ఎద్దు అయితే కొమ్ములతోనే కుమ్ముతుంది మనిషిగా ఉన్న ఎద్దు మోచేతుల్తోను భుజంతోనూ మోకాలితోనూ కాలితోనూ ఎలాగైనా కుమ్ముతుంది జీన్స్‌పాంట్ తెల్లషర్టు టక్‌చేసి మెడకి మప్లరు బిగించి రాత్రివేళ కూడా నల్లకళ్లద్దాలు ధరించిన ఈ ఎద్దును ప్రక్క సీటులో భరించవలసి రావటం నా ఖర్మం విజయవాడదాకా ఈ తోపుడు, కుమ్ముడు జరుగుడు నసుగుడు శాంతిని తట్టుకోవటమంటే ఇక దేవుడేకదా నన్ను రక్షించాలి!

కొద్ది క్షణాల్లోనే ఎద్దు నాతో మాటలు కలిపేశాడు లేకపోతే నేనే అతన్తో మాటకలిపానా? ఎలాగో– ఇద్దరికీ మాటలు కలిశాయి తను బెజవాడదాకా అన్నాడు నేనూ బెజవాడేనని తెలుసుకుని కాస్త ఇబ్బందిగా మొహం ఎట్టాడు అదేమిటా? అనుకుంటూ వుండగానే – ఈ సీట్లో చాలా ఇరుకు అన్నాడు అచన్నమాట సంగతి ఏ నెల్లూరులో అయినా నేను దిగిపోతే హాయిగా రెండు సీట్లలో కునికెయ్యవచ్చని యెదవాలోచన తప్పకదూ?

–అసలీ సీట్లు అవి సైంటిఫిగ్గా ఎట్టలేదండీ మనవాళ్లు అని మొదలెట్టాడు ఎద్దు మరి కాస్సేపట్లోనే తెలిసిపోయింది- ఇది దేశవాళీ పల్లెటూరి ఎద్దుకాదు ఆధునిక శాస్త్రసాంకేతిక విజ్ఞానాన్ని కాచి వడపోసి గొంతులో చిక్కుకున్న నికార్సయిన సైంటిఫిక్ ఎద్దు!

అంత భారీకాయానికి ముప్పయ్యేళ్ళ వయసుకూడా లేకపోవటం ఎంత వింత! ఇంకా ఉద్యోగమూ సద్యోగమూ లేకపోవటం మరీ ఎంత ఇన్నేళ్ళూ చదువులోనూ రీసెర్చిలోనూ గడిపేశాడు వచ్చే నెల బొంబాయిలో ఇంటర్వ్యూ ఉందట దానికి గట్టి రెకమెండేషన్ తీసుకుపోవాలని బెజవాడ వెళ్తున్నాడట ఇంటర్వ్యూకి పిలిచిన కంపెనీ బాస్‌కి తిక్నెస్ట్ ఫ్రెండొకాయిన బెజవాడలో వున్నారట్ట ఆయన్నుంచి రెక్ పట్టుకెళ్తే బ్రహ్మాస్త్రంలా పని చేస్తుందని ఆశ తనెప్పుడూ సైంటిఫిగ్గా ఆలోచిస్తాడుకదూ' రెకమెండేషన్ లేనిదే ఎవరూ ఉద్యోగాలివ్వరని యింటా బజాయించి చెప్పవచ్చునన్నాడు

బస్సు కుదుపులు ఎక్కువయ్యేసరికి మనవాళ్లు బస్సు బాటల్ని సైంటిఫిక్‌గా నిర్మించటం లేదన్నాడు ముందసలు రోడ్లు సైంటిఫిక్‌గా వెయ్యాలన్నాడు మొత్తానికి నన్ను సైంటిఫిక్‌గా నమిలి మింగేస్తున్నాడు ఎద్దు,

ఎద్దు చేత గడ్డిలా కొరికి నమలబడకుండా నెమరు వేయబడకుండా బయటపడే మార్గమేమిటా అని బుర్రబద్దలు కొట్టుకొని చాతనయినంత సైంటిఫిగ్గా ఆలోచించాను

దహించి వేసే ఆకలి నిస్సత్తువగా అణిగి చల్లారి అలసట ఆవరించిన తర్వాత కూడా నిద్ర ఆవరించడమే ఇటువంటి పరిస్థితుల్లో దేవుడిచ్చిన వరం కనీసం నిద్ర అభినయించినా ఎద్దు పోరు తప్పుతుందని నిద్రాముద్ర వేశాను కిటికీ అద్దానికి మోచేయి దన్నుపెట్టి బస్సు కుదుపుల్తో పుర్రె బద్దలైపోకుండా అరచెయ్యి వొత్తుగా తల ఆన్చి ఎలాగో కళ్లు మూసుకున్నాను అంతవరకూ జర్మనీ సైంటిస్టుల అద్భుత విజయాన్ని ఏకరువు పెడుతున్న ఎద్దు నా నిద్రపోజు చూచి స్పీడూ వాల్యూమూ కొంచెం తగ్గించి మీకు నిద్రొస్తున్నట్టుంది అని టీరీ ఆవ్ కర్వేచర్‌కి ఉపసంహారం చెప్పకుండానే మాటలు ఆపేశాడు

దేవుడు సర్వాంతర్యామి అన్నదెవరోగాని ఎప్పుడో ఒకప్పుడు బస్సుల్లో కూడా ప్రయాణం చేసి ఉంటారు నిద్ర పోజుకే ఎద్దు బారి నుంచి నేను బయటపడడం చాలదన్నట్టు ప్రభువు తన లీలను మరింతగా చూపిస్తూ స్టేజీ మీద కర్టెను వేసేసినట్లు నా మస్తిష్కంలో నిద్ర తెర వేసేసినాడు

కుదుపుతో ఉలికిపడి మేలుకున్నాను బస్సుఆగి వుంది నాతోపాటే నిద్ర నుండి మేలుకున్నారు కాబోలు ఇతర ప్రయాణీకులు కొందరు వొళ్లు విరుచుకుంటూ ఆవులిస్తూ కళ్లు నులుముకుంటూ ఇదేం ఊరు? కాఫీకి ఆపారా? అని ఆరాలు తీస్తున్నారు

నిద్రతో కాస్త బడలిక తీరగా జీవితం మీద కొత్త ఉత్సాహం తెచ్చుకొని కాఫీకి దిగుదామనుకొన్నాన్నేను ప్రక్క సీటు ఎద్దు కూడా అప్పుడే ఆవులిస్తూ కళ్లు నులుముకుని మరి కాఫీ కొట్టు కనపడదేమండి? అని నన్నడిగాడు బాగుంది నేనా బస్సు ఆపింది?

అదే చూశాను నేను కూడా రోడ్డు కవతలగాని ఇవతలగాని కాఫీ కొట్టు లేదు అటువైపు ఒక ఆలయం ఉంది అంతే

అంతలో డ్రైవరు సీటు నుంచి కిందికి దూకేసి తలుపు దబ్బుమని చప్పుడయ్యేలా వేసేసాడు

భవభూతి కాలంలో బస్సులు లేవు డ్రైవర్లు కండక్టర్లు కూడా లేరు అందుకే ఆవుదూడల్ని ఉపమానం తీసుకున్నాడు కవిత్వంలో శబ్దం

వెంటఅర్థం దేనువు వెంట వత్సంలా [illegible] ఎదన్నాడు ఇప్పుడు [illegible] వెంట కండక్టర్ అలాగే వెళ్ళిపోయాడు

కాఫీక్కాదండి గుడి కదూ! గుళ్ళోకెళ్లారు డ్రైవరూ కండక్టరూ అన్నాడు వెనకనుంచి సమయజ్ఞుడు విషయజ్ఞుడు అయిన ఒక ప్రయాణీకుడు

ఆ మాట చెవిన పడిన కాస్సేపటికి ప్రయాణిక లోకంలో ప్రశ్న పరంపరలు సమాదాన శకలాలు వెలువడ్డాయి

అదేం వూరండి? నాయుడుపేటలా వుందే

కాదండీ సూళ్ళూరుపేట మరి అదేం గుడండీ?

అదిగో ఎదో రాసుందిగా ... చెంగాళమ్మ ...

ఓ చెంగాళమ్మ దేవస్థానంటండీ ... ఖమ్మంలో మావాళ్ళు చెప్పారు చాలా మహిమలుగల దేవతట

ఎలాగూ ఆ పేరుగా వెళ్లొద్దామెంట వెళ్లొస్తే పోలా' అంతసేపు ఎస్సు వుంటుందాండ'

ఎందుకుండదు" డ్రైవరే వెళ్లాడుగా లెగండి మరైతే

క్షణాల్లో చాలామంది దిగిపోయారు

నలుగురితో బాటు నారాయణా అని నేనూ దిగిపోయాను ఇదంతా చూస్తున్న ఎద్దు షిట్ అన ఎకపద వ్యాఖ్యానం చేశాడు కాలు పక్కకు వంచి నాకు దారిచ్చేప్పుడు మోకాలితో నా మోకాలిని నలిఎపారేస తన ఎద్దు ముఖాన్ని మరోసారి నిరూపించుకొన్నాడు

కునికిపాట్లు పడుతున్నారు

దేశంలో దేవతల బయోడేటాకు మాత్రం తడుముక్కునే అవసరమే వుండదు ఎస్సు దిగి నాకన్నా వొళ్ళుడుగు ముందుకు నడుస్తున్న బక్తుల్లో కొందరు అప్పుడే చెంగాళమ్మ ప్రత్యేకతను ప్రశస్తిని ఎకరువు పెడుతున్నారు

చాలా మహమలుగల దేవతట చెంగాళమ్మ వ్యాదులొచ్చినప్పుడు మొక్కుకుంటే ఇట్టే నయమయిపోతుందట ఇక్కడికొచ్చి వో రాత్రి బస చేస్తే బ్రతుకులో దశ మారిపోతుందట కష్టాలు గట్టెక్కుతాయట అమ్మ దర్శనం చేసుకోకుండా దాటిపోతే మాత్రం, జరగాల్సిన పనులు మాత్రం ఎంత గింజుకున్నా జరగనే జరగవట - నయం ఆఫీసు పనిమీద వెళ్ళి తిరుగుప్రయాణం చేస్తున్నాను గానీ, నాకు కావలసిన పనులేమీ లేవు - అయినా ఎలాగూ అమ్మవారి దర్శనమయిపోయింది. కాబట్టి, నాకిక కొద్ది రోజులపాటు ధీమాగా ఉంటుంది.

శైవభక్తి గురించి భవభూతి ఏమన్నాడో నాకు తెలియదుగాని, డ్రైవర్‌కి కండక్టర్‌కి చెంగాళమ్మ పట్ల అచంచలమయిన విశ్వాసం ఉంది. దేవుళ్ళ మాట దేవుడెరుగు. భక్తి వుండబట్టే దేశంలో అంతో




చెంగాళమ్మ ఆలయం చాలా విశాలంగా ఏటుగా ఉంది మరుసటి రోజు ఎదయినా తిర్నాల వుందేమోగాని చాలామంది బక్తులు ఆవరణలో

ఇంతో పాపభీతి మిగిలవుంది

తైల చోదిత షట్చక్ర వాహన వాహన చోదకుడు ప్రయాణ నిర్వాహకుడు కూడా అమ్మవారికి ఎకంగా

ఈ వేమన పద్యాలు



తలపవశముగాదు తత్త్వంబు బ్రహ్మంబు
తెలియలేదు బ్రహ్మదేవుడైన
యిసుక బావి ద్రవ్వ నెవ్వరితరమయా
విశ్వదాభిరామ వినురవేమ

అర్చనే చెయించేశారు

చెంగాళమ్మ ప్రసన్న గంబర ఎదనం నాకు కొండంత ఊరట కలిగించింది ప్రయాణ మధ్యే దేవీ దర్శన ప్రాప్తి రస్తు అని దేవ పురోహితులెవరో దీవించి వుంటారు గావును హారతి కళ్లకదు కొన్న తర్వాత తీర్థం సేవిస్తూండగా నాకు మరో తత్వ విశేషం విదితమయింది మద్రాసులో బస్సెక్కినప్పుడు అనుకొన్నాను కదా దేవుడా! అని పిలుస్తారు గాని దేవతా! అని ఎందుకు ఆక్రోశించరని దీనివెనుక ఒక దేవ రహస్యం ఉందని పించింది పిలిస్తే పలికితే పలుకుతాడు దేవుడు పిలవకనే కరుణిస్తుంది దేవత లక్ష్మీ ప్రసన్నం తనుకోండి సరస్వతీ కటాక్షం

భారం

తీసుకోండి వాటంతట అవి రావలసిందే రమ్మన్నారావు తమంత వచ్చి బ్రతుకుల్ని వెలిగిస్తాయి ఈ టీరీ ఎంతవరకు ఆమో దయోగ్యమని బుర్రగోక్కుంటూ బస్సు వైపు నడిచాను ప్రయాణీక సహచరుడెవరోగాని చెంగాళమ్మే ఇచ్చి పంపినట్లుగా నా చేతిలో చిటికెడు కుంకుమ పెట్టాడు నొసట దిద్దుకుంటూ బస్సెక్కాను

సీటులో వెళ్లకలా చేరగిలబడి అసహనంగా చూస్తున్నాడు ఎద్దు మోకాలితో నా కాలిని మరోసారి కుమ్మితే కుమ్మాడుగాక ఎట్టకేలకు నన్ను నె ఎటులో కూలబడి వచ్చాడు

వెళ్లారా గుళ్లోకి' అన్నాడు ఎద్దు

వెళ్లానన్నాను ఏమొస్తుందట వెళ్తే' పులిసెడు తీర్థం చిటికెడు కుంకుమ మళ్లీ భక్తి అనేది మనసులో వుండాలని ఉపన్యాసాలు చెప్తారు అందుకే మనమిలా వెనకబడిపోతున్నాం దేంట్లోగాని సైంటిఫిక్ థింకింగ్ అనేదే లేదు ఏదిగాని అనలైజ్ చేసి థింక్ వేయడం మనకి తెలీదు

దొరికి పోయాన్రా బాబూ అనుకొంటున్నా మళ్లీ ఇప్పుడు వెంటనే నిద్రెలా వస్తుంది?

చెంగాళమ్మ ఈసారి ఎలా రక్షిస్తుందో చూడాలనుకుంటూ వుండగానే

ప్రయాణీకులు ఒక్కొక్కరూ వచ్చి బస్సులో తమ తమ స్థానాలను అలంకరిస్తున్నారు భారీ కాయపు ప్రయాణీక పేషంటొకాయన గసపోస్తూ బస్సులో కొచ్చేసి వగరుస్తూ సీటులో చతికిలబడాడు

హమ్మయ్య! అన్నాడు హిందరూ వెళ్ళొచ్చాం తర్వాత మనం వెళ్ళకపోతే యేం బావుంటుంది? హిందునా దర్శనం చేసుకోకుండా వెళ్తే ఎన్నుకావన్నారు అసలే ఆపరేషన్‌కని వెళుతున్నా గదా దర్శనమయిందిగా ఇకపర్లేదు అన్నాడు

డ్రైవర్ బస్సెక్కేశాడు కండకర్ బస్సులో కలయజూసి తలలు లెక్క పెట్టేసాడు ఇక బస్సు కదలబోతుందనగా

నా ప్రక్కనున్న ఎద్దు సీట్లోంచి లేచేశాడు

ఆగండాగండి

అని రంకె వేస్తూ డోర్ దగ్గరికి గెంతి ఇప్పుడే వచ్చేస్తాను అని అరుస్తూ బస్సు దిగిపోయాడు

ఇంతసేపూ కాసివ్వక ఏంజేస్తున్నారండి అని నొసలు చిట్లించాడు కండక్టర్ అరె అందుగ్గాదయ్యా అన్నాడు డ్రైవర్ రోడ్డు వైకి చూస్తూ

చర్రున రోడ్డు దాటి పరుగెడుతున్నాడు ఎద్దు గుడి వైపు

ఇంతసేపూ నిద్రపోయాడు గాబోలు అన్నాడెవరో ప్రయాణీక పరిశీలకుడు ఆ తర్వాత బస్సులో లఘు వాఖ్యానాలు వెలువడ్డాయి

పోవాలితే దైవ దర్శనం కదా మరీ చెంగాళమ్మా మరొకరా? ఇంతసేపూ వెళ్లడేం మరి కుర్రాడైనా బుద్ధిమంతుళ్లా వున్నాడు వయసులో ఏముంది? భక్తి అనేది మనసులో కదా వుంటుంది?

కొద్ది క్షణాల్లోనే గుడి ద్వారంలో ప్రత్యక్షమయాడు ఎద్దు వరవరా రోడ్డు దాటి వచ్చి వగరుస్తూ బస్సెక్కి సీటులో జేరిపోయాడు అతని నుదుట కుంకుమబొట్టు దగదగమని మెరిసిపోతోంది

బస్సు కదిలింది

సైంటిఫిగ్గా ఆలోచించడ మెలాగో తెలీక తికమక పడుతున్నాన్నేను

ఇంటర్వ్యూ పనిమీద వెళుతున్నాను గదండీ ఎందుకైనా మంచిదని ఏమంటారు? అన్నాడు ఎద్దు

ఏమంటామా? సైంటిఫిగ్గా ఏమీ అనలేను □

సీరియల్

ప్రతిస్పందన

అన్నపూర్ణ



(గత సంచిక తరువాయి)

రవికిరణ్ తన అభిప్రాయాన్ని తెలియజేశాడు తండ్రికి

ఖాళీగా కూర్చున్నదిమొదలు అనవసరమైన ఆలోచనలు కలుగుతున్నయ్. డాడీ అందుకని ఏదో ఒక వ్యాపకంలో పడదామనుకుంటున్నాను అనిరుద్ధ్ రచయిత మీకు తెలుసుకదా? ఓ పబ్లిషింగ్ హవుస లాంటిది పెట్టి అతడి పుస్తకాలను అచ్చు వేద్దామనుకుంటున్నాను పరిస్థితులు అనుకూలిస్తే అతడొక్కడివే కాకుండా మంచిమంచి రచయితల పుస్తకాలు కూడా తీసుకుంటాను అంటూ

పుస్తకాలు ప్రచురిస్తావా? ఆ వ్యాపారాన్ని నిర్వహించగలనన్న నమ్మకం నీకుందా? అడిగాడు శేషాద్రిగారు

అనిరుద్ధ్ సమాజసత్యం కలం పేరుతో రచనలు చేస్తుంటాడని సౌందర్య లోగడే చెప్పింది ఆయనకు

ఈవిషయంలో అనిరుద్ధ్‌గారి సహాయం తీసుకుంటాను రచయితల గురించీ పుస్తకాలగురించీ అతడికి కొంత అవగాహనవుంటుంది లాభం వచ్చేట్టయితే సగం వాటా యిస్తానని అనిరుద్ధ్‌కు మాట యిచ్చేశాను డాడీ చెప్పేశాడు రవికిరణ్

లోగడ మాటేమోగాని యిప్పుడు అంగవికలుడైన కొడుకంటే అమితమైన సానుభూతి శేషాద్రిగారికి అభిరుచిలేని ఏదో బిజినెస్ పెట్టించి అతణ్ణి నిరుత్సాహపరిచేకంటే వుత్సాహపడుతున్న వ్యాపారంలో ముందుకు నడవమని ప్రోత్సహించటమే మంచిదనిపించింది

"సరే బాబీ అలాగే చెయ్యి అన్నాడుపైకి

థాంక్యూ డాడీ థాంక్యూ రవికిరణ్ కనులు మెరిసిపోయాయి

*　　　*　　　*　　　*　　　*

ఇక సౌందర్య అనంత్ విషయం తండ్రిముందు ప్రస్తావించింది

> జరిగిన కథ – 10 సాకేత మీద మనసు పడిన రవికిరణ్ ఆమెను వశపరచుకునే ప్రయత్నంలో వికలాంగుడవుతాడు సాకేతకు టైపిస్ట్‌గా ఉద్యోగం వస్తుంది నవలా నాయకుడి లాంటి సాగర్ పరిచయమవుతాడు చంద్రిక అనిరుద్ధ్‌ల దాంపత్యం అన్యోన్యంగా సాగుతుంటుంది రవికిరణ్ పెళ్ళి చేసుకోనని ప్రకటించి వ్యాపారం చెయ్యదలచుకుంటాడు సౌందర్య అనంత్‌ల మధ్య పరిచయం ప్రేమగా మారుతుంది నిరంజనరావు టైప్ ఇన్స్టిట్యూట్ మంచి ఆదరణ పొందుతుంది

అతడిపట్ల నీ అభిప్రాయమేమిటి బేబీ?

అనంత్ మంచి వ్యక్తి అతడు నాకు నచ్చాడు

నువ్వు ప్రేమించావా అతణ్ణి?

లేదు డాడీ ఓ మంచి స్నేహితుడిగా భావించుకున్నాను అయితే అతడే బయటపడ్డాడు నిన్ను ప్రేమిస్తున్నాను అన్నాడు

అందుకు నువ్వేమన్నావ్?

ప్రేమించుకోవటాలూ పెళ్ళిచేసుకోవటాలూ నాకు నచ్చవన్నాను

అదేం? ఈరోజుల్లో సర్వసాధారణంగా జరుగుతున్నవి అవేగా?

సమాజంలో ఎక్కువగా విఫలమవుతున్నవి ప్రేమ పెళ్ళిళ్ళట ఆమధ్య ఒక పత్రికలో చదివాను నా వుద్దేశ్యంలో డాడీ స్త్రీ పురుషులమధ్య తొలిచూపులోనే కలిగే ఆకర్షణ ప్రేమ అనిపించుకోదు ఓవిధమైన కోరికగానే దాన్ని నిర్వచించుకోవాలి అలా కాకుండా తొలిదశలో కలుసుకున్న యువతీయువకులు కేవలం స్నేహితులుగానే మసులుకోవాలి ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకోవాలి ఒకరి అలవాట్లను ఒకరు గుర్తించాలి తర్వాత యిద్దరూ ఆలోచించుకొని తామిద్దరి మధ్య ఏర్పడబోయే జీవితబంధం వల్ల వ్యక్తిత్వాలు ఏమాత్రం దెబ్బతినవు అన్న అభిప్రాయం కలిగాక ఒకరంటే ఒకరు యిష్టతను పెంచుకోవాలి అప్పుడు పెద్దలు అనుమతిస్తే పెళ్ళిచేసుకోవాలి

భలేగావుంది బేబీ నువ్వుచెప్పేది నవ్వాడు శేషాద్రిగారు మొదట తర్వాత నీలా అందరు యువతీయువకులు యింత విపులంగా ఆలోచిస్తే యింకా కావలసిందేమిటమ్మా? అన్నాడు

అందరిమాట ఏమో డాడీ నేను ఈ పద్ధతిని ఎన్నుకున్నాను ఆచరిస్తున్నాను

భేష్ బేబీ అన్న శేషాద్రిగారి కళ్ళు ఒక్కసారిగా సజలమయ్యాయి

మీ అన్నయ్య మా మాటను వినకుండా పోయాడు ఈ జీవితానికి పెళ్ళివద్దు అంటున్నాడు ఇక నువ్వూ ముక్కు మొహం ఎరుగని ఏ అనామకుణ్ణో ప్రేమించి– నేను ఇతణ్ణి పెళ్ళిచేసుకుంటాను అని పట్టుబడితే అప్పుడు మా మనస్థితి ఎలావుండేది? అన్నీ వున్నా ఈ జీవితం బయంకర నరకంగా కనిపించేది కానీ మంచి మనసుకలదానివి కాబట్టి ఆ దుర్భరస్థితి మాకు రానీయకుండా చేశావ్ నీవల్లయినా మాకు కొంత మనశ్శాంతి కలుగుతోంది నీవు ఎలా చెయ్యమంటే అలా చేస్తాను బేబీ అన్నాడు కళ్ళు తుడుచుకొంటూ

ఇదంతా నేను ఏదో మెహర్బానీ కోసం చేయటంలేదు డాడీ! మీ కూతురిగా నా బాధ్యత నేను నిర్వర్తిస్తున్నాను ఏ బిడ్డకైనా తన తల్లి

దం(డులను మించిన (శేయోబిలాషులు ఈ లోకంలో వుండరు ఈ సత్యాన్ని నేను గర్తించగలిగాను కాబట్టే నా వివాహ- బవిష్యత్తు బాద్యత మీకు వప్పగించాను అంది సౌందర్య నిండుమనసుతో

త్వరలో మంచి రోజు చూసుకొని అనంత్ వాళ్ల వూరు వెళ్లి పరిస్థితులన్నీ తెలుసుకొని- అతడు నీకు తగుతాడు అని అనిపిస్తే మిగతా విషయాలు మాట్లాడుదాం అందుకుబిన్నంగా మాకు ఎలాంటి అబి(పాయం కలిగినా నువ్వతణ్ణి వదులుకోవాల్సి వస్తుంది ఎందుకంటే మా కన్న బిడ్డవైన నీ సుఖ జీవనమే మాకు ముఖ్యం - అని తన తుదిమాట చెప్పాడు శేషా(ద్రిగారు

ఒకె డాడీ మీ నిర్ణయం ఎలావున్నా దాన్ని నేను ఆమోదిస్తాను తం(డికి దీటుగా తన మాటా చెప్పేసింది సౌందర్య

యమునాదేవి కూతురి నిర్ణయాన్ని ఎంతగానో కొనియాడింది

ఈనాటి యువతీ యువకులు- ఇక నిన్ను ఆదర్శంగా తీసుకుంటారు బేబీ అంది ఆవిద

అది జరిగే పనికాదులే మమ్మీ ఏదో నాకు పరిస్థితులు అనుకూలించినయ్ మంచి తల్లిదం(డులు మీరు నేను చెప్పినదానికి వెంటనే తలలు వూపేశారు మిగతా అందరికీ పరిస్థితులు అనుకూలించవద్దూ?? తమ నిర్ణయాన్ని వివరించగల ధైర్యం ఎన్నలకు దాన్ని ఆమోదించగల స్థైర్యం అందరు పెద్దలకు వుండదు మమ్మీ" అంత సుళువుగా ఈ సమాజంలో మార్పు వస్తుందని నేను అనుకోవటంలేదు అంది సౌందర్య కాలజ్ఞానిలా

★ ★ ★ ★ ★

సాకేత ఒక నిర్ణయానికొచ్చినట్లు సీట్లోంచి లేచి (పొప్రైటర్ రూమ్‌లోకి వెళ్లింది

అప్పుడు విరల్‌రావు లేదు విజయకుమారి ఒకర్తే వుంది

ఏమిటమ్మా సాకేతా ఇలా వచ్చావ్?? నేను ఎలవలేదుకదా?? మామూలుగానే అడిగింది ఆవిడ

సాకేత తాను చెప్పాలనుకున్న విషయాన్ని తెగేసి చెప్పలేకపోతోంది

ఎందుకంటే విజయకుమారి ఎంతో ఆప్యాయంగా చూస్తుంది సాకేతను అందువల్ల ఆవిడంటే (ప్రత్యేకమైన గౌరవం సాకేతకు

ఏమిటి సాకేతా ఎందుకు బిడియం? ఏం చెప్పదలచుకున్నావో చెప్పు?

ఆవిడ అంత అవకాశం యిచ్చినా పెదవి విప్పలేక పోతోంది సాకేత

ఏమైనా డబ్బు అవసరపడిందా?? క్యాషియర్‌ను అడిగి తీసుకో

అది కాదండీ నేనిక్కడి వుద్యోగం వదులుకోవాలనుకుంటున్నాను

ఏం?? ఓ మీ నాన్నగారు టైపు ఇనిస్టిట్యూట్ పెట్టారని చెప్పావుగదూ? ఆయనకు సహాయపడాలనుకుంటున్నావా??

లేదండీ సాగర్‌గారి ఆఫీసులో స్టెనో మానేసిందట

సాగర్ అలా చెప్పాడా నీకు?? ఓ కె నీ ఎక్కౌంట్ ఫైనలైజ్ చేసుకొని వెళ్ళు



ప్రతిస్పందన

అంది విజయకుమారి అసహనంగా

అలాగే మేడమ్!"– వెంటనే బయటికి వచ్చేసింది సాకేత

*　*　*　*　*　*　*

లోగడ 'హలో' అన్న ముఖపరిచయం టెలిఫోన్‌లో 'హలో' అని మాట్లాడుకొనేదాకా వచ్చింది సాగర్, సాకేతల మధ్య వాళ్ళు అంత వరకు రావటానికి రెండు నెలలు పట్టింది

తర్వాత ఓ రోజు 'నవనిశ్చల ట్రేడింగ్ కంపెనీ'లో వుద్యోగం మానేసివచ్చి తమ కంపెనీలో చేరమని సలహా యిచ్చాడు సాగర్ జీతం కూడా ఎక్కువే యిస్తానన్నాడు అందుకు సాకేత కొంత వ్యవధి అడిగింది సరేనన్నాడు సాగర్

ఎందుకంటే విఠల్‌రావు, విజయకుమారి తననెంతో అభిమానంగా చూసుకుంటున్నారు యజమానులు యిచ్చే విలువనుబట్టి మిగతా స్టాఫ్ అంతా ఎంతో గౌరవిస్తారు సాకేతను ఇటువంటి పరిస్థితుల్లో తను ఈ కంపెనీ వదిలిపెట్టడం శ్రేయోదాయకం అవునో కాదో? ఒక్కసారిగావెళ్ళి వుద్యోగం మానేస్తున్నాను అని చెబితే విఠల్‌రావు; విజయకుమారి ఏమనుకుంటారు??– ఇలాంటి తటపటాయింపులతో నే రోజులు గడిచిపోతున్నాయి

ఈలోగా సాగర్ తండ్రి అఖిలేశ్వరరావు తీవ్రంగా జబ్బుపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆయన్ని మద్రాసు తీసుకు వెళ్ళాడు సాగర్. గుండెకు సంబంధించి ఆపరేషన్ జరిగి తిరిగి కోలుకొని రావటానికి అయిదు మాసాలు పట్టింది అఖిలేశ్వరరావుకు కంపెనీ వ్యవహారాలన్నీ మేనేజర్‌కు వప్పగించి సాగర్ తండ్రితో పాటు మద్రాసులో నే వుండిపోయాడు అప్పుడప్పుడు మాత్రం ఫ్లయిట్ మీద వచ్చి అన్ని వ్యవహారాలు చూసుకొని తిరిగి ఫ్లయిట్‌లో నే వెళ్ళిపోతుండే వాడు

కులాసా చిక్కిన తండ్రితో తిరిగివచ్చి ఆఫీసు వ్యవహారాలు యథాప్రకారంగా చూసుకోవటం మొదలుపెట్టాక ఓ రోజు తిరిగి సాకేతకు ఫోన్‌చేశాడు సాగర్

"ముసుగులో గుద్దులాట దేనికి?? నీ అభిప్రాయం చెప్పెయ్ స్టెనో లేక పోవటంతో నాకు చాలా అసౌకర్యంగా వుంది నువ్వుకాదంటే నేను మరొకర్ని ఏర్పాటు చేసుకుంటాను"– అంటూ నిన్న తుది హెచ్చరిక కూడా చేశాడు

దాంతో వేడి పుట్టింది సాకేతలో

సాగర్ తన వూహలకు రూపకల్పన అన్ని విధాలా అతడు తనకు యిష్టుడైయ్యాడు పైగా తనంటే ప్రత్యేకాభిమానం కనబరుస్తున్నాడు తన అదృష్టం బావుండి భవిష్యత్తులో 'నిన్ను నా అర్థాంగిగా స్వీకరించాలనుకుంటున్నాను' అని అతడన్నా ఆశ్చర్యంలేదు

ఏమైనా సాగర్ ప్రమోటర్స్ కంపెనీలో వుద్యోగం సంపాదించుకోవటం అత్యవసరం

అలా నిర్ణయానికి వచ్చాక విజయకుమారి దగ్గరికి వెళ్ళి మాట్లాడటం, నవనిశ్చల్ కంపెనీలో వుద్యోగానికి గుడ్‌బై చెప్పడం జరిగింది– ఇంటికి వచ్చాక,

"ఇప్పుడు నేను పని చేస్తున్న కంపెనీలో వుద్యోగం మానేశాను 'సాగర్ ప్రమోటర్స్'లో చేరుతున్నాను" అని తండ్రికి చెప్పింది

'వేరే ఎక్కడో వుద్యోగం ఎందుకమ్మా?? మన ఇనిస్టిట్యూట్‌లో నే కూర్చోరాదూ??" అన్నాడు నిరంజనరావు

"లేదులే నాన్నా.. . కొంత కాలం చేయను. . ఇప్పుడు 'సాగర్ ప్రమోటర్స్'లో ఎంత జీతమిస్తారో తెలుసా?? పదిహేను వందలు!"– ఘనంగా చెప్పింది.

"నీ యిష్టమమ్మా–" నెలకు పదిహేను వందలు జీతం అనగానే సాకేతను మరి అభ్యంతర పెట్టలేదు నిరంజనరావు

*　*　*　*　*　*

సౌందర్య మాట ప్రకారం శేషాద్రిగారు భార్యతో కలిసి అనంత్ వాళ్ళ వూరు వెళ్ళివచ్చారు

ఇద్దరు ఆడపిల్లల తర్వాతవాడు అనంత్. పెళ్ళిళ్ళు అయి కాపురాలకు వెళ్ళారు ఆడపిల్లలు. ఆస్తిపాస్తులు కూడా బాగున్నాయ్ అతడి

తల్లిదండ్రులు కూడా మర్యాదస్తులు

ఇంటికి వచ్చి "నీ సెలక్షన్ సుపర్బ్ బేబీ!" అన్నారు శేషాద్రిగారు తర్వాత 'త్వరలో నే వాళ్ళు పెళ్ళి ముహూర్తం లాంటి విషయాలు మాట్లాడుకోవటానికి వస్తామన్నారు " అని చెప్పింది యమునాదేవి

★ ★ ★ ★ ★ ★ ★

తాను పబ్లిషింగ్ హౌస్ పెట్టడానికి ఏర్పాట్లు పూర్తి చేసుకున్నాడు రవికిరణ్ మొదటగా అనిరుద్ధ్వి మూడు పుస్తకాలు, మరో యిద్దరు రచయితల దగ్గిర నుంచి ఒక్కో పుస్తకం చొప్పున తీసుకున్నాడు

అంతా వెనక నిలబడి అనిరుద్ధే నడిపిస్తున్నాడు

రవికిరణ్ తండ్రిని పెట్టుబడికి డబ్బు అడిగినప్పుడు శేషాద్రిగారు అనిరుద్ధ్‌ను పిలిపించారు అతడు ఫరవాలేదని ధైర్యం చెప్పాకే శేషాద్రిగారు రవికిరణ్‌కు డబ్బు యిచ్చారు

పుస్తకాలు ప్రింటింగ్‌కు యిచ్చారు శ్రీ బాలి చేత ముఖ చిత్రాలు గీయించి కవర్లు ప్రింటింగ్‌కు కూడా ఆర్డరిచ్చారు

తమ సంస్థకు 'చైతన్య సాహితీ బుక్ హౌస్' అని పేరు పెట్టారు.... ఫలానా నెల ఫలానా తారీఖు మా పుస్తకాలు విడుదల అవుతయ్యి అని ప్రత్యేక తరహా 'బ్లాక్' తయారు చేయించి కొన్ని పత్రికల్లో ఎడ్వర్టైజ్‌మెంట్ ఇవ్వటం కూడా జరిగిపోయింది మొత్తానికి అన్ని పనులూ సజావుగానే జరిగిపోతున్నాయ్

★ ★ ★ ★ ★ ★

'సాకేతా, ఫాలో మి అన్నాడు సాగర్ ఆ సాయంత్రం నాలుగు గంటలవేళ

మిషన్ మీద సెట్ చేసి వున్న కాగితాలను తీసివేసి బయలుదేరింది సాకేత

ఎక్కడికి? ఎందుకు? అని అడగలేదు

సాగరంటే సాకేతకు అపారమైన నమ్మకం, అభిమానం!

తను 'సాగర్ ప్రమోటర్స్'లో చేరి దాదాపు రెండు మాసాలైంది

ఈ రెండు మాసాలలో తా మిద్దరూ గంటలతరబడీ ఆఫీసులో కూర్చుని మాట్లాడుకున్నారు కానీ, అతడిమాటల్లో ఎలాంటి అసభ్యత కనిపించలేదు పైగా ఆ మాటల్లో తీయదనం ఎన్ని యుగాలైనా సాగర్‌తో మాట్లాడుతూ కూర్చోవాలనిపిస్తుంది సాకేతకు

ఇప్పుడు సాగర్ తనని అర్ధాంతరంగా బయలుదేరమన్నాడంటే ఎందుకై యుంటుంది? కారులో కూర్చున్నతరువాత ప్రశ్నించుకొంది.

సాగర్ డ్రైవింగ్‌చేస్తున్నాడు. అతని ప్రక్కనే కూర్చుంది సాకేత

అతడంటే తను యిష్టపడుతున్నట్లే అతడూ తనని అలాగే యిష్టపడుతున్నట్లు కనిపిస్తున్నాడు.

ఒకవేళ ఇప్పుడు అతడు తనని నేరుగా వాళ్ళ నాన్నగారి దగ్గిరికి తీసుకు వెళ్తాడేమో?

"ఈమెను నేను ప్రేమిస్తున్నాను. పెళ్ళాడతాను" అని సాగర్ అంటే అందుకు వాళ్ళ నాన్నగారు ఏం బదులు చెబుతారో? "నీ యిష్టం బాబూ.....నీకు ఎలా తోస్తే అలాకానీ" అంటూ ఆయన అంగీకారం తెలిపితే?

అంతకుమించి అదృష్టం ఏముంటుంది?

తను మిసెస్ సాగర్ అవుతుంది!

గొప్ప ఆస్తిపాస్తులు, సంఘంలో గౌరవం– అన్నింటినీ మించి కోరుకున్న భర్తతో స్వర్గ సౌఖ్యాలు! ఓహ్ . జీవితం అంటే తనదే అప్పుడు!

తనొక్కర్తే కాదు తన మిగతా కుటుంబ సభ్యులూ అదృష్టవంతులైనట్లే! తీయని వూహల పల్లకీలో తేలిపోతోంది సాకేత

కారును డ్రైవ్ చేస్తున్న సాగర్ ఒక్కమాటైనా మాట్లాడటంలేదు సాకేతతో ఓ అధునాతన భవంతి–గేటుముందు కారు ఆపి హారన్ మోగించాడు సాగర్

లోపలనుంచీ ఓ నడివయస్కుడు–అతడు పనివాడిలావున్నాడు వచ్చి గేటుతీశాడు

కారు ముందుకు పోనిచ్చి ప్రక్కగా ఆపాడు

వాచ్‌మెన్ గేటు తలుపులువేసి తిరిగివచ్చాడు.

దిగు సాకేతా" అన్నాడు సాగర్.

దిగింది సాకేత

చాలా బావుంది భవంతి. ఇదేనేమో సాగర్ వుండే యిల్లు? వాళ్ళ నాన్నగారు లోపల వున్నారేమో?

'ఏరా హనుమంతూ ఏమిటి విశేషాలు?" అడిగాడు సాగర్

"ఏముంటయ్ సార్" అని సాగర్‌తో అన్నా అతడి చూపులన్నీ సాకేతమీదే వున్నాయ్

"పద సాకేతా లోపలికి వెళ్దాం అన్నాడు సాగర్ మామూలుగానే

"ఇది మీరు వుండే యిల్లా?" నడుస్తూ అడిగింది సాకేత


"కాదు ఇది మా గెస్ట్‌హవుస్ '

ఠక్కున ఆగిపోయింది సాకేత

"మాకు అనేకమైన కంపెనీలతో డీలింగ్స్ వుంటాయి 'వచ్చేపోయే అతిథులకు సౌకర్యంగా వుండటంకోసం దీన్ని మా నాన్నగారు కట్టించారు ఆయన అతిథుల కోసమని దీన్ని కట్టిస్తే నేను నా ఆత్మీయులకోసం వుపయోగించుకుంటున్నాను నువ్వు నా ఆత్మీయురాలివి కనుక నిన్నిక్కడికి తీసుకువచ్చాను మనం ఎంతసేపు ఎలా మాట్లాడుకున్నా అభ్యంతరం వుండదు ఇక్కడ" అన్నాడు

సాగర్‌మీది విశ్వాసంతో అతణ్ణి అనుసరించి లోపలికి వెళ్ళింది సాకేత

లోపల అంతా సినిమా సెట్టింగ్‌లా చాలా అందంగావుంది ఎక్కడికక్కడ టీపాయిలు, పూలకుండీలు, గోడలకు ఆయిల్‌పెయింటింగ్స్–ఏదో దివ్యలోకం అనిపించేట్లుంది వాచ్‌మెన్‌ని పక్కకు పిలిచి ఏమోమాట్లాడి అతణ్ణి పంపించివేశాడు సాగర్ తర్వాత ఓ విశాలమైన గదిలోకి తీసుకువెళ్ళాడు సోఫాలు, డబుల్ కాట్‌లు కూడా వున్నయ్ అక్కడ రేడియో, టీ. వి. కూడా



ఏర్పాటుచేశారు. మరో ప్రక్క ఫ్రిజ్‌వుంది

"కూర్చో సాకేతా" అని డైరెక్ట్‌గా ఫ్రిజ్ దగ్గరికి వెళ్ళి రెండు కూల్‌డ్రింక్స్ బాటిల్స్ తెచ్చి టీపాయ్‌మీద పెట్టాడు

ఎన్నడూ ఎరుగని ఆ ఏర్పాట్లూ అవీ చూస్తుంటే ఎంతో ఆశ్చర్యమనిపిస్తోంది సాకేతకు.

"వి. సి ఆర్. ఆన్ చేయనా, పిక్చర్ చూద్దుగాని!" అంటూ వెళ్ళి ప్రక్కనే టేబిల్‌మీద వున్న ఓ వీడియో కాసెట్ తీసి సెట్‌చేసి వి సి ఆర్ ను ఆన్‌చేశాడు

అదేదో పాత హిందీ సినిమా.

ఓపెనర్‌తో కూల్‌డ్రింక్స్ సీసాల కార్కులు తీసేసి తనొకటి తీసుకొని సాకేతకు ఒకటి యిచ్చాడు.

సోఫాలో కూర్చుని కూల్‌డ్రింక్స్ సిప్ చేస్తూ యిద్దరూ కాసేపు ఆ సినిమా చూశారు

తర్వాత సాగర్ ఆ సినిమా బోర్‌కొడుతున్నట్లు అనిపించి "ఇది బాగలేదు. మరో కాసెట్ వేస్తాను" అనివెళ్ళి మరో కాసెట్‌ను సెట్‌చేసి వచ్చాడు

అదేదో ఇంగ్లీషు సినిమా. కొద్దిసేపు చూసిన సాకేత ఒక్కసారిగా కళ్ళకు చేతులు అడ్డంపెట్టుకొని "సాగర్‌గారూ! దయచేసి ఆ కాసెట్ తీసివేయండి' అరిచినట్లే మాట్లాడింది. పరువుగల ఆడవాళ్ళు చూడలేని, జుగుప్సాకరమైన దృశ్యాలు కనిపిస్తున్నయ్ మరి

ప్రతిస్పందన

"అదేంమాట సాకేతా. చూడు. అంత బావుంటే కాసెట్ తీసివేయ మంటావేం?" అంటూ సాకేత నడుం చుట్టూ చెయ్యివేశాడు సాగర్.

"ఛీ. నన్ను వదలండి" అని అతడి చేతిని విదిల్చికొట్టి గదిలోంచి బయటికి పరుగుతీసింది.

కథ అడ్డం తిరిగిందని భావించుకున్న సాగర్ వీడియో ఆఫ్‌చేసి సాకేతను అనుసరించాడు.

"ఏమిటి సాకేతా! నీ మనస్తత్వం నాకేం అంతుబట్టటంలేదు?" అడిగాడు.

"నా మనస్తత్వం కాదండీ........ముందు మీ నిజ తత్వమేమిటో చెప్పాలి" అంది సాకేత గంభీరంగా.

"నీవంటే నేను ఎంతో యిష్టపడుతున్నాను. ఇది నిజం!"

"నేనూ మిమ్మల్ని యిష్టపడటంతో పాటు ఆరాధిస్తున్నాను కూడా!"

"మరింకెందుకు సందేహం? కమాన్ సాకేతా. వచ్చిన అవకాశాన్ని వుపయోగించుకొని ఎంజాయ్ చేసినప్పుడే జీవితానికి పరమార్థం దొరుకుతుంది."

"మీరు నన్ను ఎలా అర్థంచేసుకుంటున్నారు?"

"ఓ అందమైన ఆడపిల్లగా...... ."

"తప్పితే......మీరు.......నన్ను......ప్రేమించటంలేదా?"

"ప్రేమా?" పెద్దగా నవ్వాడు సాగర్. "నేను నాకు నచ్చిన ప్రతి ఆడపిల్లనూ ప్రేమిస్తాను.......అయితే ఎవర్నీ పెళ్ళిచేసుకోను........అలా జరగాలంటే ఇప్పటికి నేను ఎంతో మంది అర్థాంగులకు భర్తను అయివుండేవాణ్ని."

ఎవరో గట్టిగా చెంపదెబ్బకొట్టినట్టు త్రుళ్ళిపడింది సాకేత.

"వాళ్ళందరిలో నూ నేనూ ఒకర్తెను అంటారు."

"నువ్వు ఎలా భావించుకున్నా ఫర్వాలేదులేగాని.... ..అనవసరంగా బెట్టుచేయకు......నీకు ఎంత డబ్బుకావాలో చెప్పు. ఇంతకుముందు అందరికీ వేలల్లో యిచ్చాను. ఇప్పుడు నీకు లక్ష యిస్తాను. ఇదే నేను నీపట్ల చూపగలిగే ప్రత్యేకమైన అభిమానం."

"నన్ను డబ్బుతో కొనాలని చూస్తున్నారా?"

"నిస్సందేహంగా! నాకు కావలసినంత డబ్బుంది. నిన్నొక్కదాన్నే కాదు. ఎంతమందినైనా కొనగలను. అయినా నువ్వేమిటో మహాపతివ్రతలా మాట్లాడు తున్నావేమిటి? నిజంగానే బుద్ధిమంతురాలివైయుంటే నువ్వు నావైపు కన్నెత్తి చూసేదానివేకాదు. నేను మగవాణ్ని. నాది చపలచిత్తం. అందంగా కనిపించేసరికి నీమీదికి మళ్ళింది నా దృష్టి. నువ్వు నాకు చొరవ యివ్వకుండావుంటే నేను ఈరోజు యిలాంటి సాహసానికి పూనుకునేవాణ్నా? నన్నేమిటో ఆకర్షించాలని ప్రాకులాడావ్. ప్రేమ, దోమ అంటూ భ్రమలుకల్పించి నన్ను పెళ్ళిచేసుకొని ఆకాశానికి ఎదిగిపోవా లనుకున్నావ్. నేను కోటీశ్వరుణ్ని! నీ సంపాదన, మీ నాన్న సంపాదన–మీ యిద్దరు నెలరోజులు కష్టపడి సంపాదించింది ఒక్క రోజు నా కారు పెట్రోలుకు సరిపోదు. అలాంటి నేను నిన్ను పెళ్ళిచేసుకుని మీ గర్భదరిద్రపు యింటికి అల్లుణ్ని కావటం! ఎవరైనా వింటే నవ్విపోతారు. ఈవేళ ఒక్కరోజు నన్ను సంతోషపెడితే నువ్వు, మీ యింటిల్లిపాది హాయిగా బ్రతకటానికి అవసరమైనంత డబ్బు యిస్తాను. కమాన్ సాకేతా! నన్ను నిరుత్సాహపరిచి అవకాశాన్ని చెడగొట్టుకోకు."


సాగర్ ధన అహంకారపూరితమైన మాటలు వింటుంటే సాకేత తల తిరిగిపోతోంది.

ఇంతకాలం తను వూహించుకున్నదేమిటి? ఇప్పుడు జరుగుతున్నదేమిటి?

డబ్బుతో పాటు కొందరికి మంచి మనసువుంటుందనీ, సాగర్ లాంటి వ్యక్తులు అంతస్తులను ఖాతరుచేయరనీ, జీవితాలలో ఆదర్శవాదులుగా తమవంతు కర్తవ్యాన్ని నెరవేరుస్తారని పిచ్చిభ్రమలలో పడి కొట్టుకులాడింది. తను ఎంతగానో అభిమానించే రచయిత్రి రంజితాదేవి చాలా నవలల్లో అలా వ్రాసిందికూడా.

కానీ అదంతా అబద్ధం. డబ్బు, అందుకు సంబంధించిన అంతస్తులు

జంతుబలి ధర్మపథం



భక్తులు తమ తమ కోరికలు సఫలం చెయ్యాలని తమ తమ ఇష్టదేవతలకు మొక్కులు మొక్కుకుంటూ ఉండడం సంప్రదాయం. వారి కోరికలు తీరడం కూడా జరుగు తున్నది. తెలుగు నాట తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామికి మొక్కుబడులు అత్యధికంగా చెల్లించడం అందరూ ఎరిగినదే! ఈ మొక్కుబడులు అనేక రకాలుగా ఉన్నాయి. కొందరు ధన రూపంగానూ, కొందరు ఆభరణ రూపంగానూ, కొందరు వస్తు రూపం గానూ, కొందరు శ్రమదాన రూపంగానూ, కార్య రూపంగానూ, కొందరు జంతు బలి రూపంగానూ మొక్కుబడులను తీర్చు కుంటారు.

తిరుపతి దేవునికి హుండీలో ధనం, ఆభరణాలు వెయ్యడం, స్వామి కల్యాణం జరిపించడం, కాలినడకను ఏడు కొండలూ ఎక్కడం, గుడిలో తడి బట్టలతో పొర్లుతూ ప్రదక్షిణ చెయ్యడం మనం చూస్తూనే ఉన్నాం. కొందరు శ్రీమంతులు గుళ్ళూ, గోపురాలూ కట్టించి, తమ మొక్కుబడులు తీర్చు కుంటారు. కోళ్ళూ, గొర్రెలు, మేకలు, ఎనుపోతులు మున్నగు వానిని క్షుద్ర దేవతలకూ, కాళికి మాత్రం జంతుబలి ఇవ్వడం జరుగు తున్నది. మొక్కుబడిగా జంతువులను బలి ఇవ్వడం సముచిత మైనదిగా తోచదు.

తమకు మొక్కుబడులు చెల్లించాలని ఏ దేవతా భక్తులను కోరదు. తమ కోరికలు నెరవేరడం కోసం భక్తులు తామే మొక్కుబడులను నిర్ణయించుకుని, తమ యిష్ట దేవతలకు వాటిని చెల్లిస్తారు. నేత్ర రోగం ఉన్నవారు, రోగం కుదిరితే వెండికన్ను, భమిడికన్ను సమర్పిస్తామని, అవిటివారు, కాలు సరిఅయితే వెండి మున్నగు వానితో కాలు చేయించి యిస్తామనీ మొక్కుకోవడం తరచు కానవస్తుంది.

ఆ విధంగానే తనకు మిక్కిలి యిష్టమైన పిండి వంటలు ఆయా దేవతలకు నివేదన చేస్తారు. శాకాహారులు ఇట్టి నైవేద్యం సమర్పిస్తే, మాంసాహారులు మేలైన మాంసాలనూ, మద్యపానం చేసేవారు మద్యాన్నీ సమర్పిస్తారు. ఈ విధంగా మాంసాహారుల మూలంగానే కొందరు దేవతలకు జంతు బలి ఇవ్వడం ఆచారంలోకి వచ్చింది.

భగవంతుడు దయామయుడు. ఆయన అంశాన్ని అవతరించిన దేవతలు– స్త్రీ, పురుష భేదం లేకుండా, దయాస్వరూపాలనే మనం గ్రహించాలి. ప్రాణి రక్షణ ఆ దేవతల సంకల్పం. ప్రాణులను చంపాలని ఏ దేవతా కోరదు. భక్తులు సర్వ ప్రాణుల యెడల దయ చూపవలసి యున్నది. జీవహింసకు చాలా దూరంగా ఉండడం వారి ధర్మం. ఏవో మూఢ విశ్వాసాలకు లోనయి మొక్కుబడుల పేర జంతు బలులను ఇవ్వడం మిక్కిలి అనుచితం. ఇతర ప్రాణులను తమ వలెనే భావించి నట్లయితే జంతు బలికి ఎంత మాత్రం సిద్ధపడరు.

ఒకప్పుడు నరబలి కూడా ఉండేది. దానిని ప్రభుత్వం నిషేధించింది. ఆ విధంగానే జంతుబలిని కూడా నిషేధిస్తూ శాసనం ఏర్పడడం అవసరం.

– బులుసు వేంకట రమణయ్య

ఎన్నో అంతరాలు పెంచుతయ్ మనుషుల మధ్య ఉన్నవాడు వున్నవాడే. లేనివాడు లేనివాడే. ఆ దూరం అంతే డబ్బు కళ్ళకు పొరలు కమ్మిస్తుంది ఆ పొరలు వున్నవాళ్ళకు అంతా డబ్బుమయంగానే కనిపిస్తుంది. పేదవాణ్ణి అసలే చూడలేరు. చూసినా కనికరించే ఔదార్యం వాళ్ళలో వుండదు

ఒకసారి సౌందర్య అంది "మనిషి నేలవిడిచి సాము చెయ్యాలని చూడటం అవివేకం" అని నిజమే అర్హతలేకుండా ఆలోచించి వున్నత శిఖరాలను అధిరోహించాలనుకోవడం పరమ మూర్ఖత్వమే.

తను వట్టి మూర్ఖురాలు. బుద్ధివచ్చింది. "ఇప్పుడు ఈ పద్మవ్యూహం లాంటి ఇంట్లోంచి తప్పించుకోవటం ఎట్లా?" అనుకొని విలవిలలాడిపోతోంది

'నీవు భయపడవలసినపనిలేదు రా సాకేతా" అంటూ వచ్చి తిరిగి సాకేత మీద చేయివేయబోయాడు

కానీ వెనక్కు తగ్గింది.

'సాగర్‌గారూ! మీకు చేతులెత్తి నమస్కారం చేస్తాను. నాజోలికి రాకండి నాదారిన నన్ను వెళ్ళనీయండి. నేనే మిమ్మల్ని పొరపాటుగా అర్థంచేసుకున్నాను. క్షమించి వదిలేయండి" అంటూ ప్రాధేయపడింది

"నో నో. ఇంతదూరం వచ్చాక నిన్ను వదులుకోలేను కావాలంటే మరికొంత డబ్బిస్తాను లక్ష కాకపోతే రెండు లక్షలు ముందే ఇమ్మన్నా డబ్బు యిచ్చేస్తాను కానీ నువ్వు కావాలి ఈరోజంతా నాతోపాటు సంతోషంగా గడపాలి "

సాగర్ మీదిమీదికి వస్తుంటే వెనక్కి వెనక్కి తగ్గుతోంది చివరికి–

"మీరు నన్ను ఏమైనాచేస్తే ఆత్మహత్య చేసుకుంటాను జరిగింది అంతా ఉత్తరం వ్రాసిపెట్టి మరీ ఛస్తాను. ఇంతకాలం సంఘంలో గౌరవంగా బ్రతుకుతున్న మీ పరిస్థితి తర్వాత ఏమైపోతుందో ఆలోచించుకోండి" అంటూ బాంబు పేల్చినట్టు మాట్లాడింది

ఆగిపోయాడు సాగర్.

ఈ గెస్ట్‌హవుస్‌కు వచ్చిన ప్రతి ఆడదీ యిచ్చినంత డబ్బు తీసుకొని తనను సంతోషపరిచి తానూ సంతోషంగా వెళ్ళిపోతూండేది. మరి ఇంతకాలానికి ఈ మొండి కేసు దొరికిందేమిటి? ఇది అన్నంత పనీచేసేలానే కనపడుతోంది. ఇప్పుడు తొందరపడితే తర్వాత తన పరిస్థితిఏమిటి?

ఆలోచించుకొంటూ గదిలోకి వెళ్ళి ఫ్రిజ్‌లోంచి సోడాలు, విస్కీ బాటిల్ తీశాడు. గది తలుపులు మూసుకొని త్రాగటం ప్రారంభించాడు సాగర్.

(ఇంకా వుంది)

సారనాథ్

కాశీనగరి వెళ్ళిన ప్రతియాత్రికుడు సారనాథ్ తప్పక దర్శిస్తాడు ఐతిహాసికంగ, ధార్మికంగ, సాంస్కృతికంగ దీనికి చాల ప్రాముఖ్యమున్నది వారణాసికి ఇది ఉత్తరంగా 8 కి మీ దూరంలో ఉన్నది

సంక్షిప్త చరిత్ర


సిద్ధార్థుడు, తథాగతుడయిన పిదప మొదటగా ధర్మబోధ చేసినది సారనాథ్‌లో నే తనతోపాటు తపస్సు ప్రారంభించిన ఐదుమందికి ఇక్కడ జ్ఞానబోధ చేసి వారిని బౌద్ధ భిక్షువులుగ మార్చాడు బుద్ధభగవానుడు ఇక్కడ 500 మంది భిక్షువులు నిర్వాణం పొందారు కనుక 'ఋషి పట్నము' అని, హరిణములు నిర్భయంగ సంచరించు చుండుట వలన 'మృగదయా' అని, మొదటగా ధర్మబోధ జరిగిన స్థలి కనుక 'ధర్మచక్ర', 'సద్ధర్మచక్ర', 'ప్రవర్తన విహార' అని, సారంగముల ఆరాధ్య దైవము ఇక్కడ కొంతకాలం నివసించి నందున 'సారంగనాథ' అని ఈ ప్రదేశమునకు పేర్లు

తర్వాత కుషానులు, గుప్తుల కాలంలో ఈ క్షేత్రము బాగా వర్ధిల్లింది హూణుల దండయాత్రలలో కొంత వరకు కుంటు పడిన బౌద్ధ సంస్కృతి తిరిగి హర్షుని కాలంలో జీవం పోసుకుంది ఆ సమయంలో ఈ సంఘారామంలో 1500 మంది బౌద్ధ భిక్షువులున్నట్లు చైనా యాత్రికుడయిన హ్యూయన్ సంగ్ రచనల వలన తెలుస్తున్నది ఆ తర్వాత 'పాల' రాజుల కాలంలో కూడ సారనాథ్ వైశిష్ట్యాన్ని సంతరించుకొని ఉండేది కాని క్రీ శ 1017లో మహమ్మద్ గజినీ దండయాత్రల ఫలితంగ చాల వరకు ధ్వంస మయినది కుతుబుద్దీన్ ఐబక్ సారనాథ్‌ను నేల మట్టం చేశాడు క్రీ శ 12వ శతాబ్దంలో కనౌజ్ రాణి అయిన కుమారాదేవి బౌద్ధం స్వీకరించి సారనాథ్‌ను పునరుద్ధరించింది కాని 'కాలో హిదురతి క్రమః' (కాలానికి తిరుగు లేదు)

13 49 మీ వ్యాసముతో నిర్మించబడి బోర్లించిన అర్ధగోళా కారములో ఉంటుంది దీని నిర్మాణము నకు 49 5 x 36 8 x 6 4 సెం మీ , 41 9 x 31 7 x 8 8 సెం మీ , 38 1 x 26 2 x 7 సెం మీ కొలతలు గల యిటుకలు ఉపయోగించారు పైభాగం నుండి 8 25 మీ లోతున గుండ్రని పెద్ద రాతి పెట్టిలో ఆకుపచ్చని చలువరాతి పెట్టె ఉంది అందులో బుద్ధుని అవశేషాలు లభ్యమయినాయి అశోక చక్రవర్తి దీనిని నిర్మించాడు క్రీ శ 5వ శతాబ్దంలో 4 88 మీ వెడల్పున 1 35 ఎత్తున గోడను నిర్మించి, నాలుగు దిక్కులలో ద్వారములు నిర్మించారు 7వ శతాబ్దములో చుట్టూరా ప్రదక్షిణ పథను నిర్మించబడింది 9, 10 శతాబ్దములలో మరికొంత అభివృద్ధి జరిగింది చివరకు 12వ శతాబ్దిలో కుమారదేవి తిరిగి మరమ్మతులు చేయించింది ఈ స్తూపము పైన 2 54 మీ పొడవు, 1 45 మీ వెడల్పున కొన్ని బౌద్ధశిల్ప కళాఖండాలు ఉండేవి ఇప్పుడు ఈ స్తూపము గుర్తుపట్ట లేనంతగ



ధమేక స్తూపము



మూలగంధ కుటీర్ (ప్రధాన ఆలయం)

వచ్చాయి కాలగమనంలో అక్షరలోపం సంభవించి 'సారంగనాథ' – 'సారనాథ్'గ మారిపోయింది

తథాగతుడు విశ్వమంతా దుఃఖమయ మన్నాడు దుఃఖాన్ని అధిగమించుటకు మంచి భావాలు, మంచి ఊహలు, మంచి మాట, మంచి నడవడి, సత్య జీవనము, మంచి ప్రయత్నము మంచి ఆలోచన మంచి ఉపాసన కావాలన్నాడు వీటినే అష్టాంగ మార్గము లంటారు ఒక్కొక సారి పరమ ఆస్తికత్వం మిథ్యా వాదానికి దారితీస్తే, శుష్క భౌతికవాదం దుఃఖ హేతువవుతుందని భావించిన తథాగతుడు సమన్వయ విధానం అవలంబించాడు కాశీ పట్టణములోని ఒక ధనికుని కుమారు డయిన 'యశుడు' తన 54 మంది అనుచరులతో సహా బుద్ధభగవానుని శిష్యుడుగా చేరాడు అంతకు మునుపే ఉన్న పంచవర్గీయ భిక్షువులతో కలిసి మొత్తం అరవైమంది భిక్షువులు నలుదిశల ధర్మ ప్రచారం కొరకు వెళ్ళారు

బుద్ధుని నిర్వాణానంతరము రెండు శతాబ్దముల తర్వాత అశోకుడు సారనాథ్‌ను పునరుద్ధరించాడు

అన్నట్లు సారనాథ్ తిరిగి మరుగున పడిపోయింది

ముఖ్యమైన కట్టడములు

సారనాథ్‌లోని ముఖ్య నిర్మాణములలో ఈ నాటికీ నిలిచి ఉన్నది ఒక్క 'ధమేక స్తూపము' మాత్రమే! దీనినే ధర్మోపదేశక స్తూపము, ధర్మేఖ స్తూపము అని కూడ అంటారు సిద్ధార్థుడు మొదటగా తన ఐదుమంది శిష్యులకు ధర్మోపదేశం చేసిన స్థలములో అశోకుడు ఈ స్తూపాన్ని నిర్మించాడు దీని వ్యాసం 28 5 మీ, భూమిపైభాగం నుండి ఎత్తు 33 53 మీ, మొత్తం పునాదితో సహా ఎత్తు 42 06 మీ ఉంటుంది భూతలము నుండి 11 2 మీ వరకు రాతి కట్టడము ఉంటుంది ఆ తర్వాత ఇటుకలతో నిర్మాణం జరిగింది దీనిపై అనేక లతలు, పక్షులు, మానవాకృతుల అపురూప శిల్పములు మల్చబడినాయి ఈ శిల్పము గుప్తుల కాలానికి చెందినదిగా పురాతత్వ వేత్తలు భావిస్తున్నారు

ధమేక స్తూపమునకు పశ్చిమముగ 105 మీ దూరంలో 'ధర్మ రజిత స్తూపము ఉన్నది ఇది


ధ్వంసమై పోయింది మట్టి దిబ్బమాత్రం మిగిలింది

దర్మరజిత స్తూపానికి ఉత్తరంగ 20 మీ దూరంలో బుద్ధభగవానుడు ధ్యానం చేసుకుంటూ నాలుగు మాసములు గడపిన ప్రదేశములో ముఖ్య మందిరము (మూలగంధ కుటీరము) ఉన్నది 18 29 మీ భుజముగల చతురస్రాకార స్థలములో 61 మీ ఎత్తున గుప్తుల కాలంలో నిర్మించబడిన దేవాలయం యిది ఈ దేవాలయంలో గుప్తుల కాలంనాటి బుద్ధుని విగ్రహం కూడ లభ్యమయినది

మూల గంధ కుటీరమును ఆనుకొని పశ్చిమంగ 15 25 మీ ఎత్తుగల అశోక స్తంభము ఉండేది క్రింది భాగం వ్యాసం 71 1 సెం మీ పైభాగం 55 9 సెం మీ ఉంటుంది ఇది భూమిపై 20 3x15 2x45 2 సెం మీ కొలతలుగల రాతిపై నిటారుగ నిలబడి ఉండేది దీనిపై అశోకుని, కుషానుల, గుప్తుల కాలం నాటి శాసనము లున్నవి స్తంభము చివర బోర్లించిన కమలము, దానిపై గుండ్రని రాతిఫలకము ఉంటయి ఫలకము పై నాలుగు వైపుల 32 ఆకులు (చువ్వలు) గల దరు చక్రము



శ్రద్ధా స్తూపములు



అశోక స్తంభం

చత్రము ఉంటుంది ధర్మ చక్రముల మధ్య ఏనుగు, వృషభము, గుర్రము, సింహముల శిల్పము లున్నాయి దానిపైన నాలుగు వైపుల సింహములు గల చత్రము ఉంటుంది సింహముల నేత్రములు అమూల్యరత్నములతో పొదగబడి త్రిప్పుటకు అనువుగ ఉంటాయి అయితే అశోక స్తంభము ఖండములు మాత్రమే మనకు సారనాథ్‌లో కన్పిస్తాయి పై చత్రము ప్రక్కనే గల మ్యూజియంలో భద్ర పరచబడినది

కస్యప, అనంద, సారీపుత్ర, మొగలాన్ ఆది పంచ బిక్షువులు నివసించిన పంచవర్గీయ భిక్షు మంటపము తిరిగి నిర్మించ బడినది నిర్యాణము పొందిన భిక్షువుల భస్మము మీద స్తూపములు నిర్మించారు వీనిని 'శ్రద్ధా స్తూపము' లంటారు

భిక్షువులు ఈ శ్రద్ధాస్తూపముల ప్రక్కన యోగముద్రలో కూర్చునెడి వారు భిక్షువుల నివాసార్థం కుమారదేవి నిర్మించిన 'ధర్మచక్ర జినవిహారము' (మణి స్త్రీ మతము) బుద్ధుని మందిరము వెనుక ఉన్నది బుద్ధుడు పంచవర్గీయ భిక్షువులను మొదట కలుసుకున్న స్థలం లోనే 'చౌ ఖండీ స్తూపము' వెలిసింది అక్బరు తన తండ్రి శరణు స్మృత్యర్థం ఈ స్తూపాన్ని పునర్నిర్మించాడు

అన్వేషణ

కాల ప్రవాహంలో సారనాథ్ పై మట్టి పేరుకు పోయింది క్రీ శ 1794లో బనారస్ ప్రభువు అయిన రాజా చేత్‌సింగ్ కొలువులో జగత్‌సింగ్ అనే దివాన్ ఉండేవాడు అతను మట్టి, రాళ్ళు కావలసి ధర్మరజిత స్తూపాన్ని త్రవ్వటం మొదలెట్టాడు అప్పుడు బుద్ధుని అవశేషాలు కలిగిన పెట్టె బయల్పడినది కాశీ నివాసియైన డంకన్ వెంటనే సారనాథ్‌ను పరిశీలించి 1798లో పత్రికల ద్వారా వెలుగు లోకి తెచ్చాడు పిదప కల్నల్ మెకంజీ కొంత శ్రమించాడు 1835 –36లలో సర్ అలిగ్జాండర్ కన్నింగ్ హామ్ సారనాథ్‌లో పూర్తిగ అన్వేషణలు జరిపాడు 1851 –52 లలో మేజర్ కిట్టో శ్రమ ఫలితంగ మరికొన్ని విషయాలు బయల్పడినాయి 1907లో సర్ జాన్ మార్షల్, 1914–15లలో హర్గ్రీవస్ అన్వేషణలు జరిపారు చివరగ దయారామ్ పరిశోధనలు చేశారు


మహాబోధి సంఘం

ధార్మికంగ సారనాథ్‌ను పునరుద్ధరించిన ఘనత సిలోను వాసియైన అనంగారిక ధర్మపాలునికి దక్కుతుంది ప్రపంచ పర్యటన చేసి బౌద్ధధర్మ ప్రచారం చేయటమే కాకుండ, బుద్ధగయ, సారనాథ్‌ల అభివృద్ధికి ఎంతో పాటు బడ్డాడు మేరీ ఎలిజబెత్ ఫోస్టర్ మున్నగు వారి సహకారంతో 1931లో భవ్యమైన బుద్ధుని మందిరం (మూలగంధ కుటీ విహార) నిర్మించారు ఇందులో ధర్మబోధ చేస్తున్న బుద్ధభగవానుని విగ్రహంపై యిత్తడి తొడుగు వేసి బంగారుపూత పూశారు అనంగారిక ధర్మ పాలుడు సారనాథ్‌లోనే తన చివరి శ్వాస వదలాలని కోరుకొని యిక్కడే సమాధి అయినాడు


అలనాటి 'మృగదయా'కు సంకేతంగ ఈనాడు సారనాథ్‌లో వన్య సంరక్షణ కుటీరములున్నాయి హరిణములు వివిధ జాతుల పక్షులు, మొసళ్ళు యిక్కడ పెంచ బడుతున్నాయి బుద్ధగయ నుండి శాఖతెచ్చి నాటిన బోధి వృక్షం, జైన మందిరము, చైనా దేశీయుల బౌద్ధమందిరము దర్శింప తగినవి నేపాల్, చైనా, టిబెట్, సిక్కిమ్, అరుణాచల ప్రదేశ్, సిలోను, బర్మా, సయాం మున్నగు ప్రదేశముల నుండి బౌద్ధ భిక్షువులు వస్తుంటారు బౌద్ధ సంస్కృతికి సంకేతమైన ప్రశాంత వాతావరణ మునకు నిలయము సారనాథ్

ఫోటోలు, వ్యాసం ·
కెప్టెన్ షేక్‌మౌలాలీ

ధర్మచక్ర జీవన విహార్



మూలగంధ కుటి విహార్



"మరోసారి ఆలోచించు రాజ్యం అబ్బాయి చిన్న వయసులోనే వ్యాపారంలో మెళకువలు సంపాదించి లక్షలకు లక్షలు ఆర్జిస్తున్నాడు మన అమ్మాయి ఆ ఇంట్లో సుఖ పడుతుంది అని ఇంకా ఏదో చెప్పబోతున్న మాధవ వర్మ గారికి అడ్డు పడింది రాజ్యం

ఇప్పుడు మనఇంట్లో అమ్మాయి సుఖపడడం లేదా! మీరూ లక్షలు సంపాదించి మమ్మల్ని బంగారంతో నింపు తున్నారు అమ్మాయి ఆడిందే ఆటగా మహారాణిలా చూస్తున్నారు ఇంకా ఏ సుఖం తక్కువయింది మీరు ఎన్నైనా చెప్పండి భారతిని అతని కిచ్చి పెళ్ళి చేయడం నాకంతగా ఇష్టం లేదు "

ఖచ్చితంగా చెప్పేసింది రాజ్యం

మాధవవర్మ గారు మరి మాట్లాడకుండా డైనింగ్ టేబిలు దగ్గర నుండి లేచి తన గదిలోకి వెళ్ళి పోయారు అతను బార్య మనస్తత్వాన్ని ఈ ఇరవై ఏళ్ళ సంసార జీవితంలో సరిగ్గా తెలుసుకోలేక వాళ్ళకది చిన్న విషయం ఆలోచన రావాలే తప్ప అమలు పరచడం ఎంత డబ్బుకు డబ్బు అందానికి అందం గల బారతి పెళ్ళికి సిగ్నల్ ఇస్తే అమెకు ఇష్టమైన వరుడిని క్షణాల్లో తీసుకు రాగలరు మాధవవర్మ గారు

ఆ సంవత్సరమే బియ్యే పాసయింది ఇక చదవనని చెప్పింద మాధవ వర్మ గారు తమ అంతస్తుకు తగిన వాడిని చూసారు కుర్రాడు మంచివాడు ఆ వయసులోనే వ్యాపారంలో తెలివి తేటలతో పాటు లక్షలు సంపాదిస్తున్నాడు

ముందు ఈ విషయం భారతికి చెప్పకుండా భార్య చెవిలో వేసారు భార్య సంతోషిస్తుందను కున్నారు గానీ వ్యతిరేకించడంతో ఆశ్చర్య పోయారు

రాజ్యం ఆలోచన ఏమిటి?

అదే సమయంలో రాజ్యం డైనింగ్ హాల్లోనే కూర్చుని ఆలోచిస్తుంది

స్త్రీకి ఏం కావాలి? డబ్బు, సుఖం అందమైన జీవితం అనురాగ రంజితమైన సంసారం దేనికి

ఇవీ తన ఆలోచనలని ఏ రోజూ బర్తకు చెప్పలేదు చెప్పినా ఫలితం ఉండదు కాబట్టి

తన కూతురు కూడా తన మార్గంలో పయనించ కూడదు లక్షణంగా ఉద్యోగం చేసుకున్న వాడికిస్తే కూతురు సుఖ పడుతుంది సంపూర్ణమైన సంసార జీవితంలో రోజుల్ని క్షణాలుగా గడుపుతుంది ఉదయం బర్తను ఆఫీసుకు సాగనంపి సాయంత్రం అందంగా తయారై అతని గురించి నిరీక్షిస్తూ చిరునవ్వులతో రిసీవ్ చేసుకోవడంలో అందమైన అనుబూతి ఉంటుంది షికార్లు సినిమాలు చేయి చేయి జత కలుపుకుని ఆనందంగా తిరగవచ్చు కూతురు తమ కళ్ళముందు అలా తిరగాలి

ఇటువంటి ఆలోచనలు గల రాజ్యం బర్త తెచ్చిన సంబంధాన్ని అంగీకరించ లేక పోయింది

చాలా సేపు అలా ఆలోచిస్తూ కూర్చుండి పోయిన రాజ్యం 'మమ్మీ' అనే పిలుపుతో ఉలిక్కి పడింది

సారీ మమ్మీ లేటయింది షాపింగ్ కని

సుఖతీరాలు

కంచుమర్తి వెంకటేశ్వరరావు

పోయారు అలాగని వారిద్దరి మధ్య కీచులాటలు గాని అభిప్రాయ భేద లు గాని లేవు తను ఏ పని చేసినా భార్యకు చెబుతారు రాజ్యం సరేనంటుందే గాని ఎప్పుడూ వ్యతిరేకించదు ఒక్క విషయంలో మాత్రం అదే డబ్బు సుఖం ఈ పదాల నిర్వచనాల దగ్గర కొచ్చే సరికి రాజ్యం మౌనంగా ఉండి పోతుంది మాధవ వర్మ గారు రెట్టించి అడిగినా రాజ్యం సమాధానమిచ్చేది కాదు

వారం రోజుల క్రితం మొదటి సారిగా భారతి పెళ్ళి ప్రస్తావన వచ్చింది ఆ ఇంట్లో, అంత వరకూ భారతి పెళ్ళి గురించి ఆలోచనే రాలేదు అందాల భరిణి ఇంట్లో అందరికీ ముద్దుల పాప వారి కళ్ళకు వెలుగు నిత్యం తమ కళ్ళ ముందు ఉండాలని కోరుకుంటున్న తల్లి తండ్రులు అయితే ఎంత డబ్బున్నా, గారాల కూన అయినా ఆడపిల్లలను పరాయి ఇంటికి పంపించడం తప్పదుకదా! పెళ్ళి మధ్య తరగతి కుటుంబానికైతే సమస్యగానీ బిజినెస్ మేగ్నెట్ మాధవవర్మ లాంటి ప్రాధాన్యత ఇస్తుంది స్త్రీ డబ్బుంటే దేన్నయినా సంపాదించ వచ్చు అనుకుంటారు కానీ రాజ్యం ఆలోచన మరో రకంగా ఉంది డబ్బు సంపాదనలో మగవాడనే భర్త ప్రతి నిముషం శ్రమలోనే మునిగి పోతే భార్యకు కావలసిన నగలు, కార్లు, హోదా ఇస్తే సరిపోతుందా?

రాజ్యం ఇరవై ఏళ్ళ సంసారంలో భర్తతో గడిపింది రోజులు లెక్క పెట్ట వచ్చు అలాగని భర్త ప్రేమ లభించక పోలేదు తన ప్రాణంలో ప్రాణంగా ప్రేమిస్తున్నారు అభిమానిస్తున్నారు ఇంట్లో ఉన్నంత సేపు రాజ్యం దగ్గరే ఉంటారు ఎక్కడకు వెళ్ళాలన్నా కారు ప్రతీ పనికి నౌకరు ఇక లోటు ఏమిటి?

స్త్రీగా, సంసారిగా భర్త ప్రేమ, అనురాగం ఇంకా కావాలి అనుకునే రాజ్యం కోరిక కోరికగానే ఉండి పోయింది తన భర్త నిత్యం తన కళ్ళ ముందు ఉండాలనుకునే తత్వం గలది కానీ వ్యాపారస్తుడికి అది సాధ్యమా?

బయటకు వెళ్ళితే టైముందని సినిమా ప్రోగ్రాం వేసింది లలిత

భారతి గబ గబ డ్రెస్ మార్చుకుని అన్నం దగ్గర కూర్చుంది

కూతురును మురిపెంగా చూసింది రాజ్యం

భారతి మమ్మీ, డాడీకి గుడ్ నైట్ చెప్పి తన గదిలోకి వెళ్ళి పోయింది

రాజ్యం నీకిష్టం లేని పని నేను చేయను అయితే రేపు భారతికి ఈ విషయం చెప్పి అభిప్రాయం తెలుసుకుంటాను తర్వాత నువ్వు మాట్లాడు మీ ఇద్దరికీ ఇష్టమైతేనే ఆ కుర్రాడిని చూడ్డానికి రమ్మని కబురు పంపిస్తాను లేదా మరో సంబంధం చూద్దాం

అన్నారు మాధవవర్మ గారు మంచం మీదకు చేరిన భార్యతో రాజ్యం మాట్లాడలేదు

★ ★ ★ ★ ★

ఉదయం ఏడయింది భారతి మంచం మీంచి దిగలేదు బెడ్ కాఫీ కప్పు పట్టుకుని కూతురు

గదిలోకి వెళుతున్న రాజ్యంను ఆఎ మాధవవర్మ గారు కప్పును తను తీసుకుని గదిలోకి వెళ్ళారు మరో చేతిలో అబ్బాయి ఫొటో పట్టుకుని

రాజ్యం నవ్వి వంటగదిలోకి వెళ్ళింది

పావు గంట తర్వాత బయటకు వచ్చారు

కూతురు ఏమన్నదో రాజ్యం అడగలేదు

మాధవవర్మ గారు టిఫను చేసి వెళ్ళి పోయారు

భారతి లేచి స్నానం చేసి బట్టలు మార్చుకుని మమ్మీ చెంతకు చేరింది రాజ్యం తన అభిప్రాయం చెప్పి కూతురి ఆలోచన తెలుసుకోవాలి అనుకుంది ఇంతలో భారతి స్నేహితురాలు లలిత రావడంతో మాట్లాడలేదు

స్నేహితురాళ్ళిద్దరూ గదిలో కూర్చున్నారు కబుర్లు చెప్పుకుంటూ

రాజ్యం మళ్ళీ ఆలోచనల్లో పడిపోది

రెండ్రోజుల క్రితం లేడీస్ క్లబ్‌లో వచ్చిన పెళ్ళి టాపిక్ గుర్తుకొచ్చింది రాజ్యంకు

క్లబ్బులో ప్రొఫెసర్లు డాక్టర్ల భార్యలు సంఘంలో డబ్బు హోదా ఉన్న మగాళ్ళ భార్యలందరూ మెంబర్లు పేకాట ఎక్స్నికల టాపిక్‌లే ఎక్కువ దొర్లుతుంటాయి ఉపయోగకర మైన విషయాలు చాలా తక్కువ రాజ్యం మెంబరయినా రెగ్యులర్‌గా వెళ్ళదు నెలకొకసారి అదీ మరీ బోరు అనిపిస్తేనే వెళుతుంది

ఆరోజు కబుర్లలో డాక్టర్ వసుంధర అడిగింది

భారతికి సంబంధాలు చూస్తున్నారా అని

మాధవవర్మ గారు మంచి బిజినెస్ మేగ్నెట్‌నే చూస్తారు అంది లాయర్ భార్య

నాకు మాత్రం మంచి ఉద్యోగస్తుడిని చూసి ఎళ్ళి చెయ్యాలని ఉంది అని తన అభిప్రాయం చెప్పింది రాజ్యం

మీరు ఆ ఉద్దేశ్యంలో ఉంటే చెప్పండి చాకుల్లాంటి పెళ్ళి కాని డాక్టరు లాయరు కుర్రాళ్ళ ఎడ్రసులు నేను చెబుతాను

అంది వెంటనే డాక్టర్ వసుంధర

తన కూతురును డాక్టర్‌కో లాయర్‌కో ఇచ్చి పెళ్ళి చేస్తే సుఖపడుతుంది అనుకుంది వ్యాపారంలో గడిపే ప్రతీ నిముషం రూపాయలతో సమానం అదే ఉద్యోగస్తుడైతే భార్యతో గడిపే ఆ నిముషం అనురాగమయం డబ్బు ఇవ్వలేని తృప్తి ఆనందం భర్త ప్రేమ అనురాగం ఇస్తుంది

కొంత సేపయింతర్వాత రాజ్యం కూతురుతో మాట్లాడ్డానికి గదిలోకి వెళ్ళబోయి ఆగిపోయింది లోపల స్నేహితురాళ్ళిద్దరూ పెళ్ళి గురించే మాట్లాడు కుంటున్నారు తను లోపలకు వెళ్ళితే టాపిక్ ఆపేస్తారు అందుకనే బయటే నిలబడింది రాజ్యం వింటూ

అయితే మీ నాన్నగారు చూసిన సంబంధం నీకిష్టమేనన్న మాట అంది లలిత

నీ అభిప్రాయం ఏమిటో చెప్పు

భారతీ ఎంచక్కా మంచి ఉద్యోగస్తుడిని చేసుకుంటే హాయిగా ఉండవచ్చు కదా!

మనిషి సుఖ పడాలంటే డబ్బు ఉండాలి ●



సంపాదన ఉద్యోగస్తుడైతే వందలు మాత్రమే.... ఎప్పుడూ ఒకటే బ్రతుకు. బిజినెస్ మేగ్నెట్ లక్షలు, బ్యాంక్ బేలన్స్‌లు, కార్లు సమృద్ధిగా ఇవ్వగలడు. ఒకరిని మనం శాసించవచ్చు.... ఏం కావాలన్నా ముషాల్లో సంపాదించవచ్చు."

"భారతీ... సంపాదనే ముఖ్య మంటావా! ప్రతీ నిముషం మన కళ్ళముందు భర్త ఉండాలి.... అతని అనురాగం, ప్రేమ కావాలి. ఇవి వ్యాపారస్థుడు ఇవ్వగలడా!"

"ఊర్కో లలితా.... మరీ సెంటిమెంటల్‌గా మాట్లాడుతున్నావు... మగవాడు ప్రతీ నిముషం

సుఖ తీరాలు

సంపాదనలో ఉంటేనే లక్షలు సంపాదిస్తున్నాడని లోకం మెచ్చుకుంటుంది. భార్యా విధేయుడుగా ఇంట్లో ఉంటే డబ్బు రాదు సరికదా, పెళ్ళాం చేతిలో కీలుబొమ్మ అంటారు.. సుఖానికి ఏ నిర్వచనం ఇచ్చుకున్నా పరవాలేదు.... అయితే ఈరోజుల్లో డబ్బు ఉంటేనే మనకు కావలసిన సుఖం లభిస్తుంది...

ఉద్యోగస్తు డయితే అత్తింటి నుండయినా, కన్నవారి నుండయినా డబ్బు వస్తేనే సుఖపడ తాడు.... బిజినెస్‌మేన్ తను కష్టపడి సంపాదిస్తాడు" అంది సీరియస్‌గా భారతి...

మరి వినలేక పోయింది రాజ్యం...

తన ఆలోచన ఏమిటి?

కూతురు అంచనా ఏమిటి?

డబ్బు సుఖాన్ని, అనురాగాన్ని అందిస్తుందా?

భారతి ఆలోచనలో డబ్బుకు ప్రాధాన్యత.....

తన మనసులో ప్రేమానురాగాల ఆధిక్యత.

రాజ్యం మనసు మనసులో లేదు...

తన పంథాలో కూతురు పయనించ కూడదనుకుంది....

కానీ.... డబ్బే అవసరమంటుంది భారతి....

రాత్రి వరకు కూతురితో మాట్లాడలేదు రాజ్యం

మాధవవర్మ గారు రాత్రి భోజనాల టైముకు వచ్చారు...

దాడీ..... మీ ఇష్టమే నా ఇష్టం డాడీ".


అనేసి సిగ్గుతో తుర్రుమంది గదిలోకి.

మాధవవర్మ గారు భార్యను చూసారు చిరునవ్వుతో ....

ఆ నవ్వులో 'నేను గెలిచాను' అన్న గర్వం తొణికిస లాడింది.

'మీ ఇష్టం'

అంది నెమ్మదిగా రాజ్యం మరోసారి ఓడిపోయాననే బాధతో వచ్చిన కన్నీళ్ళు అతని కంట పడకుండా తల వంచి. □



పాఠకుల శీర్షిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

భయపడకండి

జన్మను ఇచ్చి జాతిని పెంచే జననియే జగతికి ఆధారము అన్నాడో కవి. జగతికి స్త్రీ మూల బిందువు. అటువంటి స్త్రీ పుట్టుకను నిర్మూలిస్తే జాతినే నాశనము చేసినట్లు కాదా! ఆడపిల్లకు జన్మ నివ్వటానికి తల్లి, తండ్రులు అనవసరమైన భయపడుతున్నారు గర్భములో ఉండగానే టెస్టుల ద్వారా తెలుసుకుని స్త్రీ జాతిని సమూలముగా నాశనము చేసి, ఆ విధముగా జగతికి కూడా తీరని ద్రోహం చేస్తున్నారు. ఆడపిల్ల జన్మిస్తుందంటేనే, లేక పుట్టిందంటేనే తల్లి, తండ్రులు




ఎందుకు భయపడాలి– ఆ భయముతోటే ఆ పిల్లను సరిగ్గా తీర్చి దిద్దలేక పోతున్నారు. తన పుట్టుకే తల్లి, తండ్రులకు ఎంతో బాధగా ఉన్నదని తెలిస్తే, ఆ పాప లేత వయసు నుంచే మనసు కృంగి పోయినందువల్ల, ఉన్న తెలివి తేటలు కూడ నశించి పోయే అవకాశము కలదు. తల్లి, తండ్రులు ధైర్యముగా ఉండి, తమ పాపకు ఆప్యాయ అనురాగములతో పాటు సహకారము అందించి ఏదో ఒక విద్యలో ప్రావీణ్యురాలిని చెయ్యవచ్చు. ఈనాడు స్త్రీలు అన్ని రంగములలో ముందంజలో ఉన్నారు. "పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తన కుమార్తెను ఆడపిల్ల కదా" అని అందరిలా అనుకుని ఉంటే "శ్రీమతి ఇందిరా గాంధీ" అంతటి మహోన్నత వ్యక్తి కాగలిగేదా. భారత ప్రధాని పదవి నిర్వహించ కలిగేదా! ఝాన్సీలక్ష్మి బాయి, సరోజిని నాయుడు, మదర్ థెరిస్సా, జస్టిస్ కె అమరేశ్వరి, ఇంకా ఇంకా ఎందరో మన పరువు ప్రతిష్ఠలు నిలబెట్టిన స్త్రీలు ఉన్నారు అనవసర భయాందోళనలతో స్త్రీ జాతిని గర్భములోనే నాశనము చేయకండి. జన్మ నిచ్చి ఎంతో ఉన్నతమైన వ్యక్తిగా తీర్చి దిద్దటానికి ప్రయత్నము చేయండి.

– భాగి రాజ్యలక్ష్మీమూర్తి,
రామిరెడ్డిపేట, నర్సరావుపేట

★ ★ ★

"మాతృ దేవో భవ!"

"అమ్మా!" ఆ పిలుపు ఎక్కడినుంచో కాదు తన గర్భంలోనుంచే అని తెలుసుకున్న సావిత్రి ఉలిక్కి పడింది. "అమ్మా! నీ గర్భంలో శిశువు మగబిడ్డ కావాలన్న నీ కోరికకు విరుద్ధంగా నేను ఆడపిల్లనని తెలిసి బాధపడుతున్నావా? పుట్టుకకు ముందే తండ్రిని కోల్పోయిన అభాగినిని నేను ధైర్యంగా ఉంటే నీ కెందుకమ్మా! బాధ! ఓహో! తల్లి తండ్రు లిద్దరూ ఉంటేనే ఆడపిల్ల ఒక సమస్య అయినపుడు నేనొక్కదాన్ని ఎలా పెంచగలను? అని అనుకుంటున్నావా? ఈ 21వ శతాబ్దంలో కూడ ఆడపిల్ల పెంపకం, భద్రత కూడ సాంఘిక సమస్య అయినందుకు గర్భస్థ శిశువునైన నేనే సిగ్గిల్లుతున్నాను. అమ్మా! ఆడది అని చులకన చేస్తారు కాని ఆడదిలేని ఏ ఇల్లూ స్వర్గసీమ



కాదమ్మా! కాదు! తల్లి, చెల్లి, భార్య, అక్క, వదిన, అత్త ఇలా ఎన్నో రూపాల్లో ఆడది ప్రతి ఇంటిని చక్కబెడుతుంది అని నీకు తెలియనిది కాదు. ఆడది లేకపోతే ఈ గృహ వ్యవస్థే చిన్నాభిన్నమై పోదామ్మా? నవ మాసాలు మోసి స్తన్యం ఇచ్చి లాలించి పెంచే తల్లికి ఆడ, మగ అన్న ఆలోచన కూడదమ్మా! కొంత మంది మగవాళ్ళ దురహంకారానికి బలి అవుతున్న ఆడవాళ్ళని చూసి భయపడుతున్నావా! ఆ మగవాళ్ళకి మాత్రం తెలీదా తమ జన్మకి కారణం ఎవరో! "మాతృదేవో భవ!" అన్న మాటతో ఆడవాళ్ళకు దైవత్వాన్నే ఆపాదించారు కదమ్మా! కొడుకుని సైతం సత్ప్రవర్తనతో క్రమశిక్షణతో తీర్చి దిద్దేది తల్లే కదమ్మా! మాగాడి చేతిలో బిడ్డ బతకదన్నది నీ వెరుగనిది కాదు. అమ్మా! ఆఖరుగా ఒక మాట! మనస్ఫూర్తిగా, ధైర్యంగా నీ అభిరుచుల కనుగుణంగా మంచి వ్యక్తిత్వంతో నా బిడ్డను తీర్చిదిద్దు తాను అని నిశ్చయించుకున్న తర్వాతే నాకు జన్మ నియ్యి! అనుమానాలు, ఆందోళనలు ఉంటే మాత్రం నన్ను వెళ్ళిపోనీ అమ్మా! అంతా నీ చేతిలో ఉంది. ఈ 21వ శతాబ్దపు వెలుగు రేఖల వైపు నన్ను తీసుకొని వెళ్తావా అమ్మా!

తన మనసులోని ఆలోచనలు అద్దం పట్టినట్టు చూపించిన తన పాపకి ధన్యవాదాలు తెలుపుకుంది సావిత్రి! ఆమె పెదాలు చిరునవ్వుతో విచ్చుకున్నాయి తన పాపను ఈ లోకంలోకి ఆహ్వానించడానికి తగ్గ బలం పుంజుకోవటం కోసం డాక్టరు దగ్గరికి బయలు దేరింది సావిత్రి ఆనందంగా! "మాతృదేవో భవ!"

– డి. జ్ఞానలక్ష్మి,
కోయిలకుంట్ల, (కర్నూలు) □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

కథ వ్యాసం రాసిన వారి పేరు : ____________________

____

పూర్తి చిరునామా ____________________

పిన్ కోడ్ : ____________________

అభినందన బాలల ఉగాది :

అభినందన సంస్థ ప్రభవ బాలల ఉగాది ఉత్సవాలు ఏప్రిల్ 12న నిర్వహించింది. ఈ ఉత్సవాలను పోలీసు కమిషనర్ శ్రీ టి. సూర్యనారాయణరావు దీపం వెలిగించి ప్రారంభించారు. సుప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి తురగా జానకిరాణి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హైదరాబాద్ సార్వత్రిక కళాశాల వైస్ చాన్సలర్ డాక్టర్ సి. నారాయణరెడ్డి వచ్చారు. ఆయన అభిందన సంస్థతో తమకున్న సంబంధాన్ని, అభిమానాన్ని వివరిస్తూ, ఈ సంస్థ పిల్లల కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయమని అంటూ ఈ సంస్థ అన్ని రంగాలలోను పిల్లల కోసం, మహిళల కోసం చేస్తున్న కృషిని ప్రశంసించారు. ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన శ్రీ బాదం రామస్వామి ప్రసంగిస్తూ, అభినందన కార్యక్రమాలు ప్రశంసనీయంగా ఉన్నాయని, ఇటువంటి సంస్థ వృద్ధి కోసం పాటు పడుతానని అన్నారు. సంగం టాకీసును ఫంక్షన్ హాలుగా మారుస్తానని ప్రకటించారు. అధ్యక్షత వహించిన శ్రీమతి తురగా జానకిరాణి, తక్కిన పెద్దలు సంస్థ కృషిని కొనియాడారు. పోటీలలో పాల్గొన్న 200 మంది బాల బాలికలకు పోలీసు కమిషనర్ శ్రీ టి. ఎస్. రావు బహుమతి ప్రదానం చేశారు. సమావేశానికి ముందు బాల కవుల సమ్మేళనం జరిగింది. శ్రీ రామాచారి బృందం నిర్వహించిన చిత్రమాలిక, బాల కవి సమ్మేళనం ప్రేక్షకులను ఆనందింపజేశాయి. ప్రారంభంలో అభినందన ఉపాధ్యక్షురాలు శ్రీమతి రాజ్యలక్ష్మి స్వాగతం పలుకగా, చివరన కార్యదర్శిని శ్రీమతి భవాని ధన్యవాదాలు చెప్పారు. విష్ణు సిమెంట్స్ వారు ఈ కార్యక్రమానికి తోడ్పడ్డారు.

ఆరోగ్యమంత్రికి అభ్యర్థన :

రోడ్డు రవాణా శాఖా మంత్రి శ్రీ డి. సత్యనారాయణ ఏప్రిల్ 22న హఠాత్తుగా గౌలి గూడా బస్సు డిపోను తనిఖీ చేసి ఉద్యోగులను, ప్రయాణీకులను ఆశ్చర్య

హైదరాబాద్ హాట్‌బుక్

చకితులను చేశారు. పూర్వం రాజరికపు కాలంలో రాజులు ప్రజల బాగోగులు చూడడానికి మారు వేషాలతో రాజ్యంలో తిరిగేవారట. ఇప్పుడు పాలకులు ప్రజా ప్రతినిధులు. ప్రజలకు చిరపరిచితులూ గనుక మారువేషాలు పనికిరావు. కను మెరుపు తనిఖీలే మంచివి. కాగా రవాణా శాఖా మంత్రి మెరుపు తనిఖీ ప్రశంసనీయమే. అలాగే తక్కిన మంత్రులూ చేస్తే మేలు. ముఖ్యంగా "మన సుందర నగరం'' నానాటికీ గబ్బు పట్టిపోతూంది గనుక ఆరోగ్య శాఖా మంత్రి కరుణించి ఈ పనికి పూనుకోవాలని అభ్యర్థన. ఆయనకు నగరమంతా కరతలామలకమే. కాని రవిగాంచని చోటు జర్నలిస్టు కాంచును గనుక తనిఖీ చేయవలసిన కొన్ని ప్రాంతాలు తెలియజేస్తాను. చిత్తగించగోరినాను. శ్రీమంతులున్న ప్రాంతాలలో పారిశుద్ధ్యం ఎక్కువగా వుంటుందని జనంలో భ్రమ పాతుకొని వుంది. ఆ భ్రమ నివారణమై సత్య స్వరూపమైన జ్ఞానం కలుగడానికి మంత్రి మొదట అశోక్‌నగర్ తర్వాత వున్న గాంధీనగర్‌ను దర్శించాలి. ఈ శ్రీమంతుల నివాసంలో బాలాజీ టాకీసు వెంబడినే ముందుకు వస్తే ఎడమ పక్కన కొన్ని పరిశ్రమలున్నాయి. ఆ పరిశ్రమలవారు తమ చెత్తా చెదారం అక్కడ వున్న చిన్న పార్కు ఎదుట పోస్తారు. అది చిన్న గుట్ట అయి దారిని అడ్డగిస్తుంది. మురికి రోడ్డులో విస్తరించి సగం రోడ్డు మూసుకొని పోయింది. మరి సగంలో మురికి. దానిని తొక్కుకుంటూనే రావాలి. ఎంత అనారోగ్యమో చెప్పనక్కరలేదు. ఇక గాంధీనగర్‌లో ప్రతి వీధిలోను గృహ నిర్మాణం జరుగుతూ



ప్రభవ బాలల ఉగాది ఉత్సవాల సందర్భంగా ఏప్రిల్ 12న హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ శ్రీ టి. సూర్యనారాయణరావు సభను ప్రారంభిస్తున్న దృశ్యం. సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి జయశ్రీ సారథి, కార్యదర్శి శ్రీమతి భవాని, నృత్య పాఠశాల నిర్వాహకురాలు కుమారి సుశీలగార్లని చిత్రంలో చూడవచ్చు.

వుంటుంది. ఆ నిర్మాణానికి కావలసిన సామగ్రి, ఇసుక, కంకర మున్నగునవి వీధులలోనే నిలువ చేస్తారు. ఇవి పిల్లల ఆటల వల్ల, పశువుల రాకపోకల వల్ల వీధంతా వ్యాపిస్తాయి. పాదచారులు నడవలేరు. బండ్లు కదలలేవు. ప్లాట్‌ఫారం మీద నడుద్దామంటే ఏవీ? చెత్తా చెదారం గుట్టలతో నిండి వుంటాయి. ఇక పసి బాలుర శౌచం. మన నగర వాసులు పూర్తిగా సంప్రదాయానుసారులు. ఇళ్లలో ఆధునికమైన మరుగు దొడ్లు వున్నా సరే, పిల్లలను ప్లాట్‌ఫారంపై శౌచానికి కూర్చోబెడుతారు. చెత్త ఊడ్చే వాళ్లు కూడా దీనికి కొంత సహకరిస్తారు. చెత్త ఊడ్చి, ప్లాట్‌ఫారంపై ఒక చోట కుప్ప పేర్చి నిప్పంటిస్తారు. అది బూడిదవుతుంది. ఆ బూడిదను మునిసిపల్ చెత్త లారీలు తీయవు. ఆబూడిద నెలల కొద్దీ పెరిగి పోయి రోడ్డును సగం వ్యాపిస్తుంది. వాటిపై పందులు, మేకలు విహరిస్తుంటాయి. ఈ దృశ్యాలను ప్రతిచోట చూడవచ్చు. మంత్రి గోల్కొండ చౌరస్తాకు వచ్చి, బాలాజీ టాకీసు రోడ్డులో పయనిస్తే ఇలాటి గుట్టలను పరికించవచ్చు. వీధులలో పిల్లలను శౌచానికి కూర్చోబెట్టడం అనారోగ్యం విషయం అలా వుండగా యాక్సిడెంట్లకు కారణమవుతుందమ్మా- అని సలహా యిస్తే, మాకంటే మా పిల్లల సంగతి మీకు తెలుసా? నీవెవరయ్యా తీడరివి?- అని తల్లులు పోట్లాటకు వస్తారు. మంత్రి ఒకమారు ఆ గాపురాను చూడాలి. అక్కడ మోటారు వాహనాల మరమ్మత్తుల కార్ఖానాల వల్ల- కార్ఖానాలంటే ఏవో షెడ్డు, పాకలు కాదు, వీధులు, ప్లాట్‌ఫారంలే- పరిసరాలు ఎంత కలుషితంగా వుంటాయో. నూనెలు, వాటిని తుడిచిన చిత్తు గుడ్డలు, మోటారు వాహనాల విడి భాగాల ముక్కలు, వాటికి తోడు మురికి, పందులు, కుక్కలు- అబ్బ రణ రంగం. మునిసిపాలిటీ వారు మురికి వేయడానికి ట్రాలీలు ప్రవేశపెట్టారు. అవి నిండిపోయి, చెత్త ప్లాట్ ఫారమంతా వ్యాపించి వుంటుంది ట్రాలీలను ఖాళీ చేయడం ఎప్పుడో? వీధంతా గబ్బు లేచిపోతూ వుంటుంది. ఆరోగ్యశాఖా మంత్రి కొంచెం తీరిక చేసుకొని ఓపికతో కొన్ని ప్రాంతాలను హఠాత్తుగా తనిఖీ చేస్తే....

ఉపశ్రుతి :

ఉగాది నాడు ఉదయం గాంధీనగర్ పార్కులో బస్సెక్కాను. ఏమి సార్, రవీంద్రభారతికి సన్మానానికే కదా టికెట్ ఇవ్వన్నా?- అనడిగాడు కండక్టర్. నేను ఆశ్చర్యంతో రవీంద్ర భారతికి వెళ్తున్నానని ఎల్లా తెలుసు మీకు?- అన్నాను. ఏం సార్ అలా అంటారు. పండగనాడు ఇలా తెల్లవారగానే ఎవరు ఇల్లు విడుస్తారు సార్?- అన్నాడు కండక్టర్. ఇలాటి ఇంగిత జ్ఞానం కలవారు కొందరన్నా వున్నారు కనుకనే బండ్లు నడుస్తున్నాయి- అన్నారు పక్కన వున్న ప్రయాణీకులు. ఆ కండక్టర్ పేరూ శ్రీ సత్యనారాయణే.

-తిరుమల రామచంద్ర

ఇతర డైలు అన్నీ కలిపి ఎంతమంది వాడుతారో అంతకంటే ఎంతో ఎక్కువ మంది తనంతట తానే వ్యాపించే గోద్రెజ్ హేర్ డైనే వాడుతారు.

ఇవిగో 3 మంచి కారణాలు :

1 తనంతట తానే వ్యాపించే గోద్రెజ్ హేర్ డై మీ జుట్టుకు అందిస్తుంది నైసర్గిక రంగు, రూపం. జుట్టును మృదువుగానూ, ఎలా కావలిస్తే అలా చక్కగా వుంచుకోడానికి దీనిలో కండిషనర్ కూడా వున్నది. నిజానికి, వేసుకొన్నారని మీరు చెప్పితే తప్ప ఎవరికీ తెలియదు.

2 ఇతర హేర్ డైలలాగా కాకుండా, తనంతట తానే వ్యాపించే గోద్రెజ్ హేర్ డైని సులభంగా, అనుకూలంగా వేసుకోవచ్చు. అవును, జుట్టును షాంపూ చేసుకోవడం లాగే ఎంతో సులభం.

3 తనంతట తానే వ్యాపించే గోద్రెజ్ హేర్ డై నాణ్యత సంబంధంగా మీరు నిశ్చింతగా వుండవచ్చు. ఎందుకంటే, మీ జుట్టును, చర్మాన్ని సంరక్షించడానికి ఇది ప్రత్యేకంగా తయారు చేయబడినది. పరిపూర్ణ రక్షణ— ఇదే గోద్రెజ్ వాగ్దానం.



రెండు నైసర్గిక రంగులలో లభ్యం—
బ్లాక్ మరియు డార్క్ బ్రౌన్.

గోద్రెజ్® తనంతట తానే వ్యాపించే పర్మనెంట్ హేర్ డై.



CLARION/B/GS/50/244 TEL



దూరదర్శనం

లత


తింత్రిణీనమః

నాటిక – ఇందులో ఒక గురువూ శిష్యుడూ పిల్లలు ఆడుకునే బాతు బొమ్మ, ఒక ప్లాస్టిక్ దున్నపోతు తలకాయతో పిల్లి శకునం మంచిదా? కాదా? అన్న విషయం మీదా ఇంకా అలాటి వాటి మీదా మంత్రం పెడుతూ డబ్బులు తీసుకుంటూ ఉంటారు.

ఇంక అకటావికటపు అర్థం పర్థం లేని హాస్యం నాటిక ఇది. తింత్రిణి అంటే చింతాకు. బహుశా ఆ రచయిత ఏదో గొప్ప పదం అనుకుని ఉండ వచ్చును.

సుభాహ్

ఈ సీరియల్ నాటకంలో ఇక మత్తు మందుల గొడవ ఆపి వైద్యం చేయటం చూపిస్తే బాగుండును – భరత్ అనే కుర్రాడు డబ్బు లివ్వలేదని తాతని చంపాడు. ప్రేమ ఆ ఇంటికి వెళ్ళేసరికి శవాలు దర్శనం ఇస్తాయి. ప్రేమ్ కూడా ఇంట్లో దొంగతనం చేసి పారిపోయి బైటికి వచ్చాడు. అతని గరల్ ఫ్రెండ్ పోయినట్లుంది. ఇక ఈ మత్తు మందుల అధ్యాయం ముగించి నివారణ ఎలాగో చూపిస్తే బాగుండును.



"సుభాహ్"తో కుమార్ భాటియా, కరిష్మా

రామాయణం

సీత ఉదాత్త నాయిక. భారత దేశపు మహారాణి. జనకుడు వేదాంతి అయిన రాజు - ఆ పాత్రల స్వభావాలు అలాగే చిత్రించాడు వాల్మీకి. కాని ఇందులో అందరూ భోరు భోరున ఏడవటం సీతాదేవి అత్తారింటికి వెడుతోందని- పది తడవలు తల్లిని కౌగలించుకుని ఏడుపు- తండ్రిని కౌగలించుకొని ఏడుపు. జనకుని భార్య సీతకి చెప్పే నీతి రాముడికి దాసిగా ఉండమని. పురుషుడికి స్త్రీ దాసిట- ఇది రామాయణంలో లేదు. అలాగే అయోధ్యలో కార్యం సీనులో నేను మీ దాసిని అంటుంది సీత- కాదంటాడు రాముడు. అన్నిటికన్న ఘోరం పల్లకీలో ప్రయాణం చేయించారు. రామాయణంలో ఈ తడవ కొబ్బరి, నూనె మోడల్ పిల్ల సీతగా నటించలేకపోయింది. అసలు కథే మార్చి వేశారు. చాలా డల్‌గా ఉన్నది. ఈ వారంతో బాలకాండ పూర్తి అయింది. మొదట్లో ఉన్న అందం పోయింది. రామానందసాగర్ స్వయంగా సంజాయిషీ ఇచ్చినా ఈ వారం కథ టోటల్ ఫెయిల్యూర్. కంబ రామాయణంలో కూడా ఇంత ఏడుపు లేదు.

స్వయం సిద్ధ

రచన విజయతెండూల్కర్ ఈ తడవ జబ్బు పడ్డ స్వయం సిద్ధ స్వగతం ఇలా ఉంది :–

అరె నేను జబ్బు పడ్డానే? చచ్చిపోతానేమో? చావను. నాకు మద్దతు కూడా ఎవరూ లేరే. కనీసం గౌరీ అన్నా లేదే? కహాఁ గౌరీ – తరువాత ఇద్దరు ముగ్గురొచ్చారు గాని పిల్లి మ్యావ్‌మంటే నవ్వింది.. ఇదీ స్వయంసిద్ధ మామూలు స్త్రీ కన్న పిరికిది.

షణ్ముఖి శ్రీనివాస్ అనే పదేళ్ళ కుర్రవాడు ఎంత బాగా పాడాడో ఎంతో ఆశ్చర్యంగా ఉన్నది. జనవాంతరసుకృతం, పూర్వజన్మ లాటివి ఉన్నాయని నమ్మాలనిపిస్తుంది. అవును ఆ పసివాడిది పూర్వజన్మ సుకృతమే. ఆ పసివాడు శ్రీనివాస్ వీణంత లేదు. వీణ వాయించాడు. శభాష్ శ్రీనివాస్! నిన్ను కన్నవారు ధన్యులు. □

ఉత్తరాలు

(7 వ పేజీ తరువాయి)

కథలు

"విజయశాంతి" ముఖచిత్రంతో వెలువడిన "సంచిక" అత్యంతాకర్షణీయంగా వుంది. "అమ్మ" కథ నా మనసును కదిలించి వేసింది. ఈ కథ వాస్తవానికి దగ్గరగా వుంది, సందేశాత్మకంగా వుంది. నిజమే. నేడు అనేకచోట్ల ఇంకా కళ్ళు కూడా తెరవని పసి కందులను చెత్త కుప్పల్లోనో, టాంకుల్లోనో పారేస్తున్నారు. అయితే అలాంటి వాళ్ళని చేరదీసి పెంచుకునే సంస్కారం ఎంత మంది కుంటుంది? రచయితకు అభినందనలు.

–మోదేకుర్తి సత్యనారాయణ, అన్నవరం

★ ★ ★

"దిగులేలరా – ఓ రాఘవా" కథ చాలా బాగుంది. అలాగే "ఎదురు చూసిన క్షణం" కథ కూడా బాగుంది. రచయితలకు నా అభినందనలు.

–యక్కటి శ్రీనివాసరావు, నందిగామ

శీర్షికలు

ధర్మపథం, చిన్నారి బాలల దీనగాథలు, సినిమా విశేషాలు చాల బాగున్నాయి. ముఖ్యంగా ధర్మపథం, కొద్ది రచనలో ఎంతో గొప్ప విశ్లేషణ, వాస్తవికత, యువతకు సందేశం నిబిడీకృతాలై ఉంటాయి. వ్యాసకర్తకు మా అభినందనలు అందజేయండి.

–మాచిరాజు నాగరాజారావు,
సత్యవతి, కామేశ్వరి, సత్తెనపల్లి

★ ★ ★

17–23 ఏప్రియల్ 87 సంచిక "చిన్నారి బాలల దీన గాథలు" శీర్షికలో పాతూరి అన్నపూర్ణ, బాలాజీనగర్, నెల్లూరు గారి అభిప్రాయం వాస్తవానికి అద్దం పట్టేలా ఉన్నది. బాల కార్మికుల కష్టాలకు, వారి సమస్యా పరిష్కారానికి ఆమె సూచన ఎంతో సబబైనది. వ్యాసకర్తకు నా మనఃపూర్వక అభినందనలు.

–జి. బి. వెంకటేశ్వర్లు, తాడేపల్లిగూడెం

★ ★ ★

3–4–87 'ఆంధ్రవారపత్రిక' 'చిన్నారి బాలల దీన గాథలు' శీర్షికలో ప్రచురింప బడిన నా ఆర్టికల్ చదివి స్పందించి ఉత్తరాల ద్వారా తమ సానుభూతిని తెలియ జేస్తున్న పాఠక మిత్రులకు విజ్ఞప్తి! అది నా యథార్థ వాస్తవ గాథకాదు. కేవలం ఓ బాలుడి దీనావస్థను బేస్‌గా తీసుకుని రాసాను... ఫస్ట్ పర్సన్‌లో రాయడం వల్ల అలా భావించి వుండవచ్చు.... ఏదేమైనా ఓ మాట! ఇదే సానుభూతిని మన కళ్ళముందు కదిలే ఎందరో అభాగ్య బాలలపై చూపి, వారికి మీవంతు చేయూత నివ్వండి.... అందరికీ కృతజ్ఞతలతో –

–పి. వి. నరసింహదాసు, విజయనగరం □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones ; Business : 61247, 61248, 75569 Editorial : 75667

క్రీడారంగ మేధావి కొనకనాల వెంకటేశ్వర్లు



భారతీయ క్రీడారంగ 'బుద్ధి జీవుల'లో కొనకనాల వెంకటేశ్వరులు ఒకరు. స్వదేశములో వారి విద్యకు, ప్రతిభలకు గుర్తింపు లేకపోవుటతో విదేశము వలస వెళ్ళారు. వెంకటేశ్వరులు ప్రస్తుతము నైజీరియా ప్రభుత్వము ఆరోగ్యము, వ్యాయామ విద్యశాఖ అధినేతగా జాస్‌లో 'అడ్వాన్స్‌డ్ టీచర్స్ కాలేజి'లో పని చేయుచున్నారు.

యాభై ఏళ్ళ వయసు కలిగిన వీరు తెలుగు నాట క్రీడా, వ్యాయామ విద్య రంగములలో 'కొనకనాల' (వారి యింటి పేరు) గా సుపరిచితులు. ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయములలో విద్యాభ్యాసము చేసారు. క్రీడలు, వ్యాయామ విద్య (ఫిజికల్ ఎడ్యుకేషన్)ల యందు చిన్న వయసు నుండి అభిరుచి. అందుకే పాటియాలలో అప్పటికి గల పంజాబ్ విశ్వవిద్యాలయములో చేరి 'కిన్సియాలజీ', 'ఎక్సర్‌సైజింగ్ ఫిజియాలజీ', 'స్పోర్ట్స్ మెడిసిన్' లలో ప్రత్యేక విషయముగా శిక్షణ పొందారు. భారతీయ విశ్వవిద్యాలయములలో యీ విషయములపై పరిశోధన చేసి 'డాక్టరేట్' (పి.హెచ్.డి.) పొందిన ప్రథమ వ్యక్తి వెంకటేశ్వరులు. అనేక విశ్వవిద్యాలయములలో ఉన్నత పదవులు నిర్వహించారు.

చిన్న వయసు నుండి క్రీడలలో ఆసక్తి కలిగియున్నారు. వాలీబాల్ ఆటలో మన రాష్ట్ర జట్టు సభ్యులు. ఎథలెటిక్స్‌లో అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో పతకములు సాధించారు.

మన దేశములో నేడు క్రీడలు, వ్యాయామ విద్యలు నిర్లక్ష్యము చేయబడుట గురించి ఎంతో బాధ వ్యక్తపరిచారు. క్రీడల నిర్వహణ, క్రీడా సమాఖ్యల వైఖరి మన ఓటమిలకు కారణము అన్నారు. అనేక దేశములు పర్యటించిన వీరు, మన దేశములో క్రీడాభివృద్ధికై జరుగుచున్న ప్రయత్నములు యితర దేశములతో పోల్చి చూస్తే అతి తక్కువ అన్నారు. ఇతర దేశములతో చూస్తే మన క్రీడాకారులు ఎంతో వెనుకపడి యున్నారు. అందుకు కారణము వారికి కావలసిన కనీస సౌకర్యములు మనము సమకూర్చ లేకపోవుట. మనము క్రీడాభివృద్ధికై రూపొందించు పథకములు అవకతవకలు కలిగియుండుట,అమలు జరుపుటలో ఆసక్తి లేకపోవుట, నిర్లక్ష్యము చేయుట మన పతనములకు కారణము. ఇక వర్ధమాన క్రీడాకారుల కొరకు గ్రామ ప్రాంతములకు వెళ్ళి గుర్తించి శిక్షణ యిచ్చుటలో మనము అసలు ఏమియు చేయుట లేదు. ఎంత సేపు నగరవాసులపై ఆధారపడి యున్నాము. మనదేశములో క్రీడలు సామాన్యునికి అందుబాటులో లేవు. ప్రతిభ కలిగిన క్రీడాకారులు క్రీడాసామగ్రి కొనుగోలు చేసే స్థితిలో లేరు. పాశ్చాత్య దేశములో క్రీడలలో అందరు ఆరోగ్యము కొరకు పాల్గొనగా మనలో పతకములు సాధించాలి అనే ఆశయముతో వచ్చుచున్నారు.

ఇక వ్యాయామ విద్యా బోధన నిర్లక్ష్యము చేయబడినది. వ్యాయామ విద్య పాఠశాలలో చెప్పబడుటలేదు. దీనిపై ఆరోగ్యము, సమర్థత, జాతి భవిష్యత్తు ఆధారపడియున్నది. వ్యాయామ విద్య ఉపాధ్యాయునికి యితర ఉపాధ్యాయులతో సమానముగా గుర్తింపు లేదు. వారిని పాఠశాలల్లో అన్ని పనులకు ఉపయోగించుకొనుచున్నారు. మద్రాసులో బక్ మహాశయుడు వై. ఎం. సి. ఎ. వ్యాయామ కళాశాల స్థాపించి ఎంతో సేవ చేశారు. నేడు వారి కృషికి ఫలితము దక్కలేదు.


వ్యాయమ విద్య ఉపాధ్యాయులు, క్రీడామండలి శిక్షకులు (కోచ్)ల మధ్య అవగాహన లేక అనేక మనస్పర్థలు వచ్చుచున్నవి. మంచి క్రీడాకారునిగా రూపొందించుటకు శిక్షణతో బాటు వ్యాయామము అవసరము. క్రీడాకారుని ప్రత్యేక శిక్షణకై ఆ క్రీడలో తర్ఫీదు పొందిన 'కోచ్' ఆవశ్యకతగలదు. అంత మాత్రమున రెండు వేరు కావు. వ్యాయామ విద్యాబోధన ఉపాధ్యాయుడు జనరల్ డాక్టరు లాంటి వాడు. 'కోచ్' స్పెషలిస్టు డాక్టరు అనవచ్చును. కాని యిద్దరు వైద్యులు అన్నది ముఖ్యము.

వ్యాయామ విద్యబోధన ఉపాధ్యాయునికి యిప్పుడు యిచ్చే శిక్షణ కాలము సంవత్సరము సరిపోదు. కనీసము నాలుగు, అయిదు సంవత్సరముల తర్ఫీదు యుండాలి. మనదేశములో అనేక వ్యాయామ ఉపాధ్యాయ కళాశాలలు కొందరు వ్యక్తుల అధీనములో కలవు. వారు ఎక్కువ కాలము శిక్షణకు యిష్టపడరు.

మనదేశము అంతర్జాతీయ క్రీడారంగములో ఖ్యాతి నార్జించాలంటే దీర్ఘకాలపు పథకములు రూపొందించి అమలు చేయాలి. ఎక్కువ సంఖ్యలో క్రీడలలో పాల్గొనుటకు ప్రోత్సాహము యివ్వాలి. క్రీడాకారుల భవిష్యత్తు గురించి కూడా ఆలోచించాలి. ప్రభుత్వము, క్రీడా సమాఖ్యలు చేసే కృషికి ప్రజల సహకారము యివ్వాలి. క్రీడలు ఏ ఒకరి సొత్తు కాదు. అందరూ పాల్గొనాలి. ఆధునిక సౌకర్యములు గల క్రీడాంగణములు, పరికరములు యువతకు అందివ్వాలి అని కొనకనాల వెంకటేశ్వర్లు అన్నారు.

మనదేశములో, రాష్ట్రములో తమ ప్రతిభను గుర్తించి అవకాశము యిచ్చిన స్వదేశమునకు తిరిగి వచ్చి క్రీడలు, వ్యాయామ అభివృద్ధికి కృషి చేయుటకు ఆయన ఆసక్తి కలిగియున్నారు.

–ముకరమ్



మీ చర్మాన్ని అడగండి...

మీ చర్మం మాట్లాడగలిగినచో అది యిలా అనడం మీరు వింటారు
"నాకు మార్గో కావాలి, ప్రతి రోజూ!" ఎందుకో తెలుసా?
ఎందుకంటే మార్గో సబ్బు నిజమైన చర్మపు స్నేహితుడు
భారత దేశపు మొట్టమొదటి నీమ్ సబ్బు మార్గోలో పరిశుద్ధమైన
వేపనూనె అధిక భాగం వుంది యీ వేప నూనెలో చర్మానికి
మంచి గుణము నిచ్చే లక్షణాలున్నాయి
అందుకనే మార్గో సబ్బు మీ చర్మాన్ని కేవలం పరిశుభ్రం
చేయుటే గాక దానికి తగు పోషణ కూడా సమకూర్చును
మార్గో యొక్క సహజమైన ఏంటీసెప్టిక్, చర్మపు సూక్ష్మ రంధ్రాల్లో
యిమిడియుండి మురికిని పరిశుభ్రం చేస్తుంది మురికి దాగివుండదు సూక్ష్మ
జీవులుండవు. మీ చర్మంపై మచ్చలే వుండవు
మార్గోలోని ప్రకృతి సహజమైన పదార్థాల వలన స్నానం
చేసేటప్పుడు రుద్దడంవలన పోయే శరీరపు
నూనెను, చర్మం మరల స్వయంగా తయారు చేసుకొనును
మీ చర్మం ఎంతో ఆరోగ్యవంతంగా మెరుస్తూ వుంటుంది
మార్గో యొక్క మరొక గుణం ఏమనగా నున్నటి
చర్మాన్ని మెరుగు పెట్టి కాంతివంతంగా మెరిసేలా
చేస్తుంది మీ చర్మం తాజాగా యవ్వనం
వుట్టొలుకుతూ వుంటుంది! మీ చర్మాన్ని పూర్తిగా అర్థం
చేసుకొనే సబ్బు మీకు కావాలంటే మార్గో వాడండి
మా మాటలపైనే ఆధారపడకండి



మీ చర్మాన్ని అడిగేరా?



అంగ అంగపు ఆంతరంగిక సబ్బు

THE ORIGINAL NEEM SOAP
SINCE 1920
ALSO SOLD IN EUROPE & USA

కలకటా కెమికల్ వారి సమర్పణ

Response 3004 R